Volume-6 Issue-1

# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

FREE COPY

www.telugupatrika.net

JANUARY 2022

**అమెరికాలో ప్రచురితమవుతున్న తొలి తెలుగు సంపూర్ణ, సచిత్ర, సంప్రదాయ, సాంస్కృతిక మాసపత్రిక**




SLR MORTGAGE

Real Taste of Homeland

K.B. ZAVEREE
22K GOLD, DIAMOND AND GEMSTONE JEWELRY

Biryani's Place
in sandy springs

DESI BROTHERS
FARMERS MARKET

International Groceries ▸ Garden Fresh Vegetables ▸ Pooja Samagri Frozen Foods from all Leading brands ▸ Unmatched Selection and Service

Suvidha
INTERNATIONAL MARKET
The convenience you can Trust!

3495 Peachtree PKWY, Suite 105
Suwanee, GA - 30024, Ph: 770-292-1992

2821 Chastain Meadow PKWY,
Marietta, GA 30066. Ph: 770-419-7112

10008 University City Blvd,
Charlotte, NC 28213, Ph: 704-837-1570

3735 Davis Drive, Ste 101, Morrisville,
NC 27560, Ph: 919-650-1436

670 N Main Street, Suite 113,
Alpharetta, GA 30009, Ph: 770-999-9585




www.telugupatrika.net

Exclusively brought to you by

South India Special

Telugu® Foods

# Thati Munjalu

Missing the fresh and authentic taste of this seasonal fruit from our homeland?

Enjoy this product from GoWithin exotic fruits collection! It is preservative-free and frozen fresh to retain its unique flavor.

NO ADDED COLORS | NO ADDED SUGAR | 100% NATURAL

Try our other great products, including our fresh frozen range!




AVAILABLE STARTING DEC. 17TH, ONLY IN THE ATLANTA METROPLEX!

PICKLES | SNACKS | MASALAS | CHUTNEY POWDERS | SPICE POWDERS

www.telugufoods.com | info@telugufoods.com | +91 87609 69999 | Follow Us On @telugu_foods

www.telugupatrika.net

అమెరికా తెలుగు పత్రిక
తెలుగువారి మానస పుత్రిక
www.telugupatrika.net

CONNECTING THE COMMUNITY

# BRIDGE

INTERNATIONAL ENGLISH MONTHLY

www.telugupatrika.net

## Beloved Readers,

We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!

"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.

From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.

Below is the schedule

| Bridge Magazine | Telugu Patrika |
|---|---|
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |

**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:** **Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA




www.telugupatrika.net




## WE CLOSE ON MOST HOME LOANS IN 30 DAYS OR LESS.

- Get into your dream home faster
- Reduce unnecessary stress and anxiety
- Peace of mind knowing your low rate won't change

**GIVE US A CALL TODAY.**



Gautam Kota
(w) 770-702-0291
(c) 214-725-1619
info@surefundmortgage.com
www.surefundmortgage.com
NMLS: 293014

EQUAL HOUSING LENDER

SURE FUND MORTGAGE INC, 35653, 768442, 3971 NEMOURS TRL NW, KENNESAW, GA 30152, SREENIVASA G KOTA, RESIDENTIAL MORTGAGE LOAN ORIGINATOR, 49034, 293014, 3971 NEMOURS TRL NW, KENNESAW, GA 30152, SURE FUND MORTGAGE INC, 4433 PUNJAB WAY, SUITE 302, FRISCO, TX 75033, 768442 , RESIDENTIAL MORTGAGE LOAN COMPANY, SREENIVASA G KOTA, RESIDENTIAL MORTGAGE LOAN ORIGINATOR, 293014, SURE FUND MORTGAGE INC, 4433 PUNJAB WAY, SUITE 302, FRISCO, TX 75033.THE PRINCIPAL, INTEREST AND MI PAYMENT ON A $200,000 30-YEAR FIXED-RATE LOAN AT 2.75% AND 97% LOAN-TO-VALUE (LTV) IS $889.81. THE ANNUAL PERCENTAGE RATE (APR) IS 3.230% WITH ESTIMATED FINANCE CHARGES OF $5,600. . THE PRINCIPAL AND INTEREST PAYMENTS, WHICH WILL CONTINUE FOR 360 MONTHS UNTIL PAID IN FULL, DO NOT INCLUDE TAXES AND HOME INSURANCE PREMIUMS, WHICH WILL RESULT IN A HIGHER ACTUAL MONTHLY PAYMENT. RATES CURRENT AS OF 8/16/2021. SUBJECT TO BORROWER APPROVAL.

www.telugupatrika.net

Come Let's Win Together...

Our Pursuit Is To Create And Offer Financial Synargies To Our Clients Because

# YOUR FINANCIAL SUCCESS IS OUR AIM!!!

## SARATHI CONSULTING SERVICES

Accounting-Sales Tax-Payroll-Income Tax

www.sarathiconsulting.com

## KUBER FINANCING

NMLS ID ~ 2020359

A Bridge to Your Dream

New Home Purchase Mortgage, Home Loan Refinance, Cash-Out Refinance & All Your Loan Needs

www.kuberfinancing.com



SO SAVE ON YOUR TAXES & INTEREST RATES NOW...

## SHIVAM AGARWAL

CPA, MTAX & MLO (NMLS ID ~ 1894081)

Call Us: 678.879.9090

Your Referral Is My Compliment


www.telugupatrika.net

www.telugupatrika.net

"జీవితంలో శాంతికి మించిన సంపద లేదు. శాంతిని పొందాలంటే నిర్భయంగా ఉండాలి. భయాన్ని వదిలించుకోవాలంటే సత్యం గురించి తెలుసుకోవాలి. సత్యం ఒక్కటే దారిచూపే వెలుగుదివ్వె.

– శ్రీ షిర్డీ సాయిబాబా



## జనవరి 2022–ముఖ్య తేదీలు

| | |
|---|---|
| జనవరి 1 | ఆంగ్ల నూతన సంవత్సరం<br>మాస శివరాత్రి<br>యవ దర్శన త్రయోదశి |
| జనవరి 2 | మహోదధ్యమావాస్య/<br>బకులామావాస్య |
| జనవరి 3 | పుష్య మాసం ఆరంభం |
| జనవరి 4 | ఆరోగ్య ద్వితీయ వ్రతం<br>విష్ణు వ్రతం |
| జనవరి 6 | చతుర్థీ వ్రతం |
| జనవరి 8 | స్కంద షష్ఠి |
| జనవరి 9 | మార్తాండ సప్తమి<br>గురుగోవిందిసింగ్<br>జయంతి |
| జనవరి 10 | భద్రాష్టమి<br>మాసిక దుర్గాష్టమి |
| జనవరి 11 | ధ్వజ నవమీ వ్రతం |
| జనవరి 12 | ద్వార (గడప) పూజ<br>శాంబరీ దశమి<br>జాతీయ యువజన<br>దినోత్సవం |
| జనవరి 13 | పుత్రదైకాదశి |
| జనవరి 14 | భోగి<br>కూర్మ ద్వాదశి |
| జనవరి 15 | సంక్రాంతి<br>శబరిమలై అయ్యప్ప<br>స్వామి జ్యోతి దర్శనం |
| జనవరి 16 | కనుమ<br>విద్యాధీశ తిరు నక్షత్రం |
| జనవరి 17 | మహా పౌషీ/పూర్ణిమ<br>తైపూసమ్<br>సావిత్రి గౌరీ వ్రతం |
| జనవరి 18 | ఎన్టీఆర్ వర్ధంతి<br>విద్యావాప్తి వ్రతం |
| జనవరి 21 | సంకష్టహర చతుర్థి వ్రతం |
| జనవరి 23 | నేతాజీ సుభాష్ చంద్రబోస్<br>జయంతి దినం |
| జనవరి 25 | స్వామి వివేకానంద<br>జయంతి దినం (హిందూ<br>తిథుల ప్రకారం) |
| జనవరి 26 | గణతంత్ర దినోత్సవం |
| జనవరి 28 | షట్‌తిలైకాదశి |
| జనవరి 30 | మహాత్మాగాంధీ జయంతి<br>దినం |




## ఉత్తరాయణం

### జై గురుదత్త

తెలుగు పత్రిక డిసెంబర్ సంచికలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో గల శ్రీగురుదత్త క్షేత్రాలను గురించి వివరంగా, విపులంగా తెలిపారు. ఆయన అవతార రహస్యం, ఆయన మహిమలు చదివించాయి. అలాగే, దత్త జయంతిని మన పొరుగున ఉన్న మహారాష్ట్రీయులు జరుపుకునే తీరు గురించి ఆసక్తికరంగా వివరించారు.

**– కె.వెంకటేశ్వరరావు, గౌతమ్‌కుమార్, ఆర్‌పీ సుధాకర్‌రావు, చంద్రశేఖర్, వెంకట సత్యప్రసాద్, రాజమహేందర్‌రావు మరికొందరు ఆన్‌లైన్ పాఠకులు**

### దారిచూపిన మార్గశిరం

మార్గశిర మాసంలో వచ్చే పండుగలు, పర్వాల గురించే కాక మార్గశిర మాసం అనే పేరు వెనుక గల వివరాలు చదివించాయి. మొత్తం తెలుగు పత్రికలో 'మాసం విశేషం' శీర్షిక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

**– అరవింద్‌కుమార్– హైదరాబాద్, రాజేశ్, తిరుపతి, ఆనంద్–విజయవాడ**

### నవజీవన గీతం

తెలుగు పత్రిక డిసెంబర్ సంచికలో గీతా జయంతి సందర్భంగా ప్రతి పేజీలో ఇచ్చిన వివరాలు బాగున్నాయి. మన సనాతన ధర్మాలను సవివరంగా గుర్తుచేస్తున్నందుకు ధన్యవాదాలు.

**– పి.రాము, తిరుపతి**

## ఏ పేజీలో ఏముంది



రావమ్మా.. సంక్రాంతి లక్ష్మి 18




అంతరంగ శుద్ధి 'కొత్త' శుభాలకు నాంది 38
నిజమెరుగవా మనిషీ? 46
'శ్రేష్ఠ'మైన పేర్లు 48
శీతాకాలం.. పిల్లలు 'జ్వర'భద్రం 50
కోడి కూయనంత మాత్రాన ఊరికి తెల్లారదా? 52
విత్తం కోరి వస్తే చిత్తం మారింది 58
సరదాకి అంటే.. 62
మినుము.. బలిమి 63



బకాసురుడు 64
కోనసీమ తిరుపతి.. వాడపల్లి 66
బంతి..చేమంతి..సంక్రాంతి 67

Disclaimer Notice

Vidya Graphics Inc and / or Telugu Patrika, reserves the right to refuse advertisements for any reason. All prices of Advertisement are subject to change and on availability. The publishers of this magazine assume no responsibility for statements made by their advertisers, nor do they assume responsibility for statements / opinions expressed or implied in the columns / articles of the magazine. No part of this publication may be reproduced or transmitted in any form or by any mans, electronic or mechanical, without the permission from Vidya Graphics Inc or Telugu patrika. Advertising copy, logos, photos, and artwork appearing in the advertisements are the sole responsibility of individual advertisers, not of Vidya Graphics Inc or Telugu Patrika Magazine. All ediotorial photos are licensed under their respective owners.


బంగారం నాణ్యత అగ్నిలో తెలుస్తుంది. మనిషి మంచితనం కష్టంలో తెలుస్తుంది.




www.telugupatrika.net

www.telugupatrika.net January 2022 Volume:6 Issue:1

HAPPY NEW YEAR 2022

అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

తెలుగువారి సేవలో ముప్పై ఎనిమిది వసంతాలు 38 YEARS

మన తెలుగు... మన వెలుగు

ఎడిటర్: డా॥ కుమార్ అన్నవరపు Ph.D. (Journalism)

అసోసియేట్ ఎడిటర్: రాజేశ్వరి అన్నవరపు M.A. (Telugu)

సంపాదకీయం

# 'కొత్త' పండుగ సమయం

ఏడు గుర్రాల రథంపై ఊరేగుతూ లోకాలన్నీ ఏలే అరుణారుణ కిరణాల రేడు సూరీడు ధనుస్సు రాశి నుంచి మకరరాశిలోకి అంగరంగ వైభవంగా ప్రవేశించేది సంక్రాంతి వేళే..
అదే ఉత్తరాయణ పుణ్యకాలం. ఈ కాలంలో ప్రతి రోజూ పండుగే. ప్రతి క్షణం దైవికమే.
అటువంటి పుణ్యకాలంలో వచ్చే తొలి పండుగే సంక్రాంతి.
సమస్త ప్రకృతికి ప్రాణప్రదమైన పౌష్య లక్ష్మి సృష్టిలోని సమస్తాన్నీ సిరులొలికించే చిరునవ్వుతో పలకరించే పర్వదిన సందర్భమే సంక్రాంతి.
తొలకరి పంటలు ఈనాటికి చేతికంది రైతన్న ఇంట హర్షం వెల్లివిరుస్తుంది.
పిల్లాపాపా.. పశువులు.. పక్షులు కూడా ఆనందంగా గడిపే సమయమిది.
ఎటుచూసినా ఇళ్ల ముంగిట తీర్చిదిద్దిన గొబ్బిళ్లు, హరిదాసు కీర్తనలు, గాలిపటాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, గంగిరెద్దుల విన్యాసాలు, కుటుంబసభ్యులు, బంధుమిత్రుల మధ్య వెల్లివిరిసే



అనుబంధాలకు ఆత్మీయతలకు పరిపూర్ణంగా అద్దం పట్టే మన అచ్చ తెలుగు సంస్కృతీ సంప్రదాయాల ఆనందకరమైన అంబరమంటే సంబరమే సంక్రాంతి.
అందుకే తెలుగునాట ఈ పర్వాన్ని పెద్దపండుగ అంటారు.
మకర సంక్రమణ కాలం నుంచీ ప్రకృతి రమణీయతను సంతరించుకుంటుంది.
తెలుగు పల్లెలన్నీ పాడిపంటలతో కళకళలాడుతుంటాయి.
మన సనాతన ధర్మంలోని వివిధ పండుగలు, పర్వాల సంప్రదాయంలో ఆచరించే ప్రతి విషయం వెనుక భౌతికం, మానసికం, ఆధ్యాత్మికం అనే మూడు ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయి.
సంక్రాంతి అంటే పిండివంటలు చేసుకోవడం, ఆనందంగా గడపడం మాత్రమే కాదు..
మన పెద్దలు ఏర్పరిచిన సంప్రదాయాల వెనక ఉన్న పరమార్థం ఏమిటి?
వాటి నుంచి మనం ఏం నేర్చుకోవాలి?
ఛాందసత్వానికి పోకుండా శాస్త్రీయంగా వాటినెలా అర్థం చేసుకోవాలి? అనేవి ఆయా పండుగల పరమార్థాలు తెలుపుతాయి.
ఇక, జనవరి.. ఆంగ్లమానం ప్రకారం కొత్త సంవత్సరపు తొలి నెల.
గతం గత:. కొత్త సంవత్సరంలోకి మన తొలి అడుగు మరింత నవనవోన్మేషంగా పడాలి.
కొత్త లక్ష్యాలను ఏర్పర్చుకోవాలి.
కొత్త పరిచయాలు పెంచుకోవాలి.
కొత్త విషయాలు తెలుసుకోవాలి.
అంతకుమించి, నిత్యనూతనంగా జీవించడం ఎలాగో తెలుసుకోవాలి.

**అందరికీ సంక్రాంతి, నూతన సంవత్సర శుభాకాంక్షలు**

- కుమార్ అన్నవరపు
రాజేశ్వరి అన్నవరపు

email: vidyagraphicsusa@gmail.com, telugupatrikausa@gmail.com

**Telugu patrika** (USPS # pending), January 2022, Volume 6, Issue 1 is published monthly by Telugu Patrika, 2105 Matthews view, Cumming, GA 30041. Application to Mail at Periodicals Prices Pending at Cumming, GA. POSTMASTER: Send address changes to Telugu Patrika, 2105 Matthews View, Cumming GA 30041.

www.telugupatrika.net

# Immigration Attorneys

MANJI LAW, P.C.

315 W. Ponce de Leon Ave.
Suite 400
Decatur, GA 30030

## EMPLOYMENT BASED IMMIGRATION:

- H-1B
- L1
- Labor Certification (PERM) Process
- I-140 Petition
- Adjustment of Status
- National Interest Waiver
- E-1/E-2 (Treaty Trade/Investor)
- EB-5
- B-1/B2 (Business/Visitor)
- F-1 Status

## FAMILY BASED IMMIGRATION:

- Marriage- Based Green Card
- Adjustment of Status through Family
- Consular Process
- Special Categories (VAWA, K or V Visa, or Widow(er) of USC)

## NATURALIZATION - BECOME A NATURALIZED U.S. CITIZEN:

- If you Have Been a Lawful Permanent Resident ("LPR") for Five Years
- Are a LPR Married to a U.S. Citizen ("USC") for 3 Years
- U.S. Military Members are often Eligible for Expedited Naturalization
- Through your parents

## REMOVAL DEFENSE - YOU MAY BE ELIGIBLE FOR:

- Relief from Removal
- Bond or Parole
- Cancellation Under the Violence Against Women Act ("VAWA")
- Protection Under the Convention Against Torture ("CAT")
- or Other Defenses

**Email attorney Navneet Sharma at navneet@manjilaw.com or call (470) 231-2669 to book a consultation.**




www.telugupatrika.net

అమెరికా తెలుగు పత్రిక
తెలుగువారి మానస పుత్రిక
www.telugupatrika.net

2022 2022

# జనవరి - 2022

| ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
|---|---|---|---|---|---|---|
| **30**<br>పుష్యము<br>బ.త్రయోదశి.17:28<br>పూర్వాషాఢ.00:23+<br>దు.16:32-17:17<br>వ.11:27-12:53 | **31**<br>పుష్యము<br>బ.చతుర్దశి.14:18<br>ఉత్తరాషాఢ.21:57<br>దు.12:44-13:29<br>15:01-15:46<br>వ.07:34-09:01<br>01:35(+)-03:02+ |  | | | | **1**<br>మార్గశిరము<br>బ.త్రయోదశి.07:17<br>చతుర్దశి.03:41+<br>జ్యేష్ఠ.19:18<br>దు.06:36-07:21<br>07:21-08:05<br>వ.2:20(+)-3:44+ |
| **2** ●<br>మార్గశిరము<br>బ.అమావాస్య.00:02+<br>మూల.16:23<br>దు.16:17-17:02<br>వ.14:59-16:23<br>00:51(+)-02:16+ | **3**<br>పుష్యము<br>శు.పాడ్యమి.20:31<br>పూర్వాషాఢ.13:33<br>దు.12:34-13:19<br>14:48-15:33<br>వ.20:41-22:06 | **4**<br>పుష్యము<br>శు.విదియ.17:19<br>ఉత్తరాషాఢ.10:57<br>దు.08:51-09:36<br>22:56-23:47<br>వ.14:35-16:02 | **5**<br>పుష్యము<br>శు.తదియ.14:34<br>శ్రవణ.08:46<br>దు.11:50-12:35<br>వ.12:30-14:00 | **6**<br>పుష్యము<br>శు.చతుర్థి.12:29<br>ధనిష్ఠ.07:11<br>శతభిష.06:21+<br>దు.10:21-11:06<br>14:50-15:35<br>వ.14:08-15:41 | **7**<br>పుష్యము<br>శు.పంచమి.11:10<br>పూర్వాభాద్ర.06:20+<br>దు.08:52-09:37<br>12:36-13:21<br>వ.12:44-14:20 | **8**<br>పుష్యము<br>శు.షష్ఠి.10:42<br>ఉత్తరాభాద్ర.పూర్తి<br>దు.06:38-07:23<br>07:23-08:08<br>వ.16:16-17:55 |
| **9**<br>పుష్యము<br>శు.సప్తమి.11:08<br>ఉత్తరాభాద్ర.07:10<br>దు.16:21-17:06<br>వ.20:00-21:43 | **10**<br>పుష్యము<br>శు.అష్టమి.12:24<br>రేవతి.08:50<br>దు.12:37-13:22<br>14:52-15:37 | **11**<br>పుష్యము<br>శు.నవమి.14:21<br>అశ్విని.11:10<br>దు.08:53-09:38<br>22:59-23:50<br>వ.06:46-08:32<br>21:54-23:41 | **12**<br>పుష్యము<br>శు.దశమి.16:49<br>భరణి.14:00<br>దు.11:53-12:38<br>వ.03:34(+)-<br>05:22+ | **13**<br>పుష్యము<br>శు.ఏకాదశి.19:32<br>కృత్తిక.17:07<br>దు.10:24-11:09<br>14:53-15:38 | **14**<br>పుష్యము<br>శు.ద్వాదశి.22:19<br>రోహిణి.20:18<br>దు.08:54-09:39<br>12:39-13:24<br>వ.11:14-13:03<br>02:37(+)-04:25+ | **15**<br>పుష్యము<br>శు.త్రయోదశి.0:57+<br>మృగశిర.23:21<br>దు.06:39-07:24<br>07:24-08:09 |
| **16**<br>పుష్యము<br>శు.చతుర్దశి.03:18+<br>ఆరుద్ర.02:09+<br>దు.16:25-17:10<br>వ.08:44-10:31 | **17** ○<br>పుష్యము<br>శు.పౌర్ణమి.05:17+<br>పునర్వసు.04:37+<br>దు.12:40-13:25<br>14:55-15:40<br>వ.15:23-17:09 | **18**<br>పుష్యము<br>బ.పాడ్యమి.పూర్తి<br>పుష్యమి.పూర్తి<br>దు.08:55-09:40<br>23:02-23:52<br>వ.13:19-15:03 | **19**<br>పుష్యము<br>బ.పాడ్యమి.06:53<br>పుష్యమి.06:43<br>దు.11:56-12:41<br>వ.20:25-22:08 | **20**<br>పుష్యము<br>బ.విదియ.08:04<br>ఆశ్లేష.08:24<br>దు.10:26-11:11<br>14:57-15:42<br>వ.21:04-22:45 | **21**<br>పుష్యము<br>బ.తదియ.08:51<br>మఖ.09:43<br>దు.08:55-09:41<br>12:41-13:27<br>వ.18:01-19:41 | **22**<br>పుష్యము<br>బ.చతుర్థి.09:14<br>పూ.ఫల్గుని.10:38<br>దు.06:40-07:25<br>07:25-08:10<br>వ.18:00-19:38 |
| **23**<br>పుష్యము<br>బ.పంచమి.09:12<br>ఉత్తర.ఫల్గుని.11:09<br>దు.16:28-17:14<br>వ.19:35-21:12 | **24**<br>పుష్యము<br>బ.షష్ఠి.08:43<br>హస్త.11:15<br>దు.12:42-13:28<br>14:58-15:44<br>వ.19:08-20:43 | **25**<br>పుష్యము<br>బ.సప్తమి.07:48<br>అష్టమి.06:25+<br>చిత్త.10:55<br>దు.08:56-09:41<br>23:04-23:54<br>వ.16:19-17:52 | **26**<br>పుష్యము<br>బ.నవమి.04:34+<br>స్వాతి.10:07<br>దు.11:57-12:43<br>వ.15:25-16:56 | **27**<br>పుష్యము<br>బ.దశమి.02:16+<br>విశాఖ.08:51<br>దు.10:27-11:12<br>14:59-15:45<br>వ.12:34-14:04 | **28**<br>పుష్యము<br>బ.ఏకాదశి.23:35<br>అనురాధ.07:10<br>జ్యేష్ఠ.05:08+<br>దు.08:56-09:41<br>12:43-13:29<br>వ.12:18-13:46 | **29**<br>పుష్యము<br>బ.ద్వాదశి.20:37<br>మూల.02:49+<br>దు.06:39-07:24<br>07:24-08:10<br>వ.12:22-13:48<br>01:22(+)-02:49+ |

## పండగలు

1.ఆంగ్ల నూతన సంవత్సరం, మాస శివరాత్రి 4. ఆరోగ్య ద్వితీయ వ్రతం, విష్ణు వ్రతం 14. భోగి 15. సంక్రాంతి, శబరిమలై అయ్యప్ప స్వామి జ్యోతి దర్శనం 16. కనుమ 18. ఎన్టీఆర్ వర్ధంతి, విద్యావాప్తి వ్రతం 23. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి దినం 25. స్వామి వివేకానంద జయంతి దినం (హిందూ తిథుల ప్రకారం) 26. గణతంత్ర దినోత్సవం 30. మహాత్మాగాంధీ జయంతి దినం

www.telugupatrika.net



తెలవకపోవడం ఓటమి కాదు మళ్ళీ ప్రయత్నించిక పోవడమే ఓటమి.

# REFINANCE AT A LOWER RATE



## Mortgage Interest Rates Drop to Historic Lows!

Act quickly -before rates go back up.

**CALL TODAY!**

Now is the perfect time to refinance into a low 30-year fixed rate mortgage. If you have an ARM, a higher fixed-rate mortgage, or a first and second mortgage that you'd like to consolidate into one loan, then you should call immediately!

**Ramesh Bodhireddy**

Mortgage Loan Originator, NMLS: 1837505

SLR Mortgage, Inc.

Tel: **678-982-5858**

Ramesh@SLRMortgage.com

4080 McGinnis Ferry Rd, Suite 1308,

Alpharetta GA 30005

www.SLRMortgage.com

### Call Today for Pre-Approval or for free rate quotes on your

- Purchases
- Refinances
- New Construction Loans
- Zero Closing cost Loans
- Commercial Loans

SLR MORTGAGE

**www.SLRMortgage.com**

is your online resource for personalized mortgage solutions, fast customized quotes, great rates, & service with integrity. We will help you navigate the Mortgage maze,make sure all the legalities are competently handled so that the closing goes smoothly and you can take possession of your new castle!


www.telugupatrika.net

# మర్రిచెట్టు నేర్పిన పాఠం

**గురువులు పూజ్యశ్రీ శివరామకృష్ణ గారికి..**
**రక్షాబంధన శుభాకాంక్షలతో, ప్రణామాలతో..**

అవును నాకు తెలుసు. హృదయేశ్వరా, ఇదంతా
నీ ప్రేమే, ఇంకేమీ కాదు. చెట్ల ఆకులపైన
చిందులు తొక్కే ఈ బంగారు కాంతి,
ఆకాశంపైన తేలిపోయే సోమరి మబ్బులు నా
నుదుటిపై తన చల్లని స్పర్శని వదలి పోయేగాలి,
ఇదంతా నీ ప్రేమే కాక ఇంకేమి?

**– ఠాగూర్**

నిర్మల గంగాఝరీ ప్రవాహంలాంటి మీ ప్రేమలో తడవగలిగిన అదృష్టం కూడా 'ఆయన' ప్రేమే కాక, ఇంకేమీ కాదు. మీ ఉత్తరం తలుపు తెరవగానే తీయని సౌరభమేదో పొగలుగా సాగి మనసును పెనవేసుకున్న ఆనందం.

మీరు పంపిన పేజీలు చదివాను. చా...లా బావున్నాయి. మీ మేధోశార్దూల గర్జనలకు బెదరి, ఆనందాశ్చర్యామృతంలో మునగటం తప్ప, వాటిని కొలవగలిగే కొలతబద్ద నా దగ్గర లేదు. ఎన్నో ఏళ్లుగా మీరు బోధించే పాఠాలతో, మీ ఉపన్యాసాలతో, నా భావనా లోకాలెన్నిటినో పావనం చేసుకున్నాను. మీరు ప్రయోగించే నవరసాల శబ్ద ధనుస్సు – మనసులో ఆనంద సాగరాలను సృష్టిస్తోంది. మీరు భాసర క్షేత్ర సందర్శన సందర్భంగా ఇక్కడకు వచ్చినపుడు చాలా ఆనందం పొందినట్లు రాశారు. నిజానికి నేను ఎన్నో ఏళ్లుగా మీ రాకకై శబరిలా నిరీక్షించాను. మీరు, మేడమ్‌గారు, మీ మామయ్యగారు.. అందరూ కలిసి, మమతల మధురామృతాన్ని పంచుతూ రావటం నన్ను సంతోష తరంగితాంతరంగుణ్ణి చేసింది. ఆనందం అలలై బంగారు కలలై మనసంతా ఆక్రమించింది. మీరు, మేడమ్‌గారు ఎంతో ప్రేమతో వెలిగించిన దీపం దు:ఖాల చీకట్లను దిశాంతాలకు పారద్రోలే మమతల మణిదీపంలా భాసిల్లింది.

నా గురించి ఎన్నో విన్నారని ఎంతో ఆప్యాయతతో రాశారు. మిత్రులంతా వారి వారి కమనీయానురాగ కుంభాకార కటకాల్లోంచి నన్ను చూస్తారు కాబట్టి – వాళ్ల కళ్లకు 'పరమాణువు' పర్వతంలా కనిపించవచ్చు. అదంతా వాళ్ల నయనాల్లోని అనురాగ 'నయాగరా' లా తుంపర సృష్టించే ఇంద్రధనుస్సుల ఇంద్రజాలం తప్ప మరేమి కాదు. తెలిసో, తెలియకో నేనేదైనా ఆనందం వాళ్లకు కలిగించి ఉంటే అది మీ అంతులేని ఆప్యాయత, ఆధ్యాత్మిక వెన్నెల వాన కురిపించే మీ ఉపన్యాసాలు నా జీవన వక్షస్థలంపై వదిలిన చెరగి పోని చరణాల ముద్రల ప్రభావం తప్ప ఇంకేమీ కాదు. చెబితే మీరు నమ్మలేకపోవచ్చుగాని, ఎమ్.ఏ.లో, ఎమ్‌ఫిల్‌లో మీ విద్యార్థినయ్యే అవకాశం కనక నాకు లభించినట్లయితే జీవన శిథిలాలయంలో పగిలిపోయిన కలల శకలాలను ప్రోగుచేసుకుంటూ ఉండేవాడిని.




ఆచార్య తిరుమలగారన్నట్లు :

**చెట్టు ఎన్ని అడుగులు**
**పైకెదుగుతూ పోయినా**
**దాని వేళ్లు మాత్రం**
**అది మొలకెత్తిన**
**నేలలోనే !**

మీ జాబులో నా జేబు నిండా నింపుకోవలసిన వాక్యాలు రాశారు. ఆర్ద్రత, ఆపేక్ష ప్రేమల గురించి రాస్తూ, ఇవి ఎంత అమూల్యమో అంత అపురూప అంశాలు అంటూ అపురూపంగా రాశారు.

**ఏ నూనె, ఏ వత్తీ వెదకనవసరం లేకుండా**
**వెలిగే విస్ఫుటలింగం – ప్రేమ**

అంటూ 'ప్రేమ' గురించి మీరు రాసిన వాక్యాలు – కవితా సుమగంధ మాధురీ ధారలను జాలువారుస్తూ అద్భుతంగా ఉన్నాయి. నిస్వార్థ, వాంఛారహిత, నిర్మలమైన ప్రేమ గురించి అంతకన్నా గొప్పగా చెప్పటం అసాధ్యమనిపిస్తూంది. అలాగే "అనుకోవటం ఒకటి – అనుభూతి వేరొకటి. రెంటికీ సమన్వయమే సాధన" అంటూ సూత్రీకరించిన వాక్యాలు – ఆధ్యాత్మిక ఆశాలతల్లా ఉన్నాయి. ఉత్తరం చాలా బాగా రాశారు. అంతరంగ జీవితం గురించి కూడా చాలా అమోఘంగా రాశారు. అంతటి విలువైన ఉత్తరాన్ని, విలువైన మీ సమయాన్ని కరిగించి, అంత ప్రేమతో రాసిన మీకు కృతజ్ఞతలు తెలపటం కష్టంగాను, ఇష్టంగాను ఉంది. కృతజ్ఞత తెలపటం కూడా మరచిపోయేంత ఆనందం అంతరంగాన్ని ముంచెత్తుతూంది.

మీకు తెలియకుండానే మీరు – మీ మాటల ద్వారానే కాక, మీ "జీవితం" ద్వారా కూడా చాలా విషయాలను నాకు బోధించారు. అందుకే మీ దగ్గర కూర్చుంటే బోధివృక్షం కింద ధ్యానం చేసుకుంటున్నంత హాయిగా, శాంతిగా ఉంటుంది.

మీ ఉత్తరంలో నాకు సంబంధించిన (నాకు అర్హత లేకున్నా) పొగడ్తల పొగడపూల పరిమళాన్ని నింపి పంపారు. అందులోనూ మీ ఆశీస్సుల స్వరం రాగరంజితంగా వినబడుతూంది.

ఇక్కడ పిల్లలు, వాళ్ల అమ్మ ... అంతా బావున్నారు. సమయం చూస్తుండగానే అదృశ్యమౌతుంది. పిల్లలు, వాళ్ల చదువులు, నా కాలేజీ పనులు, ఇంటి పనులు, మిత్రులు, అతిథులు, అనుకోని అతిథుల్లా తలుపు తట్టే అనారోగ్యాలు ఇవన్నీ నా యాంత్రిక జీవన



www.telugupatrika.net



కదలని బొమ్మకి కవితలు చెప్పినా మారని మనిషికి నీతులు చెప్పినా ఒక్కటే.




- Purchases
- Refinances
- Commercial Loans

Shiva Vure
MLO, NMLS#1876791-GA#68098
Cell: 424.225.1656
www.sslendinginc.com
sslendinginc@gmail.com

**SS Lending Inc**

Connecting the Dots..

1770 Dahlia Dr, Cumming, GA -30040 NMLS#1885335-GA#68077 Ph:678.956.5969

www.telugupatrika.net

సామాగ్రి. మంత్ర ముగ్ధమైన యాంత్రిక జీవన జోలపాటలో నిరంతరం తేలుతూ ఉండటం ఇంకా కొనసాగుతూనే ఉంది. నీరజ దళంపై నీటి బొట్టులా జీవించగలిగే కళ ఇంకా పూర్తిగా అబ్బలేదు. అపుడపుడు బతుకు వీణలోని గత స్మృతుల తీగలను మీటుతూ మీ గురించిన అనుభూతుల స్మృతులను వింటూ పులకరించిపోతూ జీవితాన్ని లాగుతూ ఉన్నాను.

అణగారిన ఆశలకు ఊపిరిపోసే మీ ఆదరణ, మృత జీవితాన్ని అమృతమయంగా మార్చే మీ ఆత్మీయత, అజ్ఞానాంధకారాన్ని అంతమొందించే మీ అనంత మేధో ప్రతిభ, అన్నింటికీ పైగా పరవళ్లు తొక్కే మీ ప్రేమ జీవితానికి పరిపూర్ణతను చేకూర్చుతున్నాయి.

మీ ఉపన్యాసాలు వినే అవకాశం లేక, మీ పెదాల్లోంచి రాలే జ్ఞాన ప్రసూనాలను ఏరుకోలేకపోతున్నాననే నిరాశ అపుడపుడు కలత పెడుతుంటుంది. క్యాసెట్టు రూపంలో ఉన్న మీ ఉపన్యాసాలు ఏవైనా సరే ఉంటే పంపగలరు. అవకాశమున్నపుడు వాటిని కాపీ చేసుకుని తిరిగి ఇచ్చివేస్తాను. అందువల్ల వీలైనంత వరకు వాటిని అందుబాటులో ఉంచగలరని మనవి.

ఇప్పటికే మీ విలువైన సమయపు వెన్నెలలను చకోరపక్షిలా నా ఉత్తరం తినివేస్తూంది. ఇంకేమి రాయమంటారు చెప్పండి! నా గురించి చెప్పటానికేముంది? చెట్టు తన గురించి రైతుకేమి చెప్పగలదు! కాలం గడిచే కొద్దీ – "The end of all achievement is non-achievement" అన్న 'అష్టావక్రగీత' లోని వాక్యాలపై విశ్వాసం గాఢమవుతూ వస్తూంది. అలాగే 'ఆయన' చేతిలో మనమంతా ఆట బొమ్మలం అన్న నమ్మకం పెరుగుతూ, అలా 'ఆయన' చేతిలో ఆటబొమ్మగా ఉండటంలో కూడా 'ఆనందం' పెరుగుతూంది. మరి నా అభిప్రాయాలు సరైనవో కావో మీరే చెప్పాలి. మీరు లభించక పూర్వం నా జీవితంలో గురువులంటూ ఎవరు తటస్థపడలేదు. నేను ఆడుకునేపుడు ప్రకృతిని పరిశీలిస్తూ నా మనసు కార్చే కన్నీటిని తుడుచుకునే వాడిని. ఉదాహరణకు నేను మా ఊళ్లో ఉన్నపుడు వేసవిలో దిగుడు బావుల్లో 'ఈత' కొట్టటం అలవాటు. అలా దారిలోని పెద్ద మర్రి చెట్టు కింద స్నేహితులతో కలిసి నీడలో సేద తీర్చుకునే వాడిని. ఆ చెట్టుకు చెట్టు మోయలేదేమో అన్నంత పెద్ద శాఖలు ఉండేవి. వాటిని చూస్తూ నా బాధల్ని తలచుకుంటూ ఉండే వాడిని. వాటికి తోడు ఆ శాఖలకు 'ఊత' వేళ్లు చాలా భారంగా వేలాడుతూ ఉండేవి. మొదలే భారంగా ఉండే శాఖలకు తిరిగి ఈ 'ఊత' వేళ్ల భారమేమిటని ఆశ్చర్యపడేవాడిని. బాధలు తగ్గించమని భగవంతుడిని ప్రార్థిస్తే, పెరిగే నా బాధలు గుర్తుకు వచ్చేవి. మళ్లీ ఒక సంవత్సరం తర్వాత తిరిగి వేసవిలో అదే చెట్టు కిందకు వచ్చి చూసినపుడు, ఇదివరకు చెట్టు శాఖలకు భారంగా వేలాడే ఊత వేళ్లు, నేలను తాకి, కాండంగా మారి శాఖల భారాన్ని అవి మోస్తూ ఉండటం కనిపించేది. వాటిని చూస్తున్నపుడు భగవంతుడు కూడా మన బాధలను ఒక్కోసారి పెంచి తగ్గిస్తాడని అనిపించేది. మన బాధల భారాన్ని పెంచేట్టు కనిపించే విషయాలే కాస్త ఓపికతో ఆగితే – ఆ బాధల బరువును మోసే పరికరాలుగా మారుతాయని నమ్మకం కలిగేది. నిజంగా జీవితంలో చాలాసార్లు అలాగే జరిగింది. ఆ మర్రిచెట్టు నేర్పిన పాఠం ఇప్పటికీ నాకు ఉపయోగపడుతూనే ఉంది.

మీ ఉత్తరం ముఖచంద్ర దర్శనం వల్ల కస్తూరి కౌగిలిలో తేలినంత ఆనందం కలిగింది. మీకు మళ్లీ మళ్లీ వేలాది కృతజ్ఞతలు. మేడమ్ గారి ఆరోగ్యం బావుందనుకుంటాను. వారికి శుభాకాంక్షలు. రఘురామ్, శారద క్షేమమని తలుస్తాను. చెల్లాయి శారద కూడా అపుడపుడు ఫోన్‌లో తన గొంతును వినిపిస్తూ శారద చంద్రికల్ని మనసుపై చల్లుతుంటుంది.

ఇప్పటికే క్షమించరానంతగా మీ సమయాన్ని దొంగిలించాను. ఉత్తరం ముగించటానికై మీ అనుమతిని కోరుతూ, మీ కన్నులు వర్షించే సుకుమార కారుణ్య ప్రవంతిలో ఎల్లవేళలా కరిగిపోవాలని ఆశిస్తూ, ఆయాచితంగా మీరు పంచే అంతులేని ప్రేమానురాగ పారిజాత సుమదళాల సౌరభం కలిగించే ఆనందానికి కృతజ్ఞతగా మీ పసిడి పాదాలకు మరోసారి శిరస్సు వంచి ప్రణమిల్లుతూ, ప్రఫుల్లమైన మీ రూపు ప్రణవ స్వరూపమైన నా జీవితా న్ని ఆక్రమించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ

మీ శ్రీరామ్

(7.8.1995న శివరామకృష్ణ గారికి శ్రీరామ్ గారు నిజామాబాదు నుంచి రాసిన లేఖ)



## జీవన క్రాంతి.. సంక్రాంతి

**జనవరి 14, 15, 16 - 2022**
**సంక్రాంతి పర్వదినాలు**



### సంక్రాంతి వేళ పక్షిపూజ

సంక్రాంతి నాడు పశువుల్ని పూజించడం గురించి తెలుసు. పరోక్షంగా పక్షిపూజ కూడా ఈనాడు జరుగుతుంది. సంక్రాంతి ముందు జరిగే కుప్ప నూర్పిళ్ల సమయంలో రైతులు వరి వెన్నులను సంగ్రహించి గుత్తిగా తయారు చేసి పిచ్చుకలు, ఇతర పక్షుల కోసం ఇంటి చూర్లకు వేలాడదీస్తారు. దేవాలయ ఆవరణల్లో కూడా వీటిని కడుతుంటారు. తూర్పు గోదావరి జిల్లా కోనసీమలోని చినవాడపల్లి వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనాటికీ వడ్ల కుచ్చులు కట్టే ఆచారం ఉంది. మకర సంక్రాంతి నాడు అన్నం వండి బహిరంగ స్థలాల్లో ఉంచి పక్షులను ఆహ్వానిస్తారు. పితృ దేవతల తృప్తి కోసం చేసే ఈ పూజ కూడా పక్షిపూజ కిందకే వస్తుంది.

కనుమ నాడు హిమాలయ సానువుల్లో అక్కడి వారు కొత్త బియ్యపు పిండితో వెన్న లేదా నేతిలో పక్షుల ఆకారంలో భక్ష్యాలు చేస్తారు. వాటిని దండలుగా గుచ్చి పిల్లల మెడలో వేస్తారు. ఉత్తరాయణ కాలంలో పిల్లల ఆరోగ్యానికి వాటిని రక్షరేకులుగా భావిస్తారు. అనంతరం వాటిని తీసివేసి కాకులు, ఇతర పక్షులకు ఆహారంగా వేస్తారు. దీనివల్ల పిల్లలకు పట్టే దిష్టిదోషాలు, పీడలు వదిలిపోతాయని నమ్మిక.

www.telugupatrika.net



తప్పు చేసే వారిని క్షమించవచ్చు కానీ మోసం చేసే వారికి క్షమించకూడదు.

ITA IncorpTaxAct
Fast | Accurate | Professional

The Legal process of creating a company can be lengthy and complicated. We will handle the many forms and requirements of legal documents allowing you to focus on the other aspects of your new business.

Want to open a INC., LLC., or Non-profit? Let us handle the legal process!

Create your new company for only $150!



Umang Thakkar

**Call 770-682-3119 to schedule a FREE CONSULTATION and FREE TAX PLANNING Session today**



- Individual Taxes
- Corporate Taxes
- Tax Planning
- Representation
- Audit Support
- Foreign Assets & Income Reporting
- Accounting services
- Payroll Services
- Sales Tax Returns
- Incorporation
- Corporate Compliance
- Registered Agent

www.incorptaxact.com
umang@incorptaxact.com

4080 McGinnis Ferry Road, Ste 204, Alpharetta, Georgia 30005



payroll 360

***Payroll & HR Services Simplified***

Accurate | Affordoble | Timely

- Comprehensive Payroll Processing & HR support
- Quarterly & End of year Payroll Tax Returns
  End of year W-2s and 1099s
- Direct Deposit, Individual Employee login & Master Employer Access
- Filling Workers Compensation Audit
- Support with DOL & Payroll Returns Audit
- New Employer Withholding & DOL Registrations
- Multi-state Payroll and Tax Return Fillings
- HR Support with Employee On-boarding,E-Signing of I-9 and W4
- Online Offer Letters, Online Timeclock and Online Time-off Request Overtime calculations
- Online Employee Files



payal@payroll360.pro

***Contact us today!***

4080 Mcginnis Ferry Rd,
Bldg 200 , Ste 204
Alpharetta , GA 30005
(678) 894-9230
payroll@payroll360.pro


www.telugupatrika.net




# రావమ్మా.. సంక్రాంతి లక్ష్మి

2022- జనవరి 1, శనివారం, మార్గశిర బహుళ త్రయోదశి నుంచి

2022- జనవరి 31, సోమవారం, పుష్య బహుళ చతుర్దశి వరకు..

**శ్రీప్లవ నామ సంవత్సరం - మార్గశిరం - పుష్యం - హేమంత రుతువు- ఉత్తరాయణం**

**ఆంగ్లమాన క్యాలెండర్ ప్రకారం కొత్త ఏడాది మొదటి నెల- జనవరి. ఇది మనకు, తెలుగు పంచాంగం ప్రకారం పుష్య మాసం. చైత్రాది మాస పరిగణనలో ఇది పదవ మాసం. జనవరి నెల మార్గశిర - పుష్య మాసాల కలయిక. జనవరి 2వ తేదీ వరకు మార్గశిర మాస తిథులు.. ఆపై జనవరి 31వ తేదీ వరకు పుష్య మాస తిథులు కొనసాగుతాయి. సంక్రాంతి పర్వదినంతో పాటు ఆంగ్ల నూతన సంవత్సరం, వివేకానంద జయంతి, వైకుంఠ ఏకాదశి, భారత గణతంత్ర దినోత్సవం, మహాత్మాగాంధీ వర్ధంతి వంటివి ఈ మాసంలో వచ్చే ముఖ్యమైన రోజులు.**

ఆశ్వయుజం అమ్మవారికి, భాద్రపదం వినాయకుడికి, మార్గశిరం శ్రీమహావిష్ణువుకు, సుబ్రహ్మణ్యేశ్వరుడికి, కార్తికం పరమ శివుడికి నచ్చిన మాసాలైతే.. పుష్య మాసం శనీశ్వరుడికి ప్రీతికరమైనది. శనీశ్వరుడి జన్మ నక్షత్రం ఈ పుష్యమే. ఈ మాసాధిపతి శని. నక్షత్రాధిపతి దేవతల గురువైన బృహస్పతి. ఈ నెలంతా వీరిద్దరిని పూజించి విశేష ఫలితాలను పొందవచ్చునని పంచాంగాలు చెబుతున్నాయి. పుష్య మాసంలో అమావాస్య రోజు శని గ్రహానికి తైలాభిషేకం నిర్వహించడం ద్వారా శని బాధల నుంచి విముక్తి పొందవచ్చునని పెద్దలు చెబుతారు. పూజల అనంతరం వస్త్రదానం, తిలదానం, అన్నదానం చేయడం వల్ల శని దోషాలు తొలగిపోయి శుభ ఫలితాలను పొందవచ్చునని అంటారు. చంద్రుడు పుష్యమి నక్షత్రంలో ఉండగా వచ్చిన మాసం కాబట్టి ఇది పుష్య మాసం అయ్యింది. పుష్య మాసంలో శుభకార్యాలు పెద్దగా ఉండవు. ఈ మాసంలో గృహారంభం, వివాహ శుభకార్యాలు వంటివి తలపెట్టరు. ఈ నెలలో ఇంటి నిర్మాణాన్ని ప్రారంభిస్తే చోర భయమని మత్స్య పురాణం చెబుతోంది. అయితే ఉత్తరాయణ పుణ్యకాలం పుష్య మాసంలోనే ప్రవేశిస్తుంది. ఉత్తరాయణం అంటేనే దైవిక కాలం. కాబట్టి సాధారణ పూజలు, పితరుల స్మరణ, ఇతర పుణ్యకార్యాలను ఆచరించడానికి ఇది విశేష మాసం. ఈ మాసంలో వచ్చే ముఖ్య తిథులు, పండుగలు - పర్వాలు ఇతర విశేషాలు...



### మార్గశిర బహుళ త్రయోదశి/ ఆంగ్ల నూతన సంవత్సరం
**జనవరి 1, శనివారం**

మార్గశిర బహుళ త్రయోదశి తిథి ప్రతి నెలా వచ్చే మాస శివరాత్రి పర్వదినం. యథావిధిగా శివుడిని పూజించడానికి ఈ తిథి అనుకూలం. ఈ రోజు (జనవరి 1, 2022) నుంచే ఆంగ్లమానం ప్రకారం నూతన సంవత్సరం ఆరంభమవుతుంది. ఇది కొత్త సంవత్సరపు మొదటి రోజు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఇది ప్రభుత్వ సెలవు దినం. ఇక చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథం ప్రకారం.. మార్గశిర బహుళ త్రయోదశి తిథిని యమ దర్శన త్రయోదశిగా వర్ణించారు. ఈనాడు యముడిని విశేషంగా పూజించాలి.




www.telugupatrika.net



అవసరాలు కొత్త దారులను వెతికితే అనుభవాలు కొత్త పాఠాలను నేర్పుతాయి.




www.telugupatrika.net

www.telugupatrika.net

**మార్గశిర బహుళ చతుర్దశి/ అమావాస్య**

**జనవరి 2, ఆదివారం**

మార్గశిర బహుళ చతుర్దశి తిథి ప్రాయకంగా త్రయోదశి తిథి అనంతర ఘడియల్లోనే ప్రవేశిస్తుంది. అంటే జనవరి 1న ప్రవేశించి జనవరి 2వ తేదీ వరకు కొన్ని ఘడియల్లో కొనసాగుతుంది. మార్గశిర బహుళ అమావాస్యను మహోదధ్యమావాస్య అని గదాధర పద్ధతి అనే వ్రత గ్రంథంలో వర్ణించారు. దీనినే బకులామావాస్య



అనీ అంటారు. పాలతో పాయసం వండి నివేదించడాన్నే 'బకులక్షీరేణపాసంకృత్యా' అంటారు.

**పుష్య శుద్ధ పాడ్యమి**

**జనవరి 3, సోమవారం**

పుష్య శుద్ధ పాడ్యమి పుష్య మాసపు ఆరంభ దినం. శుక్ర మౌఢ్యమి ప్రారంభమవుతుంది.

**పుష్య శుద్ధ విదియ/ ఆరోగ్య ద్వితీయ**

**జనవరి 4, మంగళవారం**

పుష్య శుద్ధ విదియ నుంచి చంద్ర దర్శనం ప్రారంభమవుతుంది. ఈనాడు ఆరోగ్య ద్వితీయ వ్రతం చేయాలని చతుర్వర్గ చింతామణి చెబుతోంది. నాలుగు రోజుల పాటు సాగే విష్ణు వ్రతాన్ని కూడా ఈనాడే మొదలుపెట్టాలని అంటారు.

**పుష్య శుద్ధ తదియ**

**జనవరి 5, బుధవారం**

పుష్య శుద్ధ తదియ నాడు ప్రత్యేకించి జరుపుకునే పర్వాలు కానీ, వ్రతాదులు కానీ ఏమీ లేవు.

**పుష్య శుద్ధ చతుర్థి**

**జనవరి 6, గురువారం**

పుష్య శుద్ధ పంచమి నాడు చతుర్థీ వ్రతం ఆచరించాలని వ్రత నియమం. ఏ మాసపు చతుర్థి తిథి నాడైనా గణపతిని పూజించడం సంప్రదాయంగా వస్తుంది. చతుర్థి తిథి గణపతికి ప్రీతికరమైనది.

**పుష్య శుద్ధ పంచమి**

**జనవరి 7, శుక్రవారం**

ప్రతి మాసంలోని శుక్ల, కృష్ణ పక్షాల్లోని పంచమి తిథులలో నాగపూజ చేయడం తెలుగు రాష్ట్రాల్లో ఆచారమై ఉంది. ఇక, పుష్య శుద్ధ పంచమి నాడు మధుసూదన భగవానుడిని పూజించాలి.

**పుష్య శుద్ధ షష్ఠి/కుమార షష్ఠి**

**జనవరి 8, శనివారం**

పుష్య శుద్ధ షష్ఠి కుమారషష్ఠి. శివపార్వతుల పుత్రుడైన కుమారస్వామిని పూజించడానికి ఇది



ఉద్దిష్టమైన రోజు. తమిళనాడులో ఈనాడు పెద్ద పర్వం నిర్వహిస్తారు. కుమారస్వామి తమిళుల ఇలవేల్పు. చాళుక్యుల కాలంలో కుమారస్వామి పూజ తెలుగునాట ఎక్కువగా ఉండేది. 'కుమారదేవం' తదితర ఊళ్లు అందుకు నిదర్శనం. ఇక, మన ప్రాచీనాంధ్ర కవులు సైతం తమ కావ్యాలలో ఇష్టదేవతా స్తుతిలో కుమారస్వామి స్తుతిని కూడా చేర్చారు. అయితే, ప్రస్తుతం తెలుగు వారిలో కుమారస్వామికి పర్యాయ

## పుష్య మాస విశేషాలు

◈ ఒక్కోసారి ముక్కోటి ఏకాదశి (వైకుంఠ ఏకాదశి- జనవరి 14, 2022) పుష్య మాసంలోనూ వస్తుంది. ఈనాడు వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వారం తెరిచి ఉంచుతారు. భక్తులు ఆ ద్వారం నుంచే స్వామిని దర్శించుకుంటారు. సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించాడనడానికి చిహ్నం ఈ ఉత్తర ద్వార దర్శనం.

◈ ఏలినాటి శనితో బాధపడేవారు పుష్య మాసంలో రోజూ ఉదయాన్నే శుచిగా స్నానం చేసి శనీశ్వరుడిని ప్రార్థించాలి. పౌర్ణమి నాడు శనికి తైలాభిషేకం జరిపించి నువ్వులు దానమివ్వాలి. ఆయనకిష్టమైన నువ్వులు, బెల్లాన్ని ఆహారంలో భాగంగా చేసుకోవాలి. ఈ రెండు పదార్థాలు ఒంట్లో వేడిని పుట్టిస్తాయి. పుష్యంలో చలి కొరుకుతూ ఉంటుంది. కాబట్టే చలి నుంచి రక్షణకు పై రెండు పదార్థాలు తినాలని నియమం.

◈ పుష్య మాసం తొలి అర్థభాగంలో విష్ణుమూర్తిని పూజించడం ఆచారం. పుష్య శుక్ల విదియ నుంచి పంచమి వరకు హరిని తులసీ దళాలతో పూజిస్తే సౌందర్యం లభిస్తుందని విశ్వాసం.




◈ పుష్య మాస సోమవారాల్లో శివుడిని మారేడు దళాలతోనూ, ఆదివారాల్లో సూర్యుడిని జిల్లేడు పూలతోనూ అర్చించాలి.

◈ శుక్ల పక్ష షష్ఠి నాడు తమిళులు కుమారస్వామిని పూజిస్తారు. మనకు మార్గశిర శుద్ధ షష్ఠి (సుబ్రహ్మణ్య షష్ఠి) ఎలాగో వారికి ఈ రోజు అంత పవిత్రమైనది.

✓ శుక్ల పక్షంలో వచ్చే అష్టమి నాడు పితృదేవతలను ఆరాధించాలి.

◈ పుష్య శుద్ధ ఏకాదశి రోజున ఏకాదశి వ్రతం ఆచరిస్తే పుత్ర సంతానం కలుగుతుందని విశ్వాసం.

◈ పుష్య మాసంలో వస్త్ర దానం విశేష ఫలితాలను ఇస్తుందని ప్రతీతి. చలితో బాధపడే వారిని ఆదుకోవడమే ఈ సదాచారం వెనుక గల సదుద్దేశం.

◈ పుష్య బహుళ ఏకాదశిని విమలైకాదశి, సఫలైకాదశి, కల్యాణైకాదశి అంటారు. ఈ రోజు- తిలల్ని ఆరు విధాలుగా ఉపయోగించాలని అంటారు.

◈ పుష్య మాసంలో చివరిదైన అమావాస్యను చొల్లంగి అమావాస్య అంటారు. గోదావరి ఏడుపాయలలో ఒకటైన 'తుల్యభాగ' పాయ తూర్పుగోదావరి జిల్లాలోని చొల్లంగి వద్ద సముద్రంలో కలుస్తుంది. ఇక్కడ స్నానం చేయడం విశేష పుణ్యానిస్తుంది.



మనం వెతికితే దొరికేది నిజమైన ప్రేమ కాదు. మనల్ని వెతుక్కుంటూ వచ్చేది నిజమైన ప్రేమ...

# RAMANA
COACHING CENTER
YOUR SUCCESS IS OUR PASSION

## PSAT
7th AND 8th GRADE

## SAT/ACT PREP
9th TO 12th GRADE

## STAY AHEAD & YOUNG WIZARD
5th TO 12th GRADE




VIRTUAL CLASSES

QUALITY EDUCATION

GUARANTEED SCORE IMPROVEMENT
CONDITIONS APPLY*

## CLAIM YOUR

- FREE TRIAL CLASS
- FREE INFO. SESSION
- NO REGISTRATION FEES
- QUALIFIED & EXPERIENCED TEACHERS
- $12.50/HR ONLY (*SAT CLASS)
- $100 OFF ON UPFRONT PAYMENT

DON'T JUST TAKE OUR WORD FOR IT...



*Our Student*
**Mohsin M.**
Score increased by 540 points



*Our Student*
**Akshata T.**
Scored 1590 on her SATs



*Our Student*
**Veer P.**
Score increased by 500 points

*CEO & PRESIDENT*
**Mr. Ramana Atmakuru**

"We hire **experienced** and **qualified** instructors who adopt a **personalized approach** and lead our students to **success**!"

cumming.ga@ramanacoachingcenter.com
(470)560-3336

www.telugupatrika.net

నామమైన సుబ్రహ్మణ్యస్వామి పూజ విశేషమై ఉంది. కుమారస్వామి సుబ్రహ్మణ్య నామంతో తెలుగు నాట విశేషంగా పూజలు అందుకుంటున్నాడు. సుబ్బారాయుడి షష్ఠి అని పిలిచే మార్గశిర శుద్ధ షష్ఠి తెలుగు నాట పెద్ద పర్వమే. ఇదే పర్వాన్ని తమిళులు పుష్య శుద్ధ షష్ఠి నాడు ఘనంగా జరుపుకుంటారు.

### పుష్య శుద్ధ సప్తమి/ మార్తాండ సప్తమి

**జనవరి 9, ఆదివారం**

పుష్య శుద్ధ సప్తమి సూర్యారాధన తిథి. ఈనాడు మార్తాండ సప్తమి, ద్వాదశ సప్తమి వ్రతాలు చేయాలని వివిధ వ్రత గ్రంథాలలో ఉంది. సాధారణంగా పుష్య మాసమే సూర్యారాధనకు ప్రతీతమైనది.



అటువంటిది ఈ సప్తమి తిథి నాడు ఆయనను మరింతగా ఆరాధించాలి. అలాగే, సిక్కుల గురువైన గురుగోవిందిసింగ్ జయంతి తిథి కూడా ఈనాడే.

### పుష్య శుద్ధ అష్టమి/భద్రాష్టమి

**జనవరి 10, సోమవారం**

పుష్య శుద్ధ అష్టమి శక్తియుతమైనది. ఈనాడు శక్తికి మూలరూపమైన అమ్మవారిని విశేషంగా ఆరాధిస్తారు. పుష్య శుద్ధ అష్టమిని మన పంచాంగాలలో మహా భద్రాష్టమి, జయంత్యష్టమి, దుర్గాష్టమి తదితర నామాలతో వ్యవహరించారు. ఈనాడు అష్టకా సంజ్ఞకమైన శ్రాద్ధం చేస్తే పితృ దేవతలకు సంతుష్టి కలుగుతుందని, వంశాభివృద్ధి జరుగుతుందని ప్రతీతి. పుష్య మాసం పితృ దేవతల పూజకు ఉద్దిష్టమైనది. కాబట్టి ఈనాడు పితృ దేవతల ప్రీత్యర్థం కార్యాలు తలపెట్టాలి. అందుకే దీనిని మాసిక దుర్గాష్టమిగానూ వ్యవహరిస్తారు.

### పుష్య శుద్ధ నవమి/ ధ్వజ నవమీ వ్రతం

**జనవరి 11, మంగళవారం**

పుష్య శుద్ధ నవమి నాడు ధ్వజ నవమీ వ్రతం ఆచరిస్తారు. కేవలం ఒంటిపూట భోజనం చేసి మహామాయను పూజిస్తూ వ్రత నియమాన్ని పాటించాలని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది.

### పుష్య శుద్ధ దశమి/ద్వార పూజ

**జనవరి 12, బుధవారం**

పుష్య శుద్ధ దశమి నాడు ద్వార పూజ (గడపకు పూజ) చేయడం ఆచారం. అయితే ఈ పూజ చేయడం ఉత్కళ దేశంలో ఎక్కువ ఆచారంలో ఉంది. ఈనాడు ద్వార ధర్మ దేవతలను పిండి మొదలైన వాటితో పూజిస్తారు. తెలుగు నాట



కూడా చాలా ప్రాంతాల్లో గడప పూజకు అత్యంత ప్రాధాన్యమిస్తారు. అయితే, దీనిని ఈ తిథి నాడే కచ్చితంగా జరుపుతారనేందుకు ఆధారాలు లేవు. కాగా, వివిధ వ్రత

## శని – బృహస్పతి – యముడు

పుష్య మాసంలో రాత్రి సమయం ఎక్కువగా ఉంటుంది. ఈ కారణంగానే 'పుష్య మాసంలో పూస గుచ్చ పొద్దుండద'నే నానుడి ఏర్పడింది. పగటి వేళ త్వరగా ముగిసిపోతుంది. ఎండ తీవ్రత తగ్గుముఖం పడుతుంది. శరీరానికి తగినంత సూర్యరశ్మి అందదు. దీంతో శరీరంలోని తైల గ్రంథుల పనితీరు మందగిస్తుంది. ఈ కారణంగానే చలికాలంలో చర్మం పొడిబారిపోతుంది. పగుళ్లు ఏర్పడతాయి. దీనికి నివారణ తైలంతో (తైలం=తిలల, నువ్వుల నుంచి తీసినది) అభ్యంగనం. శరీర ఆరోగ్యాన్ని నిలకడగా ఉంచేది ఉష్ణోగ్రత. ఇది శరీరంలోని ధాతువుల్లో ఉండే కొవ్వు పదార్థాలపై ఆధారపడి ఉంటుంది. ఈ మాసంలో అవి మందగించడం వల్ల తైల శాతం తగ్గుతుంది. దాన్ని భర్తీ చేయడానికి సరైన మార్గం నువ్వులు, బెల్లం కలిపి తినడం. బెల్లం ఆయుర్వేద పరంగా అత్యంత ఆరోగ్యప్రదమైన పదార్థం. దీనివల్ల రక్తవృద్ధి జరుగుతుంది. ధాతుపుష్టి కలిగి నాడీ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. అందువల్లనే ఈ నెలలో వచ్చే పండుగలన్నింటిలోనూ తైలాభ్యంగనం తప్పనిసరి అంటారు. పుష్యమి అనేది శని గ్రహ నక్షత్రం. ఈ నక్షత్రానికి అధి దేవత బృహస్పతి. ఇతను బుద్ధి కారకుడు. అందువలన బృహస్పతికి, శనికీ అత్యంత ప్రీతికరమైనదీ ఈ మాసమని చెబుతారు. శనికి అధి దేవత యముడు.




'యమం' అంటే, 'సం యమం' అని అర్థం. అంటే ఆధీనంలో ఉంచుకోవడం. అంటే, శరీరాన్ని ఆరోగ్యపు ఆధీనంలో ఉంచుకోవడం శనికి ప్రీతికరమైన నువ్వులను తీసుకోవడం ద్వారానే సాధ్యమవుతుంది. శని మన శరీర జీవనాడి కారకుడై ఉంటాడు. సాధారణంగా శని పేరు వినగానే అందరూ ఉలిక్కి పడతారు. ఆయన హాని కారకుడనే నమ్మకమే దీనికి కారణం. నిజానికి శని సత్యధర్మాలను సమానంగా పాటించేవాడు. ఆరాధించేవారిని అనుగ్రహించే తత్వం కలవాడని పురాణాలు చెబుతున్నాయి. ఇతనికి ఇష్టమైన పదార్థం నువ్వులు. వాటి నుంచి వచ్చేది నూనె. కాబట్టి ఈ మాసంలో వాటితో ఆయనను అభిషేకించి, పూజించాలని, దానం చేయాలని, బెల్లంతో కలిపిన నువ్వులు తినాలని శాస్త్ర వచనం. ఇక, ఈ మాసంలో వచ్చే రెండు ఏకాదశిలు నువ్వుల ప్రాధాన్యంగా కలవే. పుష్య శుద్ధ ఏకాదశిని 'సంద్దైకాదశి' అని అంటారు. పుష్య బహుళ ఏకాదశిని 'కల్యా ణైకాదశి' అని 'షట్తిలైకాదశి' అని అంటారు. ఈ ఏకాదశినాటి విధి విధానాల్లో నువ్వులకు అనేక విధాలుగా ప్రాధాన్యం ఉంది.

www.telugupatrika.net



ప్రయత్నం చేసి ఓడిపో... ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోవద్దు....



# SINO KODELA

Loan Officer, NMLS # 1899627

Direct : 678.699.2783

sino@sistarmortagage.com

https://sino.sistarmortage.com

www.telugupatrika.net





# Vishali Kodela

**Real Estate Agent**
**Specialist in New Homes & Resale**

VIRTUAL PROPERTIES REALTY .NET

Cell : **678.699.3801**

Off: 770.495.5050

Kodelarealty@gmail.com

**https://sino.sistarmortage.com**

గ్రంథాలు ఈ దశమిని శాంబరీ దశమి అని పేర్కొంటున్నాయి. ఇక, జనవరి 12 స్వామీ వివేకానందుని జయంతి తిథి. ఏటా ఆయన జయంతి దినోత్సవాన్ని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఆయన చేసిన బోధనల నుంచి స్ఫూర్తి పొంది యువత అన్ని రంగాల్లోనూ రాణించాలనేది ఈ దినోత్సవం ముఖ్యోద్దేశం.

## పుష్య శుద్ధ ఏకాదశి/పుత్రదైకాదశి
## జనవరి 13, గురువారం

పుష్య శుద్ధ ఏకాదశి తిథి పుత్రదైకాదశిగా కూడా ప్రసిద్ధం. సుకేతువు అనే రాజు పుష్య శుద్ధ ఏకాదశి నాడు విద్యుక్తంగా వ్రతాన్ని ఆచరించి పుత్రుడిని వరంగా పొందాడు. కాబట్టి దీనికి పుత్రదైకాదశి అనే పేరు వచ్చింది. ఇక, పుష్య శుద్ధ ఏకాదశికి రైవత మన్వాది దినమని కూడా పేరు. రైవతుడు కథ మిక్కిలి ఆసక్తికరమైనది. రుతువాక్కు అని ఒక ముని ఉండేవాడు. రేవతి నక్షత్రం నాలుగో పాదంలో ఆయనకు ఒక కుమారుడు జన్మించాడు. అతడు పెరిగి పెద్దవాడైన కొద్దీ మిక్కిలి దుర్మార్గంగా వ్యవహరించసాగాడు. అతనిలోని ఈ దుష్టత్వానికి కారణం అతని రేవతీ నక్షత్ర చతుర్థ పాద జాతక ఫలితమే అని తెలుసుకుని అతని తండ్రి రుతువాక్కు. రేవతీ నక్షత్రాన్ని కిందపడిపోవాలని శపించాడు.

ఆ శాపం చేత రేవతి నక్షత్రం ద్వారకకు దగ్గరలో ఉన్న కుముదం అనే కొండ మీద పడింది. రేవతి నక్షత్రం అక్కడ పడటం చేత ఆ కొండకు అప్పటి నుంచి రైవతకము అనే పేరు వచ్చింది. రేవతి నక్షత్రం పడిన తాకిడికి ఆ కొండ మీద ఒక కొలను కూడా ఏర్పడింది. ఆ రైవత పర్వతం మీద ఆ తామర కొలను నుంచి ఒక కన్యక పుట్టింది.

ఆమెను ఆ కొలను చెంత ఉండిన ప్రముచుడు అనే ముని పెంచి పోషించాడు. ఆమెకు ఆయన రేవతి అనే పేరు పెట్టాడు.

రేవతి పెళ్లీడుకు వచ్చింది. ప్రముచుడు ఆమెకు యోగ్యుడైన వరుడి కోసం వెతికి, దుర్దముడు అనే రాజునకు ఇచ్చి వివాహం చేయడానికి నిశ్చయించాడు. పెళ్లి పనులు చేయసాగాడు. అప్పుడు రేవతి, తన వివాహం రేవతీ నక్షత్ర యుక్త లగ్నంలో చేయాలని ప్రముచుడిని కోరింది.



అప్పుడు ప్రముచుడు– 'ఇప్పుడు నక్షత్ర మండలంలో రేవతీ నక్షత్రమే లేదు. అది కిందపడిపోయింది. నక్షత్రమే లేనపుడు దానికి చంద్ర సంయోగం ఎలా కలుగుతుంది? చంద్ర సంయోగం లేని నక్షత్రం వివాహానికి యోగ్యం కాదు. కాబట్టి వివాహానికి అర్హమైన శుభ నక్షత్రములు చాలా ఉన్నాయి. వాటిలో ఒక శుభ నక్షత్ర యుక్త సమయంలో నీకు వివాహం చేస్తాను' అని బదులిచ్చాడు.

అప్పుడు రేవతి ప్రముచునితో– 'నేనే రేవతి నక్షత్రాన్ని. నీ తపో మహిమ చేత రేవతీ నక్షత్రాన్ని తిరిగి నక్షత్ర మండలంలో నిలపండి. ఆ నక్షత్రమే నా వివాహానికి అనుకూలమైనది. మరొక నక్షత్రంలో చేసే వివాహం నాకు అవసరం లేదు' అంది.

దీంతో ప్రముచుడు తన తపోధనాన్ని ధారపోసి రేవతి నక్షత్రాన్ని తిరిగి నక్షత్ర మండలంలో నిలిపాడు. దానికి చంద్ర సంయోగం కలిగించాడు. ఆ మీదట రేవతి నక్షత్రయుక్తమైన ఒక లగ్నంలో ఆమెను దుర్దముడికి ఇచ్చి వివాహం చేశాడు.

రేవతీ దుర్దముల కుమారుడు రైవతుడు. అతడు కాలక్రమేణా సకల ధర్మవేది అయి మనువుగా ఆవిర్భవించాడు. మనువుల్లో అతను ఐదవవాడు. రైవతుని మన్వంతరంలో విభుడు అనే వాడు ఇంద్రుడు. హిరణ్యరోముడు, వేదశ్రీ, ఊర్ధ్వబాహుడు, వశిష్ఠుడు మున్నగు వారు సప్త రుషులు.

## పుష్య శుద్ధ ద్వాదశి/భోగి
## జనవరి 14, శుక్రవారం

పుష్య శుద్ధ ద్వాదశి నాడు కూర్మ ద్వాదశి నిర్వహిస్తారు. ఇంకా ఈ తిథి నాడు సుజన్మ ద్వాదశీ వ్రతం కూడా ఆచరిస్తారని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో పేర్కొన్నారు. ఇక, మూడు రోజుల పండుగైన సంక్రాంతిలో మొదటి రోజైన భోగి పర్వదినం ఈనాడే. ఏకాదశి ఘడియల్లోనే భోగి ప్రవేశించి ద్వాదశి వరకు కొనసాగుతుంది. సాధారణంగా ఏదైనా ప్రధాన పర్వానికి ముందు రోజును భోగి అనడం కద్దు. అంటే అట్లతద్దికి ముందు వచ్చే తిథిని అట్లతద్ది భోగి అంటారు. అలాగే పెద్ద పండుగగా వ్యవహరించే సంక్రాంతికి ముందు వచ్చే తిథిని భోగి అంటారు. ఈనాడు ప్రధానంగా ముగ్గురు దేవతలను పూజించాలని అంటారు. అందులో ఒకరు ఇంద్రుడు. ఇక, మరో కథ ప్రకారం ఈనాడు బలి చక్రవర్తిని పాతాళానికి అణగదొక్కిన దినంగా కూడా భోగిని భావిస్తారు. భోగి నాడే విష్ణువు వామనుడై బలి చక్రవర్తి నెత్తిన మూడో పాదాన్ని పెట్టి అతనిని పాతాళానికి తొక్కేశాడు. బలిని మూడు అడుగులతో అణచివేసిన దినం కాబట్టి, సంక్రాంతి పర్వం మూడు రోజులనే ఆచారం ఏర్పడిందని కూడా అంటారు. అందుకే, ఈనాడు వామన నామస్మరణ, బలిచక్రవర్తి స్తుతి చేయడం కొన్ని ప్రాంతాల్లో ఆచారం.

ఇక, ఈనాడు పూజలందుకునే మరో దేవత.. గోదాదేవి. శ్రీవిల్లిబుత్తూర్ అనే గ్రామంలో విష్ణుచిత్తుడనే పరమ భాగవత శిఖామణి ఉండేవాడు. ఆయన కూతురు గోదాదేవి. ఆమె పెళ్లీడుకి వచ్చింది. శ్రీరంగంలో కొలువైన శ్రీరంగనాయకుడిని తప్ప మానవమాత్రుడిని ఎవరినీ వివాహం చేసుకోనని ఆమె తండ్రితో

www.telugupatrika.net




www.telugupatrika.net

తెగేసి చెబుతుంది. తన కోరిక నెరవేర్చుకోవడం కోసం ఆమె ధనుర్మాస వ్రతం పూనుతుంది. ఈ వ్రతం ఆచరించిన నెల రోజుల్లో ఒక్కో రోజు తనకు కలిగిన అనుభూతుల్ని వర్ణిస్తూ తమిళంలో కవిత చెప్పి, రోజుకు ఒక పాశురం (మన తెలుగులో సీస పద్యం వంటిది) చొప్పున ముప్పయి రోజులు ముప్పై పాశురాలను రచించి స్వామికి అంకితం ఇచ్చేది. ఆ నెల రోజులు ఆమె పొంగలి మాత్రమే తీసుకునేది. ఈ ముప్పయి పాశురాలతో కూడిన గ్రంథమే 'తిరుప్పావై'. తిరుప్పావై పూర్తయిన ముప్పయ్యోరోజు స్వామి ప్రత్యక్షమై ఆమెను తప్పక వివాహం చేసుకుంటానని చెబుతాడు. ఆమెను శ్రీరంగం రావాలని ఆదేశిస్తాడు. ఆమెకు సమస్త భోగాలు సమకూరుస్తానని మాటిస్తాడు. గోదాదేవి ఈ విషయాన్ని తండ్రికి చెబుతుంది. తండ్రి ఆమెను శ్రీరంగం తీసుకువెళ్తాడు. అశేష ప్రజానీకం సమక్షంలో ఆమెకు శ్రీరంగ నాథునితో వివాహం చేస్తారు. పెళ్లితంతు పూర్తి కాగానే ఆమె గర్భాలయంలోకి వెళ్లి స్వామి వారి శేషతల్పానిరి నమస్కరించి పాదాలు సమీపించి స్వామివారిలో ఐక్యమవుతుంది. మహిమోపేతమైన ఇంతటి కార్యం నడిచిన పుణ్య దినం, పర్వదినం భోగి.

**పుష్య శుద్ధ త్రయోదశి/సంక్రాంతి**

**జనవరి 15, శనివారం**

పుష్య శుద్ధ త్రయోదశి మూడు రోజుల సంక్రాంతి పర్వంలో రెండోదైన సంక్రాంతి పర్వదినం. నిజానికి పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పుణ్యకాలం జనవరి 14నే మధ్యాహ్నం 2.43 నిమిషాల నుంచి సాయంత్రం 5.54 వరకు, మహా పుణ్యకాలం 2.43 నిమిషాల నుంచి 4.35 నిమిషాల వరకు ఉందని పేర్కొన్నారు. ఉత్తరాయణ పుణ్యకాలం ఈ సమయం నుంచే ఆరంభమవుతుంది. కానీ, సంక్రాంతిని జనవరి 15గానే పంచాంగాలు చూపుతున్నాయి. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని జనవరి







## సంక్రాంతి.. సంప్రదాయాలు

◈ సంక్రాంతిలో తొలి రోజైన భోగిని కీడు పండుగగానూ, రెండో రోజైన సంక్రాంతిని పెద్దల పండుగగానూ, మూడో రోజైన కనుమను పశువుల పండుగగానూ చేసుకునే ప్రజలు.. నాలుగో రోజున గ్రామ దేవతలను తల్చుకుంటూ మాంసాహారాన్ని వండుకునే సంప్రదాయం కూడా ఉంది. అందుకనే ముక్కనుమను ముక్కల పండుగగానూ పిలుస్తారు.

◈ కనుమ నాడు పొలిమేర దాటకూడదని నియమం. కనుమ మర్నాడు వచ్చే ముక్కనుమ రోజున కొత్త వధువులు 'సావిత్రీ గౌరీ వ్రతం' అనే వ్రతాన్ని ఆచరిస్తారు. ఇది బొమ్మలతో చేసే వ్రతం కాబట్టి దీనికి బొమ్మల నోము అనే పేరూ ఉంది.

◈ సూర్యుడు దక్షిణాయణంలో ఉండే చివరి రోజు భోగి. ఈ రోజు చలి తారస్థాయిలో ఉంటుంది. కాబట్టి భోగి మంటలు వేస్తారు. సూర్యుడు ఉత్తరాయణం (సంక్రాంతి)లోకి మళ్లింది మొదలు వాతావరణంలో వేడి పెరుగుతుంది. ఈ వేడిని, వాతావరణ మార్పును తట్టుకునేందుకే భోగి మంటలతో రాబోయే ఈ మార్పునకు శరీరాన్ని సన్నద్ధం చేసినట్లవుతుంది.

◈ పెద్ద పండుగ (సంక్రాంతి)తో పాటు కనుమ నాడు కూడా పితృదేవతలకు తర్పణాలు విడిచే ఆచారం కొందరిలో ఉంది. పెద్దల పేరుతో ఈ రోజుల్లో ఆరుబయట అన్నం ముద్దలుగా చేసి ఉంచుతారు. పితృదేవతల ప్రీత్యర్థం వారికి ఇష్టమైనవి కూడా వండి బయట ఉంచి కాకులను ఆహ్వానిస్తారు. అవి వచ్చి తింటే పితృదేవతలు తిన్నట్టే భావిస్తారు. సంక్రాంతి మూడు రోజులు ఊళ్లో ఎటు చూసినా తనకు సమృద్ధిగా ఆహారం లభిస్తోంది కాబట్టి, కాకి ఎటూ కదలాల్సిన అవసరం ఉండదు. ఈ కారణంగానే కాబోలు.. 'కనుమ రోజు కాకి కూడా కదలదు' అనే సామెత ఏర్పడింది.

◈ సంక్రాంతికి గాలిపటాలను ఎగరేయడం సంప్రదాయం. అప్పుడప్పుడే వేడెక్కే ఎండల్లో గాలిపటాలను ఎగరేయడం ద్వారా సూర్యరశ్మి శరీరానికి తగినంత సోకి డి-విటమిన్ లభిస్తుంది. దీనివల్ల చర్మవ్యాధులు దరిచేరవు.

◈ సంక్రాంతికి నువ్వుల వాడకం పెంచాలని అంటారు. ఈ పండుగ రోజులు చలికాలం కాబట్టి ఈ కాలంలో నువ్వులు తినడం వల్ల శరీరంలో వేడి పెరుగుతుంది. అందుకే నువ్వుల లడ్డూలను తినాలని అంటారు.

www.telugupatrika.net



వేల అవరోధాలను అధికమించినప్పుడే సౌశీల్య నిర్మాణం సాధ్యమౌతుంది.






# CUMMING DENTAL SMILES

www.telugupatrika.net

## CALL TODAY: 770-205-0466

EXCELLENT CUSTOMER SERVICE
AFFORDABLE DENTISTRY
FLEXIBLE PAYMENT PLANS
0% INTEREST FINANCING
EMERGENCIES WELCOME
ACCEPT MOST INSURANCES

REAL SAVINGS, REAL DISCOUNTS
SAVE MONEY ON EVERY PROCEDURE
NO EXCEPTIONS
NO LIMITATIONS
NO WAITING PERIODS
NO CLAIMS TO SUBMIT
NO MAXIMUMS

## WHY US

Gentle, Anxiety Free Care
0% Interest - Free Financing
Payment Plans Offered
Digital X-Rays, Insurance Friendly
Family & Total Dental Care
Emergencies Welcome, Comfortable Visits

## MEMBERSHIP PLAN

## $9/ MONTH

LIMITED TIME OFFER
CANCEL ANYTIME
ASK US HOW MUCH YOU CAN SAVE



Dr. Praveen Gudipati
DMD; MPH; FAGD

**5570 Bethelview road, #700**
**Cumming, GA 30040**
**www.cumming dental smiles.com**

15నే రెండు తెలుగు రాష్ట్రాలు సెలవు దినంగా ప్రకటించాయి.

**తత్ర మేషాదిషు ద్వాదశ రాశిషు క్రమేణ సంచరితః**
**సూర్యస్య పూర్వస్మాద్రాశే ఉత్తరరాశౌ సంక్రమణ ప్రవేశః సంక్రాంతిః**

సంక్రాంతి ఆగమనాన్ని తెలిపే ఈ శ్లోకం జయసింహ కల్పద్రుమంలోనిది. 'సూర్యుడు మేషాది ద్వాదశ రాశులందు సంచరిస్తూ క్రమంగా పూర్వరాశి నుంచి ఉత్తరాభిముఖంగా ప్రవేశించినప్పుడు సంక్రాంతి అవుతుంది' అని పై శ్లోక్లానికి అర్థం.

సంక్రాంతి నిండు శీతాకాలమైన పుష్యమాసంలో వస్తుంది. చల్లచల్లని గాలులు మేనును స్పృశించడం.. మంచుజల్లులు పుడమిని ముద్దాడటం.. ఇవన్నీ పుష్య సోయగాలే. పుష్య అంటే పోషణ శక్తి కలదని అర్థం. 'నీళు ్లతాకాలంటే భయంగా ఉంటుంది. అగ్ని మాత్రం ఉజ్జ్వలంగా ఉంటుంది' అని ఈ మాసం గురించి వర్ణించారు ఆది కవి వాల్మీకి. పుష్య పూర్ణిమ నాటి రాత్రి సిద్ధాంతులు దూదిని మంచులో ముంచి ఆ మర్నాడు దాన్ని పిండి ఆ ప్రక్రియలో వచ్చిన నీటి చినుకుల్ని బట్టి వర్ష నిర్ణయం చేసేవారు. ఎన్ని చుక్కలు జారిపడితే అన్ని కుంచాల వాన కురుస్తుందని అంచనా వేసేవారు. ప్రకృతి సౌందర్యానికి, పవిత్రమైన పర్వాలకు నెలవైన పుష్య మాసం సౌభాగ్యప్రదమైనది. ఈ మాసంలో వచ్చే ప్రధాన పర్వదినం సంక్రాంతి. 'సంక్రాంతి' అంటే 'చేరుట' అని అర్థం. సూర్యుడు నెలకోసారి ఒక్కో రాశిని చేరుతుంటాడు. దీనినే సంక్రమణం అంటారు. ఈ సంక్రమణంలో భాగంగా పుష్యమాసంలో ధనూ రాశి నుంచి మకరరాశిలోకి ప్రవేశిస్తాడు. ఆ పర్వకాలమే సంక్రాంతి. ఇది మూడు రోజుల పర్వంలో రెండో రోజు. తెలుగు నాట ఇదే పెద్ద పండుగగా వ్యావహారికంలో ఉంది. రైతుల ఆనందోత్సాహాలకు ఈ పర్వం ప్రతీక. పంటచేతికంది కర్షకుడు ఖుషీగా గడిపే కాలమిది. తనకు పాడిపంటలనిచ్చిన పండుగగా రైతులు.. పంటను చేతికందించిన భగవంతుడికి, పొలాల్ని దున్నే ఎద్దులకు ఈ పండుగ ద్వారా కృతజ్ఞత తెలుపుతారు.



రైతు ఆనందంగా ఉంటే అందరూ ఆనందంగా ఉన్నట్టే.. అందుకే చిన్నా, పెద్దా, మహిళలు.. అంతా కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకునే పండుగ ఇది. సంక్రాంతి సందడే వేరు. ఏ ఇంట చూసినా ఆనందోత్సాహాలు.. చలిమంటల నెగళ్లు.. తీర్చిదిద్దిన గొబ్బిళ్లు.. రంగవల్లులు.. హరిదాసుల కీర్తనలు.. ఇళ్లకు చేరే పాడిపంటలు.. గంగిరెద్దుల కోలాహలంతో పల్లెతల్లి సంక్రాంతి లక్ష్మికి స్వాగతం పలుకుతుంది. కాగా, శబరిమలైలో స్వామి అయ్యప్ప మకర జ్యోతి దర్శనం అయ్యేది కూడా ఈనాడే.



**పుష్య శుద్ధ చతుర్దశి/కనుమ**
**జనవరి 16, ఆదివారం**

పుష్య శుద్ధ చతుర్దశి నాడు కనుమ పండుగ. ఈ తిథి నాడు విరూపాక్ష వ్రతం కూడా ఆచరిస్తారు. ఇది విద్యాధీశ తిరు నక్షత్రమని ప్రతీతి. ఈనాడు విరూపాక్షుడైన శివుడిని పూజించాలి. లోతు ఎక్కువగా గల నీటిలో స్నానం చేసి, గంధమాల్య నమస్కార ధూపదీప నైవేద్యాలతో ఈనాడు కపర్దీశ్వరుడు ప్రత్యేక పూజలను అందుకుంటాడు. ఇక, కనుమ విశేషాల్లోకి వెళ్తే.. సంక్రాంతి తొలి రెండు రోజులూ (భోగి, సంక్రాంతి) మన కోసం నిర్వహించుకునే పండుగలైతే, చివరి రోజైన కనుమ నాడు మాత్రం మన చుట్టూ ఉన్న పశుపక్ష్యాదులనూ స్మరించుకోవడం, వాటికి వివిధ రూపాల్లో కృతజ్ఞత తెలుపుకోవడం ఆచారంగా వస్తోంది. అలాగే, ఈనాడు పితృదేవతలనూ స్మరించుకుంటారు. వ్యవసాయాధారితమైన మన దేశంలో రైతుకు చేదోడువాదోడుగా ఉండేవి ఎద్దులు. అవి మనకు చేసే సాయానికి ప్రతిగా వాటికి ఎంత చేసినా తక్కువే. అందుకే ఉన్నంతలో తమ కృతజ్ఞతను తెలుపుకునేందుకు కనుమ రోజు పశువులను ఇతోధికంగా పూజిస్తారు. సంక్రాంతి నాటికి పొలం పనులన్నీ పూర్తయి ఉంటాయి. కనుక, పశువులు కూడా అలసిపోయి ఉంటాయి. ఇలా నిస్త్రాణంగా ఉన్న పశువులకు కాస్త బలాన్ని చేకూర్చేందుకు ఉప్పు చెక్క పేరుతో వాటికి ఔషధులతో కూడిన

www.telugupatrika.net

BIRYANI'S PLACE
INDIAN GRILL AND BAR

BIRYANI
in Sandy Springs



DINE • TAKE OUT • ORDER ONLINE • CATERING

Visit Now: www.biryanisplace.com

Reach Us: 6115, Peachtree Dunwoody Rd, Sandy Spring
GA USA - 30328, Call Us: +1 470-275-3779


www.telugupatrika.net

పొట్టును తినిపిస్తారు. మరోవైపు పశువులనీ, వాటి కొట్టాలను శుభ్రపరుస్తారు. కొట్టాలను గోమయంతో, పూలదండలతో అలంకరిస్తారు. కనుమ నాడు పశువులను అలంకరించే తీరు అవర్ణం. కొమ్ములకు ఇత్తడి తొడుగులు, మూపురాల మీద పట్టుబట్టలు, కాళ్లకు చిరుగంటల గజ్జెలు, మెడలో దండలు.. ఇలా తనివితీరా రైతులు తమ పశువులను అలంకరిస్తారు. ఈ క్రమంలోనే సాయంత్రం వేళ వీటికి పందేలు నిర్వహించడం మొదలైంది.

ఇంట్లో ఉండే జీవులనే కాదు ఇంటి నిండా ధాన్యపు రాశులు నిండిన ఈ పుణ్య కాలంలో ఇంటి చూర్లకు ధాన్యపు కంకులను కుచ్చుగా కట్టి వేలాడదీస్తారు. పిచ్చుకలు, ఇతర చిన్న పక్షులు వీటిని తిని కడుపు నింపుకొంటాయి.

కనుమ నాడు రథం ముగ్గు వేసి ఆనాటితో సంక్రాంతి సంబరాలకు ముగింపు పలకడం రివాజు. సంకురుమయ్య (సూర్య దేవుడు/ సంక్రాంతి దేవుడు) ఉత్తరాయణం వైపుగా మరలే ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఆయనను సాగనంపేందుకా అన్నట్టు ఇలా రథం ముగ్గును వేయడం ఆచారం. ఈ ముగ్గుకు ఉన్న కొసను మాత్రం ఇంటి బయటకు వెళ్లేలా దిద్దుతారు.

పశువులకే కాదు.. వాటి యజమానులకూ కనుమ రోజు పూర్తిగా ఆటవిడుపు. తమిళనాడులో కనుమ నాడు జరిగే పశువుల సందడిని 'మట్టు పొంగల్' అంటారు. 'మట్టు' అంటే ఎద్దు.

ఒకసారి శివుడు తన నంది వాహనాన్ని పిలిచి, భూలోకంలో ఉన్న ప్రజలకు ఒక సందేశాన్ని అందించి రమ్మని చెప్పాడట.

'రోజూ చక్కగా ఒంటికి నూనె పట్టించి స్నానం చేయాలనీ, నెలకు ఒకసారి మాత్రమే ఆహారం తీసుకోవాలన్న'దే ఆ సందేశం. కానీ పాపం నంది కంగారులో శివుడి సందేశాన్ని సరిగా వినలేదు. ఆ కంగారులో– 'రోజూ చక్కగా తిని ఉండాలి. నెలకు ఒకసారి మాత్రమే ఒంటికి నూనె పట్టించి స్నానం చేయాలి' అని భూలోకంలో చెప్పాడట.

నంది గారి నిర్వాకానికి నివ్వెరపోయిన శివుడు– 'మానవులు రోజూ తినాలంటే బోలెడు ఆహారాన్ని పండించాలి. అందుకని ఆ ఆహారాన్ని పండించడంలో నువ్వే వెళ్లి సాయం చెయ్యి' అని నందిని శపించాడు. అప్పటి నుంచి రైతులు ఆహార పంటలను పండించడంలో,



వ్యవసాయ పనుల్లో ఎద్దులు సాయపడుతూ వస్తున్నాయట.

తమిళనాట ప్రాచుర్యంలో ఉన్న కథ ఇది.

ఇక, కనుమ నాడు వరికంకుల్ని ఇంటి చూరుకు వేలాడ కడతారు. పిచ్చుకలు, పావురాలు ఇతర పక్షులు వచ్చి వీటిని తింటాయట. మనిషికి కొన్ని పశువులు, పక్షులతో ఉన్న అనుబంధాన్ని చాటుతుంది కనుమ పండుగ. తనతో పాటు ఉన్న మూగజీవాల ఆకలి తీర్చినపుడే మనిషి జీవితానికి సార్థకత అని చాటే పండుగ సంక్రాంతి.

## పుష్య శుద్ధ పౌర్ణమి /మహా పౌషీ

**జనవరి 17, సోమవారం**

పుష్య శుద్ధ పూర్ణిమకు 'పౌషీ' అని పేరు. పుష్య నక్షత్రంతో కూడిన పున్నమి కాబట్టి ఆ పేరొచ్చింది. ఏ మాసంలో పూర్ణిమావాస్య వస్తుందో ఆ మాసానికి పుష్య మాసమని పేరు.



శ్రావణ పూర్ణిమ నాడు అధ్యాయోపా కర్మ చేసుకుని వేద పఠనాన్ని ప్రారంభించి ఆరు మాసాలు వేదాధ్యయనం సాగించాలి. పుష్య పూర్ణిమ నాడు అధ్యాయోత్సర్జన కర్మ చేయాలి. మళ్లీ శ్రావణ మాసం వచ్చే వరకు ఇతర విద్యలు అభ్యసించాలి.

మనకు వచ్చే పూర్ణిమలు రెండు రకాలు. ఒక కళ చేత తక్కువైన వాడుగా చంద్రుడు ఉండే పూర్ణిమ ఒకటి. దీనికి 'అనుమతి' అని పేరు. పదహారు కళలలో కూడిన వాడుగా చంద్రుడు ఉండే పూర్ణిమ మరొకటి. దీనికి 'రాకా పూర్ణిమ' అని పేరు. అనుమతి అయితేనేం, రాకా అయినేతేం.. మొత్తానికి మనకు ఏడాదికి పన్నెండు పూర్ణిమలు. ఈ పన్నెండు పూర్ణిమలు పన్నెండు పర్వాలు.

హిందువుల పండుగలకు పరిశీలిస్తే.. కృష్ణ పక్షంలో కంటే శుక్ల పక్షంలో పండుగలు ఎక్కువ.



ఆస్వాదనీయమైన శుక్ల పక్షపు వెన్నెల వ్యర్థం కాకుండా మన పెద్దలు ఆ రోజుల్లో పండుగలు, పబ్బాలు, వ్రతాలు, ఉత్సవాలు ఏర్పాటు చేసి ఉంటారు. అందుకే తెలుగు నాట 'పున్నమి' గొప్ప తిథి. మానవ ప్రపంచం ప్రసవించిన మహనీయులలో సాటిలేని మేటి గౌతమబుద్ధుని జీవితంలో వైశాఖ పూర్ణిమ మూడు ముఖ్య ఘట్టాల్లో ప్రముఖ స్థానాన్ని వహించింది. ఆయన పుట్టింది ఒక వైశాఖ పూర్ణిమ నాడైతే, ఆయన బుద్ధుడిగా అవతరించింది మరో వైశాఖ పూర్ణిమ నాడు. నిర్యాణం చెందినది మరో వైశాఖ పూర్ణిమ నాడు.

ఇక, దశావతారాల్లో ఒకటైన కూర్మావతారపు జయంతి వైశాఖ పూర్ణిమ నాడు.

హనుమజ్జయంతి చైత్ర పూర్ణిమ నాడు.

www.telugupatrika.net

SDK INSURANCE

AN ALL ENCOMPASSING SOLUTION TO YOUR EVERY INSURANCE NEED.



Insurance Companies We are Affiliated with + More

HUMANA, MassMutual, Transamerica, Protective, Anthem, Banner Life, UnitedHealthcare, Lincoln Financial Group, aetna, Kaiser Permanente, Athene, SBLI, AIG, ambetter, Prudential, PennMutual, Nationwide, Guardian, American National, New York Life

Health | Life | Disability | Medicare | Vision | Long Term Care | Dental

Serving Families, Small Business, and Professionals for their Insurance Needs since 1986.

Call Sunil Sachdeva at 678-521-8484

www.sdkinsurance.com | sunil@sdkinsurance.com | renu@sdkinsurance.com



LET US HELP PROTECT YOUR DREAMS.



Kaushalkumar Thakkar, Agent
5400 Lawrenceville Hwy, Suite A
Lilburn, GA 30047
Bus: (770) 280-4340
Mobile: 404.933.7262
Fax: 855.823.8170
kthakkar@amfam.com

Mittal Thakkar, Agency
Branch Manager
for Kaushal Thakkar, Agent
875 Oak Rd Ste 105
Lawrenceville, GA 30044
Bus: (770) 280-4340

AMERICAN FAMILY INSURANCE

24-HOUR CLAIMS REPORTING & CUSTOMER SERVICE 1-800-MYAMFAM (692-6326)

HOME | AUTO | LIFE | BUSINESS | FARM & RANCH AMFAM.COM

American Family Mutual Insurance Company, S.I. and Its Operating Companies, American Family Insurance Company, American Family Life Insurance Company, 6000 American Parkway, Madison, WI 53783 010996 – Rev. 7/17 ©2015 – 6978353



Om Sri Maha Ganapathaye Namaha



Hindu Priest

Phanikumar K. Pidaparthi

Working as Freelance Priest
Available for all Poojas

Cell: 404-944-6366
Ph:770-994-1754
E-mail: phanik71@gmail.com

Well Experienced, Knowledgeable about Hindu Traditional Values and can explain about Poojas. Serving in & out of Georgia, and living in Cumming-GA. Fluent in English, Telugu and Tamil

Ganapathy Homam, Navagraha Homam, Ayushya Homam, Sudarshana Homam Gruhapravesham (New House Pooja),

All Functions can be performed professionally up to your Satisfaction. God bless all. May everyone be with, full of Courage, Compassion, Grace, Love, Mercy and Forgiveness.

*May the blessings of the Lord be always with you and your family. Thank you all*


www.telugupatrika.net

జ్యేష్ఠ పూర్ణిమ ఏరువాక పూర్ణిమ.
ఆషాఢ పూర్ణిమ వ్యాస పూర్ణిమగా ప్రసిద్ధి.
శ్రావణ పూర్ణిమ రక్షా పూర్ణిమ.
భాద్రపద పూర్ణిమలు అధ్యాయ, ఉపాకర్మ పూర్ణిమలు.
ఆశ్వయుజ పూర్ణిమ కోజాగరీ పూర్ణిమ.
కార్తీక పూర్ణిమ పూర్ణిమ త్రిపుర పూర్ణిమ.
మార్గశిర పూర్ణిమ కోరల పున్నమ.
పుష్య పూర్ణిముత్సర్జనోత్సవ పూర్ణిమ.
మాఘ పూర్ణిమ మహా మాఘి పూర్ణిమ.
ఫాల్గుణ పూర్ణిమ కాముని పున్నమి.



ఇక, మహా పౌషి (పుష్య పూర్ణిమ) విషయానికి వస్తే.. తమిళులు దీనిని 'పూసమ్' అంటారు. తై పూసమ్ అనేది వారి పండుగలలో ఒకటి. తిరునల్వేలిలో పార్వతి తామ్రపర్ణి నదీ తీరాన ఒకసారి శివుని గురించి తపస్సు చేసింది. ఒకానొక పుష్య పూర్ణిమ నాడు ఈశ్వరుడు ప్రత్యక్షమై ఆమెను అనుగ్రహించాడు. కాగా, ఆనాడు తిరునల్వేలిలో తామ్రపర్ణి నదిలో స్నానం పాపక్షయకరమై ఉంటుంది. అంబ సముద్రం తాలూకాలో తిరుప్పుడైమారుతూరు అనే ఊరు ఉంది. అక్కడి దేవాలయంలో ఒకానొక పుష్య పూర్ణిమ నాడు ఇంద్రుడు తన పాపాలను పోగొట్టుకున్నాడని, అందుచేత ఈనాడు అక్కడి దైవతాన్ని పూజించడం విశేష పుణ్యప్రదమని అంటారు. తమిళనాడులోని పళనిలో గల సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో కూడా తైపూసమ్ నాడు గొప్ప ఉత్సవం సాగుతుంది. పౌష్య పూర్ణిమ నాడు భవిష్య పురాణం దానం చేస్తే అగ్నిష్టోమ ఫలం కలుగుతుంది. పుష్య పూర్ణిమ నాటి స్నానం అలక్ష్మిని నాశనం చేస్తుందని పురుషార్థ చింతామణి అనే గ్రంథంలో ఉంది. అలాగే, మహాపౌషి నాడు అయోధ్యలో స్నానం చేస్తే విశిష్ట ఫలాన్నిస్తుంది. పుష్య శుద్ధ పూర్ణిమినే హిమశోధన పూర్ణిమ అని కూడా అంటారు. ఈనాడు సావిత్రి గౌరీ వ్రతాన్ని కూడా ఆచరిస్తారు. ఉత్కల దేశస్థులు పుష్య శుద్ధ పూర్ణిమ నాడు ఘృత పక్వ పుష్టికర భోజ్యాలను భుజిస్తారు.

### పుష్య బహుళ పాడ్యమి
**జనవరి 18, మంగళవారం**

పుష్య కృష్ణ (బహుళ) పాడ్యమి తిథినాడు విద్యా వ్యాప్తి వ్రతం చేస్తారని చతుర్వర్గ చింతామణి అనే వ్రత గ్రంథంలో ఉంది. అలాగే, ఈనాడు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీరామారావు వర్ధంతి దినం కూడా.

### పుష్య బహుళ తదియ
**జనవరి 21, శుక్రవారం**

పుష్య కృష్ణ (బహుళ) తదియ నాడు సంకష్ట హర చతుర్థి వ్రతం ఆచరిస్తారు. ఇది గణపతి సంబంధమైన పూజ. ఈనాడు గణపతి దేవాలయాల్లో విశేష పూజలు జరుగుతాయి.

### పుష్య బహుళ పంచమి
**జనవరి 23, ఆదివారం**

పుష్య కృష్ణ (బహుళ) పంచమి నాడు నాగపూజలు చేయడం ఆచారం. ఇదే రోజు ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అయిన నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి దినం.



## సంక్రాంతి.. సంప్రదాయాలు

# కన్నడలో 'ఎల్లు బిరోదు'.. గుజరాత్‌లో 'ఉత్తరాయణ్'.. తమిళనాట 'కరినాళ్'..



◈ తెలుగు రాష్ట్రాల్లోని గోదావరీ తీర ప్రాంతాల్లో కనుమ నాడు ప్రభల తీర్థం నిర్వహిస్తారు. వీటిని వీరభద్రుడికి ప్రతీకగా భావిస్తారు.

◈ మహారాష్ట్రలో సంక్రాంతిని మూడు రోజుల పాటు జరుపుకుంటారు. బంధుమిత్రులకు నువ్వుల లడ్డూలు పంచుతారు.

◈ తమిళనాడులో ఇది నాలుగు రోజుల పర్వం. అక్కడ సంక్రాంతిని పొంగల్ అని పిలుస్తారు. నాలుగో రోజున ఘనంగా పండుగ జరుపుకుంటారు. ఈ నాలుగో రోజును కరినాళ్ అంటారు. ఈ రోజు చుట్టాలను కలుసుకోవడం తప్పనిసరి. కుటుంబ సమేతంగా వన భోజనాలకు వెళ్లే సంప్రదాయం కూడా తమిళనాట ఉంది.




◈ కర్ణాటకలో పిల్లలంతా కొత్త బట్టలు ధరిస్తారు. బాలికలు ఇతర కుటుంబసభ్యుల బాలికల ఇళ్లకు వెళ్లి ప్లేట్లు మార్చిడి చేసుకోవడం ఇక్కడి సంక్రాంతి ఆనవాయితీ. ఈ సంప్రదాయానికి 'ఎల్లు బిరోదు' అని పేరు. ఎల్లు అంటే నువ్వులు. పళ్లెంలో నువ్వులు, బెల్లం, వేరుశెనగలు, ఎండుకొబ్బరి పెట్టి ఇచ్చి పుచ్చుకుంటారు. ఈ మిశ్రమాన్నే ఎల్లు బెల్లం అంటారు.

◈ అసోంలో సంక్రాంతిని భోగాలి బిహు పేరుతో నిర్వహించుకుంటారు.

◈ గుజరాత్‌లో ఉత్తరాయణ్ పేరుతో పండుగ జరుపుకుంటారు. గాలిపటాలు ఎగురవేసే పోటీలు ఇక్కడ బాగా జరుగుతాయి.

◈ ఉత్తరప్రదేశ్‌లో 'కిచెరి' పేరుతో నిర్వహించుకునే పండుగ ఆకట్టుకుంటుంది. ఉదయాన్నే తల స్నానం చేసి, కొత్త బట్టలు ధరించి నువ్వుల లడ్డూలు తింటారు.

www.telugupatrika.net



"ఎంత చదివామన్నది కాదు, ఆ చదువు మనకు ఎంత సంస్కారం నేర్పిందన్నదే ముఖ్యం."





Sunil Reddy, Realtor

# LOOKING FOR YOUR DREAM HOME?

**Please call me to understand my best value offerings to buy or sell your home.**

## About me

- Getting the best deal out of a real estate transaction, be it identifying a dream home or managing a hard-earned investment, is my passion.
- I have been successfully investing in residential & commercial properties for several years. My success in real estate investments has urged me to become a real estate agent with the only objective to benefit my clients from my experience of getting a best deal.
- I have been in the corporate services industry serving both internal and external customers for more than 25 years. I have always strived for 100% customer satisfaction by putting them in front of everything else.
- I strive to bring the same values to my real estate business. I personally guarantee that your valued trust in me will only grow stronger on closing a deal and you would have earned a lifetime friend in the real estate business.

## My Services

- ✔ Identify your dream home
- ✔ Selling your home for the best value
- ✔ Strategies to invest in income producing properties in line with your long-term goals & risk potential
- ✔ Residential leasing

AllTrust Realty

**2475 Northwinds Pkwy #200, Alpharetta, GA 30009**

**Email :sreddy@homesbysr.com**

**O: 678 671-6616 Cell : 770 299-9287**



www.telugupatrika.net



## పుష్య బహుళ అష్టమి

**జనవరి 25, మంగళవారం**

పుష్య కృష్ణ (బహుళ) అష్టమి నాడు దుర్గాపూజలు చేస్తారు. ఇక, హిందూ తిథి ప్రకారం ఈనాడు స్వామి వివేకానంద జయంతి దినం. పుష్య బహుళ అష్టమి నాడు కాలాష్టమి వ్రత దినమని ఆయా వ్రత గ్రంథాలలో ఉంది. కాలభైరవుని పూజకు, శక్తిపూజకు అనువైన దినమిది.

## పుష్య బహుళ నవమి

**జనవరి 26, బుధవారం**

పుష్య కృష్ణ (బహుళ) నవమి తిథి నాడు అన్వష్టకా శ్రాద్ధమ్ చేయాలని స్మృతి కౌస్తుభం అనే గ్రంథంలో వివరించారు. అలాగే, ఈరోజు భారత గణతంత్ర దినోత్సవం.

## పుష్య బహుళ దశమి

**జనవరి 27, గురువారం**

పుష్య కృష్ణ (బహుళ) దశమి నాడు దశహరా దేవి.. అంటే దుర్గాదేవిని పూజించాలని నియమం. దశమి తిథి అమ్మవారి పూజకు ఉద్దిష్టమైనది.

## పుష్య బహుళ ఏకాదశి

**జనవరి 28, శుక్రవారం**

పుష్య కృష్ణ (బహుళ) ఏకాదశిని షట్ తిలైకాదశి (షట్ + తిల + ఏకాదశి) అనే పేరుతో 'ఆమాదేర్ జ్యోతిషీ' అనే గ్రంథంలో పేర్కొన్నారు. చతుర్వర్గ చింతామణి అనే మరో వ్రత గ్రంథంలో ఈనాడు తిలదాహీ వ్రతం చేస్తారని రాశారు.

షట్ తిలైకాదశి అంటే.. ఆరు విధాలుగా తిలలను ఉపయోగించే ఏకాదశి.

1. స్నానం చేసే నీటిలో నువ్వులను వేయాలి. 2. నువ్వులను నూరి ఆ ముద్దను శరీరమంతా రాసుకోవాలి. 3. ఆరు నువ్వుల గింజలను తినాలి. 4. తాగే నీటిలో కొద్దిగా నువ్వులను వేసుకోవాలి. 5. గురుజనులకు తిలలు దానం చేయాలి. 6. తిల తర్పణం విడువడం ద్వారా దేవతలకు నువ్వులు సమర్పించినట్లవుతుంది. నువ్వులను పై ఆరు విధాలుగా ఉపయోగించాలనే ఆచారం వల్ల దీనికి షట్ (ఆరు) తిలైకాదశి అని పేరు.



**జనవరి 30:** జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి దినం.



## పౌష్యలక్ష్మీ వైభవం



'పచ్చపూల జనుపచేలకు ముత్యాలసరులు గూర్చి, మిరప పండ్లకు కుంకుమ మెరుపుతార్చి, బంతిపూల మొగము లల్లంతవిచ్చు మన గృహముల ధాన్యసంపదలు నిల్చి సరాసులైన పుష్య మాసము వచ్చె' అంటూ పౌష్యలక్ష్మి వైభవం కళ్లకు కట్టించారు కవులు.

'రండి మా ఇంటికి పేరంటమునకు బమ్మలెత్తును మా పిల్లయమ్మలారా ముద్ద చేయాలి... పూవులు ముడిచినట్టి పరమ కల్యాణి మా తల్లి పౌష్యలక్ష్మి' అంటారు పింగళి- కాటూరి కవులు.

'కుంకుమంబులు చల్లి, గొబ్బిముద్దలు పెట్టి పగడాల సొగసునే పరిహరింప పక్షి వాలిన భంగి పసుపు ముగ్గులు దీర్చ పుష్య రాగంబులు పొలుపు మీర సరస సల్లాపములు సేయుసమయమందు పుట్టినింటికి వచ్చెను పౌష్యలక్ష్మి' అని వర్ణిస్తారు **తుమ్మల సీతారామమూర్తి.**

మార్గశిరంలో ప్రవేశించిన ధనుర్మాసం పుష్యంలోనూ కొంత భాగం ఉంటుంది. గోపికలు చేసిన కాత్యాయనీ వ్రతాన్ని కన్యలు ఆచరిస్తే మంచి భర్త లభిస్తాడనే నమ్మకంతో గొబ్బెమ్మలు చేయడం ఒక సంప్రదాయం. ఈ మాసంలో ప్రతి ఇంటా ముగ్గుల మీద గొబ్బెమ్మలు కనిపిస్తాయి. ఈ సమయంలో పెట్టే ముగ్గులు ఖగోళ స్థితికి ప్రతీకగా పూర్వులు భావించారు. పుష్య మాసంలో వచ్చే పెద్ద పండుగ సంక్రాంతి. సూర్యుడు ధనూరాశి నుంచి మకరరాశిలో ప్రవేశించడమే సంక్రమణం. ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశిస్తుంది.

◈ ఈ మాసంలో శుక్లపక్ష విదియనాడు ఆరోగ్య వ్రతం చేస్తారు. దీనికి ఆరోగ్య విదియ అని పేరు.

◈ శుక్ల పక్ష షష్ఠి కుమార షష్ఠి. కుమారస్వామిని ఇలవేల్పుగా కొలిచే కొన్ని ప్రాంతాలవారు ఆయనను ఈనాడు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు.

◈ శుక్ల అష్టమినాడు సంజ్ఞిక అనే శ్రాద్ధం చేస్తే పితృ దేవతల అనుగ్రహం కలుగుతుందని నమ్మకం.

◈ శుక్ల దశమి శాంబరీ (రతీదేవి) దశమి. శివపార్వతులను కలిపే ప్రయత్నంలో శివుని ఆగ్రహానికి గురై భస్మమయ్యాడు మన్మథుడు. అప్పుడు రతీదేవి తన కోసం కాకపోయినా, సృష్టి గమనం సక్రమంగా సాగడం కోసమైనా మన్మథుడిని బతికించాలని కోరి.. సఫలత సాధించింది. లోకోపకారం కోసం ఎంతగానో మథనపడి భర్తను బతికించుకున్నందుకు కృతజ్ఞతగా ఈ వ్రతం చేసి రతీదేవిని పూజిస్తారు.

◈ శుక్ల ఏకాదశి పుత్రదా ఏకాదశి, దీనికి నందైకాదశి అని పేరు. సంతానం లేనివారు ఈ రోజు లక్ష్మీనారాయణుల్ని పూజిస్తే సంతానం కలుగుతుందని నమ్ముతారు.

www.telugupatrika.net



నీ వల్ల ఒకరు కన్నీరు కారిస్తే అది పాపం నీ కోసం ఒకరు కన్నీరు కారిస్తే అది ప్రేమ.

KELLERWILLIAMS.
BUCKHEAD










**Surya Namburi**
Surya Namburi at KW Buckhead

Atlanta, GA 30305

Mobile: (661) 753-1620
Office: (101) 601-3800

Suryanamburi@kw.com





www.telugupatrika.net




www.telugupatrika.net

# RAJULA'S KITCHEN ATLANTA (INSIDE INDIACO STORE)

## 11720 MEDLOCK BRIDGE RD SUITE- 545, JOHNS CREEK, GA 30097

WWW.RKUSA.COM | (470) 275-3122 | SUPPORT@RKUSA.COM






100% VEGETARIAN FOOD

Vegan OPTIONS AVAILABLE

**STREET STYLE CHAATS, FRESH JUICES, INDIAN SWEETS, SNACKS, AND MUCH MORE . SCAN THE CODE TO CHECKOUT OUR MENU NOW!**

DAILY FRESH!

SPECIAL OFFER!

**$0.99**
PER PACK
(5PCS/PACK)
LIMIT 2 PACKS




FAMILY SIZE
10 PIECES ROTI PACKS
AVAILABLE TOO!

## THE HOME OF $0.99 ROTIS!

This offer is available until Mar 05, 2022 or while supplies last. We are not responsible for any typographical errors. We reserve the right to refuse service to any one or change terms of this offer without giving prior notice to anyone.

MANGO LASSI




FRESHLY SQUEEZED SUGARCANE JUICE

WE MAKE FRESH EGG FREE PAVS TOO!




RAJULA'S KITCHEN FRESH IDLI/DOSA BATTER (4 LBS & 8LBS)
COMING SOON!

FRESH PICKLES & SWEETS AVAILABLE TOO!



FIND US ON: FACEBOOK.COM/RAJULASKITCHEN

www.telugupatrika.net




# అంతరంగ శుద్ధి 'కొత్త' శుభాలకు నాంది

www.telugupatrika.net

## హ్యాపీ న్యూ ఇయర్..

క్యాలెండర్ మారుతోంది.. మరి మన
క్యారెక్టర్ మారుతోందా?
గతేడాది మాటలు.. గతేడాది రాతలే..
వచ్చే ఏడాదీ కూడానా?
క్రితం సంవత్సరం తీసుకున్న నిర్ణయాలు..
చేసిన ఆలోచనలు..
నచ్చిన/నచ్చని అభిప్రాయాలు.. కొత్త
సంవత్సరంలోనూ అవేనా?
వెనక్కి తిరిగి చూసుకుంటే..
ఏమనిపిస్తోంది?
కొత్త నిర్ణయాలు తీసుకోవాలని.. కొత్త
ఆలోచనలు చేయాలని.. కొత్త లక్ష్యాలు
నిర్ధేశించుకోవాలని అనిపించడం లేదా?
ఎందుకంటే కాలం మన ఆలోచనల కంటే
వేగంగా మారిపోతోంది.
కాలానుగుణంగా చోటుచేసుకుంటున్న
మార్పుల్ని ఒడిసిపట్టుకోలేకపోతే
వెనుకబడిపోతాం.
కొత్త సంవత్సరం గుమ్మంలో
నిల్చున్నామంటే.. 'గతేడాది'ని
సమీక్షించుకోవాల్సిన టైమొచ్చిందని అర్థం.
మరి, ఈ ఆంగ్ల నూతన సంవత్సర వేళ
మన అంతరంగం ఎలా కొత్తదనాన్ని
సంతరించుకోవాలి?

కొత్తగా, వినూత్నంగా ఉండటానికి ఏం
చేయాలి?
మనం ఏర్పర్చుకోవాల్సిన లక్ష్యాలు,
నిర్దేశించుకోవాల్సిన గమ్యాలు ఎలా
ఉండాలి?
ఒకసారి సమీక్షించుకుందాం.
ఇంట్లో ఉన్న చీకటిని పోగొట్టడానికి
దీపాన్ని వెలిగిస్తాం.
అలాగే, జీవితంలో ఉన్న సమస్యల నుంచి
బయటపడటానికి కృషి చేయాలి.
మనలో ఉన్న అజ్ఞానమనే చీకటిని
ప్రయత్నపూర్వకంగా మనమే దూరం
చేసుకోవాలి.
కష్టాలకు కంగారు పడకుండా
ధైర్యజ్యోతులను నింపుకుని వాటికి స్వస్తి
పలకాలి.
ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినట్టే
మన జీవితాన్ని మనం చక్కదిద్దుకుంటూ
సాటి మనిషి కష్టంలో ఒక ఓదార్పుగా,
దారి చూపే వెలుగుగా నిలుస్తూ జీవితానికి
సార్థకతను చేకూర్చుకోవాలి.
మనలో ఉన్న దోషాలూ, బలహీనతలపై,
భగవద్భక్తితో, సంపూర్ణ ప్రయత్నంతో
విజయాన్ని సాధించి వ్యక్తిత్వ పరిపక్వతను
పొందాలి.
అందుకు తగిన సమయమిదే.





సోమరితనాన్ని మించిన సన్నిహిత శత్రువు మరొకటి లేదు.




# కొత్తగా ఏం చేద్దాం?

జీవితం చాలా చిన్నది.
కానీ, జీవిత కార్యం చాలా పెద్దది.
అందుకే ఎప్పటి పనిని అప్పుడే పూర్తి చేయాలని పెద్దలు చెబుతారు.
పనులు వాయిదా వేయడం బద్ధకానికి, పిరికితనానికి ప్రతీక.
పోయిన ధనం, క్షీణించిన ఆరోగ్యం, మరిచిపోయిన విద్య, పరహస్తగతమైన సామ్రాజ్యం.. ఇవన్నీ మళ్లీ కృషి చేస్తే తిరిగి పొందగలమేమో కానీ, గడిచిన కాలంలోని లిప్తపాటును కూడా తిరిగి ఒడిసిపట్టలేం.
మనిషికి కాలం గడవడం లేదన్నా, తగినంత సమయం దొరకటం లేదన్నా అది పూర్తిగా అతని లోపమే తప్ప మరొకటి కాదు.
కావ్య శాస్త్రాలు అధ్యయం చేస్తూ, ఆధ్యాత్మిక రహస్యాలను అవగతం చేసుకుంటూ సజ్జనులు కాలం గడుపుతుంటారు.
దుర్వ్యసనాలు, నిద్ర, కలహాలతో దుర్జనులు కాలాన్ని వ్యర్థం చేస్తారని భర్తృహరి తన సుభాషితాల్లో చెబుతాడు.
ఈ లోకంలో తన-పర భేదాలు లేనిదీ, భేషజాలు లేనిదీ, అందరికీ సమానావకాశాలిచ్చేదీ ఏదైనా ఉందంటే అది కాలమే.
కాలమే అన్నిటికీ కర్త.
దానికి బీద, ధనిక తేడాల్లేవు.
రాజు - బంటు పట్టింపు లేదు.
లోకంలోని ప్రతీ ప్రాణీ కాలానుగుణంగా నడవాల్సిందే..
నడుచుకోవాల్సిందే..
అండపిండ బ్రహ్మాండమంతా కాలమనే బిందువులోనే ఉంది.
అందులో భాగమైన మనమంతా ఆ గమనంలో జరిగే పరిణామాలను అనుభవించక తప్పదు.
మంచి జరిగితే.. 'నా టైమ్ నడుస్తోంది' అనీ, అనుకోనిది జరిగితే 'బ్యాడ్ టైమ్ వచ్చింది' అనీ, ఏం చేసినా కలిసి రాకపోతే, 'కాలం కలిసి రావట్లేదు' అనీ..
ఇలా మనకు ఎదురయ్యే వివిధ అనుభవాల సందర్భంలో మనం కాలాన్ని



నిందిస్తుంటాం, అభినందిస్తుంటాం.
కానీ, ఇదంతా అవగాహన, అనుభవరాహిత్యమే.
అసలు నిజమేంటంటే.. కాలం ఎప్పటికీ మారదు.
అదెప్పుడూ ఒకే విధంగా ఉంటుంది.
కాలగమనంలో ఏది జరగాలని ఉందో అది జరిగి తీరుతుంది.
ఇప్పుడున్నది ఎప్పటికీ ఉంటుందనుకోవడం, ఇప్పుడున్న స్థాయి, స్థితి శాశ్వతం అనుకోవడం అజ్ఞానం.
అందుకే మన చేతుల్లో

## అత్యున్నత లక్షణం.. క్షమాగుణం

కురుక్షేత్ర సంగ్రామం ముగిసింది. కౌరవుల పరాజయాన్ని తట్టుకోలేని అశ్వత్థామ.. పసివాళ్లు అని కూడా చూడకుండా నిద్రలో ఉన్న పాండవ పుత్రుల (ఉప పాండవులు)ను హతమార్చాడు. దాంతో అర్జునుడికి పట్టరానంత ఆగ్రహం వచ్చింది. పుత్రశోకంతో పరితపిస్తోన్న ద్రౌపదిని ఓదారుస్తూ.. అశ్వత్థామను హతమారుస్తానని భీకర ప్రతిజ్ఞ చేశాడు. అన్న మాట ప్రకారం బ్రహ్మాస్త్రంతో అతడి కాళ్లూ చేతులూ కట్టేసి ద్రౌపది ఎదుట పడేశాడు. అతడి తల నరికేందుకు భీమార్జునులు సిద్ధమయ్యారు. అప్పుడు ద్రౌపది అశ్వత్థామ వద్దకు వెళ్లి, 'నా బిడ్డలు ఉద్రేకం పట్టలేక ఆయుధాలతో ఎదురు నిలవలేదు. నీకు ఎలాంటి అపకారం చేయలేదు. అలాంటి మంచివాళ్లను, యుద్ధం చేయగల సామర్థ్యం అంతగా లేని వాళ్లను, అర్ధరాత్రి ఆదమరిచి నిద్రిస్తున్న వారిని చంపడానికి నీకు చేతులెలా వచ్చాయయ్యా?' అంది బాధతో. అంతే.. ఆ మాటలకు ద్రోణుడి కుమారుడైన అశ్వత్థామ నవనాడులూ కుంగిపోయాయి. పశ్చాత్తాపంతో తల వాలిపోయింది. అశ్వత్థామను చంపొద్దంటూ ద్రౌపది భీమార్జునులను వారించింది.
'ఇతడిని చంపితే ఇక్కడ నేను ఏడుస్తున్నట్టే అక్కడ అతడి తల్లీ పుత్రశోకంతో రోదిస్తుంది. ఇప్పటికే తన ఏకైక కుమారుడి కాళ్లూ చేతులూ కట్టి ఈడ్చుకొచ్చారన్న సంగతి తెలిసి, ఆమె ఎంతగా తల్లడిల్లిపోతుందో కదా! ఆ తల్లి కూడా నాలాగా గర్భశోకం అనుభవించడం భరించలేను. వదిలేయండి' అంటూ అశ్వత్థామకు ద్రౌపది క్షమాభిక్ష పెట్టింది. ప్రాణం తీసేంత పాపం చేసినా మన్నించి, మానవీయతను చాటుకుంది. ఎదుటి వారు చిన్న తప్పు చేసినా కక్షగట్టి కత్తులు నూరే, ప్రతీకారంతో పగలు కక్కే మనం అలవర్చుకోవాల్సిన అత్యుత్తమ లక్షణం- క్షమాగుణం.

www.telugupatrika.net

# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net









చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా... అన్నారు మన పెద్దలు. మన 'తెలుగు'కు మనమే వెలుగుబాట కావాలి. మన సంస్కృతీ సంప్రదాయాలకు మనమే ప్రతీకగా నిలవాలి. మన 'భాష'ను మనమే కాపాడుకోవాలి. ఈ ప్రయత్నంలో తెలుగు జిలుగులను నేల నలుచెరగులా విరజిమ్మాలనే తలంపుతో అక్షర శ్రీకారం చుట్టుకొంది 'తెలుగు పత్రిక'. ఇది మన పత్రిక... మన అచ్చతెనుగు పత్రిక. ఈ అక్షర మహాయజ్ఞంలో విదేశాల్లో ఉన్న తెలుగువారంతా భాగస్వాములు కావాలి. అందుకే...

**మీ మీ రచనలు పంపండి... మీ అభిప్రాయాలు తెలపండి.**
**మీ బంధువులకు, మిత్రులకు స్వచ్ఛమైన తెలుగులో**
**ఈ పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందజేయండి.**

మీ వ్యాపార ప్రకటనలకు తెలుగుపత్రికను వారధిగా ఎంచుకోండి. తెలుగు కీర్తికి ప్రతీకగా నిలిచే తెలుగు పత్రికను ఆశీర్వదించండి. అక్కున చేర్చుకోండి. ఆదరించండి.

**For more details please contact:**
vidyagraphicsusa@gmail.com,
www.telugupatrika.net

## Our Address:

**Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041,
USA

www.telugupatrika.net

CONNECTING THE COMMUNITY
# BRIDGE
INTERNATIONAL ENGLISH MONTHLY

**Beloved Readers,**

**We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!**

**"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.**

**From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.**

**Below is the schedule**

| Bridge Magazine | Telugu Patrika |
|---|---|
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |

**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:** **Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA













www.telugupatrika.net




# కొత్తగా ఏం చేద్దాం?

ఉన్నదేంటంటే– కాల మహిమను అర్థం చేసుకుని దానికి అనుగుణంగా జీవితాలను మలుచుకోవడమే.
జీవితంలో ప్రతి క్షణమూ అనివార్యమే.
ఆ క్షణాన్ని వివేచనలోకి, విచక్షణలోకి అనువదించుకోగలిగే సామర్థ్యం సంపాదించుకోవాలి.
అందుకు మహాత్ముల అనుభవాల్ని, ఆశయ ధర్మాలను క్షుణ్ణంగా అవగతం చేసుకోవాలి.
సమాజాన్ని చదవాలి.
కేవలం ద్రౌపది నవ్విందనే అవమాన ఆగ్రహావేశాలకు గురైన దుర్యోధనుడు ఏ క్షణంలో పగ, ప్రతీకార జ్వాలలతో మనసును దగ్ధం చేసుకున్నాడో ఆ క్షణం అతడి మరణానికి బీజం పడింది.
కాలం ఎంత గొప్పదంటే ఏమని చెప్పగలం?
దాని ముందు ఎవరైనా తలవంచాల్సిందే.
ధర్మరాజంతటి మహాత్ముడు రాజు కాగా, ఇంద్రుడి కుమారుడైన అర్జునుడు తన చేతిలో శత్రు సంహారకమైన గాండీవాన్ని ధరించి ఉన్నాడు.
అందరినీ రక్షించే శ్రీకృష్ణుడే వీరి పక్షాన రథసారథిగా ఉండగా, భయంకరమైన గదను ఆయుధంగా ధరించిన భీముడు ధర్మరాజుకి తోడుగా ఉన్నాడు.
అయినా పాండవులకు వరుసపెట్టి కష్టాలు కలగడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.
కాలమహిమ కాకపోతే ఇలా జరుగుతుందా?
కాలాన్ని ఎదుర్కోవడమనే పురుష ప్రయత్నాన్ని భగవంతుడే నిర్దేశించాడు.
మన మనసుకైన గాయాలు కానీ, తనువుకైన గాయాలు కానీ మానిపోయేలా చేసే శక్తి ఒక్క కాలానికే ఉంది.
అందుకే కాలమంటి ఆత్మీయబంధువు వేరెవరూ లేరంటారు.
సూర్యుడు ఉదయాస్తమయాల్లో తన అరుణిమను వదలడు.
అలాగే సంపదలు ఉన్నా, ఆపదలు సంభవించినా ధీరోదాత్తులు చలించరు.
'పాదరసం'లాంటి కాలాన్ని పట్టుకుని తన విజయానికి అనువుగా మలుచుకోవడంలోనే ఉంది మనిషి తెలివి.
విషయభోగాల్లో ఉండే వాడికి కాలమహిమ తెలియదు.
జీవితం విలువ అంతకన్నా తెలియదు.
అది కాలవశుడైన వాడి అసమర్థత.
కాలాన్ని మన వశంలో ఉంచుకుని, సమయజ్ఞతను ఆరాధించగలిగితే ప్రతి పనిలో సాఫల్యమే సిద్ధిస్తుంది.
కాలం నేరుగా కంటికి కనిపించదు.
తన ప్రభావాన్ని ప్రకటించదు.
కాలం ప్రకృతి ద్వారా తన ప్రభావాన్ని మనిషి మీద చూపిస్తుంది.
అంటే కాలానికి ప్రకృతి ఒక ఆయుధంగా పనిచేస్తుంది.
కాలపురుషుడి ఆదేశం ప్రకారం ప్రకృతి విపరీత సందర్భాలను సృష్టించి మనిషి ఇక్కట్లకు గురిచేస్తుంది.
కాబట్టి ప్రకృతిని మనిషి జాగ్రత్తగా పరిరక్షించుకోవాలి.
ప్రకృతి నియమాలకు అనుగుణంగా నడుచుకోవాలి.
ప్రకృతిని ఆశ్రయించాలి కానీ ఆక్రమించాలని భావించకూడదు.
జీవితంలో ఈ రోజు గడిచి తెల్లారిన ప్రతిరోజూ మనకు దేవుడిచ్చిన బహుమతే.

www.telugupatrika.net

## కాలయాపన తగదు..



**కొత్త సంవత్సరంలో మనం మళ్లీ కొత్తగా నేర్చుకోవాల్సిన పాఠం– సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం ఎలా?.**

ఒకసారి బుద్ధుడు కోశాంబి నగరంలో ఉన్న ఆశ్రమంలో గడిపేందుకు వచ్చాడు. కానీ అక్కడి భిక్షువుల మధ్య తరచూ కాలాన్ని వృథా చేసే వివాదాస్పదమైన సైద్ధాంతిక చర్చలు జరుగుతున్నాయి. అది చూసి ఆయన బాధపడి ఎవరికీ చెప్పకుండా ఒక రాత్రి వేళ రక్షిత వనానికి వెళ్లిపోయాడు. ఆ వర్షాకాలమంతా తపస్సు చేశాడు. బుద్ధుడు కనిపించకపోవడానికి కారణం భిక్షువులు చేసే వ్యర్థ చర్చలే కారణమని ఆనందుడు అనే శిష్యుడు గ్రహించాడు. వర్ష రుతువు అయిపోగానే ఆయన జేతవనానికి వెళ్లాడని తెలుసుకున్నాడు. చర్చలతో కాలయాపన చేసిన భిక్షువులను తీసుకుని ఆనందుడు జేతవనంలోని బుద్ధుడి వద్దకు వెళ్లాడు. వారంతా తమ తప్పును ఒప్పుకుని ఇకపైన వ్యర్థ ప్రసంగాలతో కాలయాపన చేయబోమని ప్రతిజ్ఞ చేశారు.
అప్పుడు బుద్ధుడు– 'ముఖ్యమైన విషయాల మీద మనసు లగ్నం చేయాలి. ఉదాహరణకు కుటుంబపోషణ అత్యవసరం. అందుకోసం యజమాని ఉద్యోగం చేయాలి. దృష్టి, ధ్యాస అంతా ఆ పని మీదనే ఉండాలి. లేదంటే చేసే పనిలో తప్పులు దొర్లుతాయి. లోపాలు చోటుచేసుకుంటాయి. జీవితంలో నిర్దేశించుకున్న గమ్యాలూ అంతే. ఏం చేయాలో, ఎలా చేయాలో నిర్దేశించుకోనట్టయితే చేసిన పనినే మళ్లీ మళ్లీ చేయాల్సి వస్తుంది. మనకున్న అతి తక్కువ సమయాన్ని వీలైనంత నాణ్యంగా వెచ్చించాలి. లేదంటే అనేక జన్మలు తప్పవు. లక్ష్యాన్ని గమ్యపు గంటలపై కేంద్రీకరిస్తే జన్మరాహిత్యం సులభంగా పొందవచ్చు' అని వారికి బోధించాడు.


వందల పనులను వందసార్లు చేస్తే రాదు విజయం. ఒకే పనిని వంద రకాలుగా ప్రయత్నిస్తే వచ్చేదే విజయం.




# కొత్తగా ఏం చేద్దాం?

ఈ దేవుడిచ్చిన కానుకను మనం ఎలా వేడుక చేసుకుంటున్నామనే దానిని బట్టే మన జీవనంలోని నాణ్యత ఆధారపడి ఉంటుంది.
ప్రకృతిని ప్రేమిస్తూ.. భక్తిలో మునిగితేలుతూ.. ఒకడున్నాడని నిశ్చింతగా ఉండగలిగే హృదయ భావనే మనల్ని మన గమ్యాలకు ప్రశాంతంగా చేరుస్తుంది.
ఈ ప్రయాణంలో ఎదురయ్యే కుదుపులను ప్రమాదమనుకుంటే గమ్యం చేరకుండా అక్కడే ఆగిపోతాం.
కంటికి కునుకు దూరమవుతుంది.
తనువుకు ఆలోచనలు భారమవుతాయి.
జీవితంలో మనం సాగించేది ప్రయాణం ఒక గమ్యం వరకు మాత్రమే కాదు.. అది నిరవధిక ప్రయాణం..
మనశ్శక్తికి తోడు విశ్వశక్తిని విశ్వసిస్తే.. ఆ ఆత్మవిశ్వాసమే చుక్కానిలా మారి మన ప్రయాణానికి దారి చూపుతుంది.
రవీంద్రనాథ్ టాగోర్ 'గీతాంజలి' ద్వారా మనకు అందించిన విశ్వ ప్రార్థన మనిషిని, మనసును మేల్కొలుపుతుంది.
ఇది కేవలం ప్రార్థన గీతం కాదు. ప్రతి మనిషి హృదయాంతరంగం.

**"ఓ ప్రభూ! నీకిదే నా ప్రార్థన.
ఛేదించు నా హృదయ సంకుచితత్వాన్ని.
ప్రసాదించు బలాన్ని, విశాలత్వాన్ని.
విడిపించు అంధవిశ్వాసాల చెర నుంచి.
సుఖదు:ఖాలను తేలిగ్గా తీసుకునే శక్తినివ్వు.
సాటి మనుషుల సేవలో జీవితాన్ని సార్థకం చేసుకోనివ్వు.
దీనులకు దూరంగా జరగనివ్వకు.
ధూర్తుల ఎదుట మోకరిల్లనివ్వకు.
ప్రేమతో నీ సంకల్పం ముందు నా సమస్తం ధారపోయనివ్వు".**

స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అనేవి కేవలం పరిమిత అర్థానికి పరిమితమైన పదాలు కావు.
అవి అంతరంగ ప్రధానమైన ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం, పవిత్రత, పరిపూర్ణతలతో కూడిన ఉన్నతమైన లక్ష్యాలు.
ఇవి స్వర్గ సమానమైన భావాలు.
ఇవి స్వేచ్ఛాలోకపు భావనలు.
ఈ స్వర్గంలోకి, స్వేచ్ఛలోకి ఎప్పుడైతే మనం ప్రవేశిస్తామో అప్పుడే శాశ్వతమైన శాంతి, సాంత్వన లభిస్తాయి.
అందుకే రవీంద్రుడు ఆ భగవానుడికి ఇలా వేడుకున్నారు.

**"ఎక్కడ మనసు నిర్భయంగా ఉంటుందో, ఎక్కడ మనుషులు తల ఎత్తుకుని తిరుగుతారో, ఎక్కడ జ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో.. ఆ స్వేచ్ఛా స్వర్గంలోకి తండ్రీ.. మమ్మల్ని మేల్కొలుపు".**

దేవుడు మనకు కష్టాలను, బాధలను ఇచ్చాడంటే ఆయనకు మనపై ప్రేమ, ఆదరణ లేవని కాదు.
అవి కూడా మనకు దేవుడిచ్చిన ప్రసాదాలే.
కష్టాలను, బాధలను ఛేదించుకుని, అధిగమించి, సాధించుకుని నిలబడటం ద్వారా మనిషిని తన దరికి చేర్చుకోవడానికి దేవుడు ఇచ్చిన అవకాశమే- సమస్యలు.
మన వ్యక్తిగత జీవితాన్ని అన్ని విధాలుగా దిగజార్చే అతి పెద్ద జాడ్యం- సంకుచితత్వం.
తోటి వారిని, వారి భావాలను, అభిప్రాయాలను అంగీకరించలేని, ఆమోదించలేని అల్పత్వం.
'అన్నీ నాకే ఇవ్వాలి.. అన్నీ నాకే కావాలి'

## మంచి స్నేహాలు ఎంచుకుందాం..



**కొత్త సంవత్సరంలో కొత్త స్నేహాలు కుదుర్చుకుందాం. కొత్త విషయాలు నేర్చుకుందాం.**
మన పురాణాల్లో కృష్ణుడు - కుచేలుడు, కర్ణుడు - దుర్యోధనుడు, రాముడు - సుగ్రీవుడు.. ఇలా ఆదర్శ స్నేహితుల కథలెన్నో ఉన్నాయి.
కృష్ణ, కుచేలుల మైత్రి తలమానికం.
అశోకవనంలో ఉన్న సీతకు కాపలాగా ఉన్న త్రిజట.. సీతకు ఎన్నో విధాల ధైర్యం చెప్పి, ఎంతో ఊరడించి స్నేహానికి ప్రతీకగా నిలిచింది.
దశరథునితో మైత్రి వల్లనే జటాయువు సీతామాత రక్షణ కోసం రావణుడితో ప్రాణాలొడ్డి పోరాడింది.
కర్ణ దుర్యోధనుల మైత్రి కొంత వరకే ఆదర్శం.
స్నేహధర్మానికి కట్టుబడిన నిబద్ధత కర్ణుడిదైతే, కర్ణుడి అండతో అర్జునుడిని ఎదుర్కోవాలనే స్వార్థం దుర్యోధనుడిది.
'మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథంచన'
మిత్రభావంతో తన వద్దకు వచ్చిన వారెవరినీ ఎట్టి పరిస్థితుల్లోనూ వదలనన్నాడు శ్రీరాముడు.
**'ధనత్యాగ సుఖత్యాగో దేహత్యాగో పి వా పున'** అన్నాడు వాల్మీకి మహర్షి
నిజమైన స్నేహం కోసం ధనం, శరీర సుఖాలు, చివరకు దేహాన్ని కూడా త్యాగం చేయాలే కానీ స్నేహాన్ని మాత్రం విడవకూడదని పై శ్లోకార్థం.
'భార్యాభర్తలమైన మనం ఇకపై స్నేహ భావాన్ని విడవకుండా జీవిద్దా'మని మన పెళ్లి మంత్రాల్లో ఉంది.
ఇది తెలుసుకుంటే కాపురాలు స్నేహ గోపురాలు అవుతాయి.
పురాణాలు, ఇతిహాసాలు, ఉపనిషత్తులు అన్నీ స్నేహం విలువను చాటుతూ, స్నేహబంధాన్ని పటిష్టం చేసుకోవాలని హితవు చెబుతున్నాయి.

www.telugupatrika.net



"చావడానికి సిద్ధపడి ప్రతి క్షణం హాయిగా బతుకు, ప్రతి చిన్నదానికి భయపడి ప్రతిక్షణం చస్తూ బతకకు."




# కొత్తగా ఏం చేద్దాం?

అనే ధోరణి జీవితాలను దుర్భరం చేస్తుంది. ఈ లోకంలో ఎవరికి ఏది లభించాలని ఉందో అది లభిస్తుంది.
దీనిని విశాలమైన మనసుతో ఆమోదించడం నేర్చుకోవాలి.
**"ఎక్కడ ప్రపంచం ముక్కలై, ఇరుకైన గోడల మధ్య మగ్గిపోదో.. ఎక్కడ మాటలు సత్యాంతరాళం నుంచి వెలువడుతాయో అక్కడికి నన్ను తోడ్కొని వెళ్లు ప్రభూ!"** అని విశ్వకవి భగవానుడిని వేడుకుంటారు.
నేడు మన ప్రార్థన కూడా ఇదే కావాలి. ఇదే విశ్వమత ప్రార్థన కావాలి.




రామాయణం ఆరంభంలో వాల్మీకి మహర్షి పదహారు సత్పురుష లక్షణాలను గురించి చెబుతారు.
అందులో 'ఆత్మావాన్' అనేది ఒకటి.
రాముడు ఆత్మవిదుడు అని వాల్మీకి వర్ణించారు. అది యోగి లక్షణం.
'నీకు పట్టం కడుతున్నాను' అని తండ్రి దశరథుడు అన్నప్పుడు రాముడు పొంగిపోలేదు.
మర్నాడే అరణ్యాలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తే కుంగిపోనూ లేదు.
అడవుల్లో ఎదురైన కష్టాలకు రాముడు కంటతడి పెట్టిందీ లేదు.
'ఏనాడో పాపం చేసి పుట్టాను. ఈ కోతి మూకతో వేగుతున్నాను' అని చింతించిన సందర్భాలూ లేవు.
భరతునితో, విభీషణుడితో, గుహుడితో.. అందరితో రాముడు ఒకే విధంగా వ్యవహరించాడు.
అయోధ్యలోనూ, అడవిలోనూ ఒకేలా ఉండగలిగాడు.
అదే యోగ జీవనమంటే.
అటువంటి యోగ జీవనాన్నే మనమూ సంతరించుకోగలగాలి.
అంతటి స్థిరచిత్తం, స్థితప్రజ్ఞత రావాలంటే ప్రతి మనిషి తనను తాను తెలుసుకోవాలి.
శారీరకంగా, మానసికంగా, ఆధ్యాత్మికంగా అదుపు చాలా ముఖ్యం.
జీవితాన్ని శక్తిమంతం చేసుకోవాలంటే స్థిరచిత్తం చాలా అవసరం.
శరీరాన్ని బుద్ధితో, బుద్ధిని మనసుతో, మనసును ఆత్మతో, ఆత్మను పరమాత్మతో లీనం చేయగలగాలి.
ఇలా చేయగలగడం అంత తేలికైన విషయం కాదు.
అలాంటి స్థితిని పొందాలంటే ఒక క్రమపద్ధతిలో జీవించాలి, ఆలోచించాలి.
ఈ జీవన విధానమే నాణ్యమైనది. మనం జీవితాన్ని ఎలా గడిపామన్నది లెక్కలోకి రాదు. ఎంత నాణ్యంగా గడిపామన్నదే ముఖ్యం.
శరీరం, మనసు... ఏ విషయంలోనైనా ఈ రెండూ కేంద్రీకృతమైతేనే మనం లక్ష్యాలను సాధించగలుగుతాం.
నూతన సంవత్సర వేళ అందరూ కొత్త లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని ఆశిస్తూ..
అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

## ధైర్యంగా ముందడుగు



**కొత్త సంవత్సరపు వేళ మనమంతా మరింత ధైర్యాన్ని కూడగట్టుకోవాలి.** దేవతలు సముద్ర మథనం చేస్తున్నప్పుడు ముందుగా పుట్టిన కౌస్తుభం తదితర మణిరత్నాలతో సంతోషపడలేదు. భయంకర కాలకూటాన్ని చూసి భయపడలేదు. అమృతాన్ని సాధించే దాకా తమ ప్రయత్నాన్ని మానలేదు. ధైర్యవంతులు స్థిరచిత్తంతో సంకల్పించుకున్న పని నెరవేరే వరకూ విశ్రమించరు. ఇది ధైర్యవంతుడి సంకల్ప బలం. ధైర్యంలో ఇంత బలం ఉంది కనుకనే భగవంతుడిని కోరుకునే కోరికల్లో ఇదీ ఒకటిగా చేరింది. క్షేమంగా ఉండాలంటే స్థిర సంకల్పంతో స్థైర్యంగా ఉండాలి. అదే బుద్ధిపరంగా ధైర్యాన్ని కలిగిస్తుంది. ఆ బుద్ధి అభయాన్ని పొంది విజయం అందుకునే దాకా తోడుంటుంది. ధైర్యం మనిషిని ఎంతగా ఎదగనిస్తుందో భయం అంతగా దిగజారుస్తుంది. అందుకే ధైర్యానికి ప్రధాన శత్రువు భయం అని రుషుల నుంచి నేటి మనస్తత్వ శాస్త్రవేత్తల దాకా అందరూ వివరిస్తున్నారు. సాధారణంగా భయం ఏదో ఒక కారణం వల్ల కలుగుతుంది. ఏదో జరుగుతుందన్న ఊహ వల్ల ఆందోళన తలెత్తుతుంది. రెండింటి మధ్యా కొద్దిపాటి తేడానే. కానీ, ఇవి తెచ్చే అనర్థాలు అనంతం.
అనవసర భయాందోళనలకు దూరంగా ఉంటే విజయాలన్నీ దాసోహం అంటాయి.
అలాగే, తన మీద తనకు నమ్మకం లేకపోవడమే భయానికి తొలి కారణం అంటారు మనస్తత్వ శాస్త్రవేత్తలు. తనకెవరూ లేరని, ఉన్నా సాయం చేయరనే అపోహ భీతికి మరో కారణమని చెబుతుంటారు. వీటిని జయించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితేనే విజయం.

www.telugupatrika.net




మందలో ఒకరిగా ఉండకు వందలో ఒకరిగా ఉండటానికి ప్రయత్నించు.


HOTEL MOTEL APPROVED LIGHTS
SONA LED
LIGHTING
www.sonaled.com
Sona Led Lighting
Patel Plaza
1685 Church Street,
Suite 210 Decatur,
GA 30033
404.500.5791
Jay: 770.546.7860
sonaledlighting@gmail.com
Solar
Panel
Led Lights
Efficent
Flood Lights
www.telugupatrika.net



# నిజమెరుగవా మనిషీ?

'కాలం గడిచిపోతుంది. వయసు, ఆయుష్షు కుండలోని నీరులా తరిగిపోతున్నాయి. మరి, జీవిత పరమార్థం ఏమిటో ఇంకెప్పుడు తెలుసుకుంటావు.. ఓ మనిషీ నిజం ఎప్పుడు కనుగొంటావు?' అని సూటిగా ప్రశ్నించి సంధించిన వాగ్బాణాలే ఆదిశంకరుల వారి భజగోవింద శ్లోకాలు. మచ్చుకు కొన్ని..

**సత్సంగత్వే నిస్సంగత్వం**
**నిస్సంగత్వే నిర్మోహత్వమ్॥**
**నిర్మోహత్వే నిశ్చలతత్త్వం**
**నిశ్చలతత్త్వే జీవన్ముక్తిః॥ ॥భజ గోవిందం॥**

నిన్ను నువ్వు తెలుసుకోవాలని, నిజతత్త్వమెరిగి సమతత్త్వంలో సంవిలీనం కావాలని సన్నద్ధుడవు అవుతున్న ఓ సోదరా! జీవన్ముక్తిని పొందడానికి ఏకైక తరుణోపాయం సత్సాంగత్యమే. ఎందుకంటావా? సజ్జనులతో చరిస్తూ, సత్కథలు వింటూ, సద్గ్రంథాలు పఠిస్తూ ఉంటే క్రమక్రమంగా నీ సర్వాంగాలూ సత్య స్వరూపంతో సంగమిస్తాయి. సదంగములు కలిగిన దేహపు మనోవాక్కాయ కర్మలు దివ్య చైతన్యమయమై అలరారుతాయి. అప్పుడు అసంగత్వం వెల్లివిరుస్తుంది. సంగత్వం లేనందున మోహం నశిస్తుంది. మోహం మరుగైతే సత్యమొక్కటే సాక్షాత్కరిస్తుంది. అచంచలంగా, అనంతంగా, ఏకైకంగా సత్యమే సామ్రాజ్యమేలితే ఆ మాగాణంలో పాలకులకూ, పాలితులకూ ప్రశాంతి, అనితర సాధ్య ఆత్మశాంతి. ఈ సత్యమును తెలిసి, నిన్ను నీవెరుగుము.
('సన్నిహితులంతా మనకు ప్రియమైందే చెబుతారు తప్ప హితమైనది చెప్పరు. కానీ సజ్జనులు మనల్ని సరైన మార్గంలోకి మళ్లిస్తారు. గంగ పాపాలను పోగొడుతుంది. చంద్రుడు తాపాలను పోగొడతాడు. కల్పవృక్షం దారిద్ర్యాన్ని పోగొడుతుంది. గొప్ప ఆశయాలు కలిగిన పవిత్రుడు జీవితానికి పరమార్థం చూపుతాడు' అని భావం).

**మా కురు ధనజన యౌవన గర్వం**
**హరతి నిమేషాత్-కాలఃసర్వమ్॥**
**మాయామయమిదమ్- అఖిలం హిత్వా**
**బ్రహ్మపదం త్వం ప్రవిశ విదిత్వా॥ ॥భజ గోవిందం॥**

నీ అందచందాలను, ధనము, పరివారము, యవ్వనం ఉన్నాయని తలచి గర్వించకు. జవసత్త్వాలను, అర్థాంగ బలాలను చూసి, భ్రమించి గర్వోన్మత్తుడవు కావద్దు. ఎందుకంటే, మాయావృత్తములైన ఆ రిత్తలన్నియూ కాలము కన్ను తెరిస్తే త్రుటిలో హరించిపోతాయి. ఈ సత్యమును తెలుసుకుని సత్య సాక్షాత్కారము పొందుము. ఆ సత్యావలోకనంలో నీవే ఆ బ్రహ్మవన్న సత్యమెరిగి, ఆ సత్యములో చేరిపొమ్ము. ఓ సోదరా! నీ నిజతత్త్వములో నిన్ను నువ్వు నిలువరించుకొమ్ము. నీ నిజదీప్తిలో నిరంతరము నిలిచిపొమ్ము.
('ఓడలు బండ్లవుతాయి. బండ్లు ఓడలవుతాయి. దేనిని చూసుకునీ గర్వించడానికి లేదు. క్షణంలో కాలం అన్నిటినీ తారుమారు చేస్తుంది. నడమంత్రపు సిరికి, నిలకడ లేని సొగసులకు, మిడిమిడి జ్ఞానానికి మిడిసిపడవద్దు. అన్నీ ఉన్నపుడే అందరికన్నా అణకువగా ఉండాలి. పూలమ్మినా, కట్టెలమ్మినా వ్యక్తిత్వమే మనిషికి ఆభరణం అనే విషయాన్ని గుర్తించాలి' అని భావం).

## జీవన క్రాంతి.. సంక్రాంతి

**జనవరి 14, 15, 16 - 2022**
**సంక్రాంతి పర్వదినాలు**

### సంక్రాంతికే గంగావతరణం

నిజానికి సంక్రాంతి తిథులను అనుసరించి వచ్చే పర్వం కాదు. పైగా మన పండుగలన్నీ చాంద్రమానం ప్రకారం వచ్చేవైతే.. సంక్రాంతి మాత్రం సౌరమానం ప్రకారం జరుపుకుంటాం. అందుకే తెలుగు సాహిత్యంలోనే తప్ప పురాణాల్లో సంక్రాంతి ప్రస్తావన అరుదుగానే ఉంటుంది. అలాంటి అరుదైన వాటిలో ఇదో సంక్రాంతి కథ.. సగరుడు అనే రాజుకు అరవై వేల మంది కుమారులు. వీళ్లంతా ఒకసారి కపిల ముని తపస్సును భగ్నం చేశారు. దీంతో ఆగ్రహించిన కపిల ముని.. వాళ్లందరినీ బూడిదగా మార్చేశాడు. ఆ బూడిద కుప్పల మీద గంగ ప్రవహిస్తే కానీ, వారి ఆత్మ శాంతించదని కపిల ముని శాప విమోచనం చెబుతారు. ఆకాశంలో ఉండే గంగను నేల మీదకు తీసుకురావడం ఎలా? ఈ ప్రయత్నంలో చాలామంది విఫలమయ్యారు. చివరకు సగరుడి వంశంలో పుట్టిన భగీరథుడు ఈ పని చేయగలిగాడు. ఆయన గంగమ్మను నేలకు దింపేందుకు ఘోర తపస్సు ప్రారంభించాడు. దానికి మెచ్చి గంగమ్మ నేల మీద అవతరించిందట. ఇది జరిగింది సంక్రాంతి నాడు. కాబట్టి గంగావతరణం సంక్రాంతి పుణ్యకాలంలోనే జరిగిందని అంటారు.



www.telugupatrika.net



ఓర్పుతో నిరీక్షించ గల వారికే కోరినవి సమకూరుతాయి.




www.telugupatrika.net



# ‘శ్రేష్ఠ’మైన పేర్లు



www.telugupatrika.net

ముద్దులొలికే పిల్లలకు ముద్దు ముద్దు అయిన పేర్లు పెడితే.. ఆ పేర్లతో పిలిస్తే లభించే మురిపమే వేరు. అందుకే మీ కోసం దేవతా స్తోత్రాలు, శ్లోకాలు అన్వేషించి, దైవ సంబంధమైన పేర్లను అందిస్తున్నాం. ఇవి మీ పిల్లల అందాన్ని మరింత ఇనుమడింప చేయడమే కాదు.. మీ పిల్లలకు, మీకు కూడా మరింత ‘పేరు’ తెస్తాయి. ప్రయత్నించి చూడండి..

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| మిత్ర | రాశి | రేష్మా | సవిత్ర | కాల | కృతి | తమో |
| భాను | సూర | మార్తాండ్ | అర్య | ధాత్రి | ధర్మ | అక్ష |
| ఖగ | అహస్క | మిహిర్ | భాస్వ | తేజస్ | ధ్వజ | మోక్ష |
| పూష్ణ | విభా | మిహిర | సప్త | శుక్ర | వేద | ఆది |
| హిరణ్య | విభ | తరణ | వికర్త | దీప్తాంశ్ | త్రేత | దేవ |
| మరీచ్ | విభాకర్ | తరణ్ | తపన్ | దీప్తాంశి | సర్వ | మైత్రేయి |
| మరీచ | భాస్వ | తరణి | తపన | శుచి | అరిఘ్న | మైత్రేయ్ |
| ఆదిత్య | వివస్వత్ | చిత్ర | అహర్వ | సౌర | శ్రేష్ఠ | మైత్రి |
| సవిత్ర | వివస్వతి | విభావస | క్రాంతి | వైశ్రవ్ | శ్రేష్ఠ్ | సూక్ష్మ |
| సవిత్ర్ | అశ్వ | విభావస్ | కాంతి | వైద్యుత్ | విశాల్ | అష్ట |
| అర్క | అశ్వని | త్విషా | భగ | వైద్యుతి | ధారణ్ | శత |
| రథ్ | రష్మ | హంస | అజాయ్ | తేజ | ధారణ | త్రివిష్ట |
| ఇంద్ర | రష్మి | సహస్ర | అజయ | కృత | ధారణి | విశా/విషా |



సమస్యలు వచ్చినప్పుడు భయపడి పారిపోతే... పరిష్కారం మరింత దూరమవుతుంది.

# MARUTHI foods

Since 2008

Now we are in

# CUMMING

Fresh
Telugu Curries &
Pickles available

## South Indian Sweets & Snacks



www.telugupatrika.net

Serving Atlanta Since 2008

Andhra Style Sweets & Snacks

We cater for all Occasions!

**Dosa, Idli Batter also available**

1790 Peachtree Parkway, Suite 212, Cumming, GA 30041

www.maruthifoods.com,

To place an order: (404)-578-7500, 770-232-0121

Monday Closed

Tues-Sunday : 10.00am - 3.00pm, 5.00pm - 9.00pm



# శీతాకాలం.. పిల్లలు 'జ్వర'భద్రం

**సహజంగానే చిన్నపిల్లల్లో రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. తరచూ జలుబు, జ్వరం వంటి అనారోగ్యాలకు గురవుతుంటారు. ఇక శీతాకాలంలో అయితే ఈ సమస్యలు మరీ ఎక్కువ. కాబట్టి శీతాకాలంలో పిల్లల విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. మరి, శీతాకాలంలో పిల్లల పట్ల ఎలాంటి సంరక్షణ చర్యలు తీసుకోవాలంటే..**

www.telugupatrika.net



### అరికాళ్లపై ఆవాల నూనెతో మసాజ్

అరికాళ్లపై ఆవాల నూనెతో మసాజ్ చేయడం వలన మంచి ఫలితాలు ఉంటాయి. గోరువెచ్చని ఆవాల నూనెతో పిల్లల అరికాళ్లకు క్రమం తప్పకుండా మర్దన చేస్తూ ఉంటే అది వారి శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. శరీరం వేడెక్కి శీతాకాలంలో వీచే చల్లని గాలుల నుంచి రక్షణ కల్పిస్తుంది.

### మస్టర్డ్ ఆయిల్‌తో మసాజ్

మస్టర్డ్ ఆయిల్ యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటుంది. ఈ నూనెతో అరికాళ్లకు మసాజ్ చేయడం వలన పిల్లలు చాలా రిలాక్స్‌డ్‌గా ఉంటారు. ఈ కారణంగా వారి శరీరం లోపలి నుంచి వెచ్చగా ఉంటుంది. ఫలితంగా చలి నుంచి వారిని రక్షించవచ్చు.

### అరికాళ్లపై మసాజ్‌తో ఉదర సమస్యలకు చెక్

అరికాళ్లపై అనేక ఆక్యుప్రెషర్ పాయింట్లు ఉంటాయి. చేతులతో అరికాళ్లను రుద్దడం వల్ల శరీరంలోని అన్ని భాగాలపై ప్రభావం పడుతుంది. వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. అరికాళ్లపై మృదువుగా మసాజ్ చేయడం అనే ప్రక్రియ జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. పిల్లల అరికాళ్లకు తరచూ మసాజ్ చేయడం వల్ల పిల్లలకు ఎక్కువగా వచ్చే కడుపునొప్పి, గ్యాస్, వాంతులు వంటి అనారోగ్యాలు దరిచేరవని అనేక వైద్య, ఆరోగ్య అధ్యయనాలు చెబుతున్నాయి.

### పక్క తడపకూడదంటే..

పిల్లలు నిద్రలో ఎక్కువగా పక్క తడుపుతుంటారు. వర్షాకాలం, శీతాకాలంలో వారిలో ఈ సమస్య మరీ ఎక్కువగా ఉంటుంది. అటువంటప్పుడు రాత్రి వారు పడుకునే ముందు పిల్లల అరికాళ్లకు మసాజ్ చేసి నిద్రపుచ్చితే వారి శరీరంలో వేడి ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితిలో పిల్లలు పక్క తడపకుండా ఉంటారు. ఎందుకంటే శరీరంలో వేడి పుట్టడం వల్ల మూత్రం దానంతట అదే వెళ్లిపోయే సమస్య తగ్గుతుంది. పైగా పడుకునే ముందు వారి అరికాళ్లకు మర్దన చేయడం వల్ల వారు చాలా రిలాక్స్‌డ్‌గా నిద్రపోతారు కూడా.



స్వచ్ఛమైన ఆనందం మంచితనంలోనే ఉంటుంది.



## మెదడు చురుగ్గా..

అరికాళ్లకు ఆయిల్ మసాజ్ చేయడం వల్ల పిల్లల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. వైద్య, ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. పాదాలలో ఉండే కొన్ని పాయింట్లు మెదడుకు సంబంధించినవి కూడా ఉంటాయి. ఆ పాయింట్లను సున్నితంగా



మసాజ్ చేయడం వల్ల మనసు ఉత్తేజితం అవుతుంది. ఇది పిల్లల ఏకాగ్రతను పెంచడానికి కూడా దోహదం చేస్తుంది.

## మసాజ్ ఎలా చేయాలంటే..

✓ ముందుగా పిల్లల పాదాలను గోరువెచ్చని నీటితో శుభ్రంగా కడగాలి. ఆ తరువాత నూనెను కొద్దిగా వేడి చేయాలి. కొన్ని చుక్కల నూనె తీసుకుని పిల్లల అరికాళ్లపై, గోళ్లపై రాయాలి. అనంతరం ఆ నూనె అంటుకున్న రెండు చేతులను రుద్దుకోవాలి. ఆ చేతులతో పిల్లల అరికాళ్లను నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఇలా సుమారు పది నుంచి పదిహేను నిమిషాల పాటు మర్దన చేయాలి. ఇలా చేయడం వల్ల మెదడు నుంచి కాళ్ల వరకు శరీరంలోని అన్ని భాగాలు ఉత్తేజితం అవుతాయి.

## పిల్లల్లో రోగనిరోధకశక్తి పెరగాలంటే..

◇ ప్రధానంగా పిల్లలు తీసుకునే ఆహారాన్ని బట్టే వారిలో రోగనిరోధక శక్తి సమకూరుతుంది. కాబట్టి పిల్లలు మంచి ఆహారం తీసుకునేలా చూసే బాధ్యత తల్లిదండ్రులదే.

◇ కోడిగుడ్డులో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. పిల్లలకు రోజూ ఒక ఉడికించిన కోడిగుడ్డు తినిపించాలి. కండరాలు, చర్మం, గుండె ఆరోగ్యానికి గుడ్డు చాలా మంచిది. పిల్లల ఎదుగుదలలో ప్రధాన పాత్ర పోషించే విటమిన్ ఎ, బి2 (రైబోఫ్లేవిన్) కోడిగుడ్డులో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి రోజూ ఉదయాన్నే పిల్లల చేత ఒక కోడిగుడ్డు తినిపించాలి.

◇ ఆకుకూరలు, మునగకాయలు, కొత్తిమీర, పాలకూర వంటివి పిల్లలకు ఎక్కువగా పెట్టాలి. వీటిలో ఫైబర్‌తో పాటు ఐరన్, జింక్, ఇతర మినరల్స్ లభిస్తాయి.

◇ పెరుగులో ప్రోబయోటిక్స్, విటమిన్ బి12 లభిస్తాయి. ఇవి పిల్లల పొట్టలో వృద్ధి చెందే చెడు బ్యాక్టీరియాను నివారిస్తాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

◇ ఫ్రూట్స్, విజిటబుల్స్, రైతా, బూంది రైతా వంటివి పిల్లలకు ఎక్కువగా పెట్టాలి.

◇ పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. పిల్లలకు రోజూ పసుపును ఆహారంలో కలిపి ఇవ్వడం వల్ల ఆస్తమా, అలర్జీకి సంబంధించిన సమస్యలు దరిచేరకుండా ఉంటాయి. పాలల్లో పసుపు వేసి తాగించడం అలవాటు చేయాలి.

◇ బాదం, జీడిపప్పు, ఎండుద్రాక్ష, వాల్‌నట్స్, అక్రూట్స్ వంటివి ఎక్కువగా తినిపించాలి.

◇ ఏ సీజన్‌లో లభించే పండ్లను ఆ సీజన్‌లో పిల్లల చేత ఎక్కువగా తినిపించడం వల్ల పిల్లలు ఆయా కాలాలకు అనుగుణంగా ఇమ్యూనిటీని బాగా పెంచుకోగలుగుతారు.

◇ పిల్లలకు స్వీట్లు, పంచదార ఎక్కువగా ఉండే ఫ్రూట్ జ్యూస్‌లు, చాక్లెట్లు, ప్యాకేజ్డ్ స్నాక్స్‌ను ఎక్కువగా ఇవ్వకూడదు. ఇవి ఇమ్యూనిటీని తగ్గిస్తాయి.

◇ పిల్లలు రోజూ తగినంతగా నిద్రపోయేలా చూడాలి. ఉదయం కనీసం అరగంట పాటైనా ఎండలో ఆడుకునేలా ప్రోత్సహించాలి.

# జీవన క్రాంతి.. సంక్రాంతి

**జనవరి 14, 15, 16 - 2022**
**సంక్రాంతి పర్వదినాలు**




## ముగ్గులో దాగున్న ఆరోగ్య రహస్యం

సంక్రాంతి అనగానే వెంటనే గుర్తుకొచ్చేవి ముగ్గులు. ఇంటి ముందు లోగిళ్లలో పెద్ద రథం ముగ్గో, నక్షత్రం ముగ్గో, సర్వవాకిళ్లు ముగ్గో వేస్తే చాలు.. గంటసేపు ట్రెడ్‌మిల్ మీద వ్యాయామం చేసిన శ్రమకు సమానం. ముగ్గు వేయడం అంటే.. బోలెడన్ని చుక్కలు లెక్కపెట్టాలి. వాటన్నిటినీ కలుపుతూ లైన్లు వేయాలి. ఒక ఆకారాన్ని తీసుకురావాలి. ఆ క్రమంలో ఎన్నోసార్లు లేవాలి. వంగాలి. అసంఖ్యాకంగా కదలాలి. అందులోనూ జారిపోయే కొంగును సరి చేసుకుంటూ, ముందుకు పడే జడను వెనక్కి వేసుకుంటూ ముగ్గు మీద ఏకాగ్రతను సంధించాలి. ముగ్గు ఇంటికి అలంకరణే కాదు. అదొక మానసికోల్లాసం. మనసుకు, శరీరానికి ఓర్పును, నేర్పును అందించే ఫజిల్ సాల్వింగ్ వంటిది ముగ్గు. ముగ్గులు మనకో తాత్విక దృక్పథాన్ని నేర్పుతాయి.

సంక్రాంతి సందర్భంగా వేసే ముగ్గుల్లో గొబ్బెమ్మలను పెట్టడం కూడా ఆచారం. మన సంప్రదాయంలో గొబ్బెమ్మ అంటే లక్ష్మీదేవి. అంతేకాదు గొబ్బెమ్మ అంటే గోపెమ్మ (గోపిక) అనీ, గోదాదేవి అని కూడా అంటారు. అందువల్ల ధనుర్మాసం ప్రారంభమైనప్పటి నుంచి శుభసూచకంగా ఇంటి ముంగిట వేసే ముగ్గులను గొబ్బెమ్మలతో అలంకరిస్తారు. ఈ గొబ్బెమ్మలను ఆవుపేడతో తయారు చేస్తారు. అవి రోగనిరోధక శక్తి కలిగి ఉండి, రోగకారక క్రిములను ఇంటిలోకి ప్రవేశించకుండా నివారిస్తుంది. ముగ్గులోని సున్నపు ఘాటు వాసన క్రిమి నిరోధకంగా పనిచేస్తుంది. ఈ ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని ధనుర్మాసం నుంచి సంక్రాంతి పూర్తయ్యే వరకు ముగ్గుల్లో గొబ్బెమ్మలను ఉంచుతారు.

www.telugupatrika.net

మనం నిత్య సంభాషణల్లో ఎన్నో పద ప్రయోగాలు చేస్తుంటాం. వాటిలో కొన్నిసార్లు 'సామెతల'ను ఉపయోగిస్తుంటాం. కాల ప్రవాహంలో అవి మన వాడుక భాషలో అతికినట్టు స్థిరపడిపోయాయి. తెలుగు నాట ఇటువంటి సామెత ప్రయోగాలు చాలా ఉన్నాయి. ఒక్కో సామెత ఒక్కో 'కథ' చెబుతుంది. అది పరమార్థాన్ని బోధిస్తుంది. వీటిలో కొన్ని హాస్యాస్ఫోరకంగా అనిపిస్తే, మరికొన్ని వికాస భావాలను కలిగిస్తాయి. అటువంటి కొన్ని "సామెత కథ"ల పరిచయం..

# కోడి కూయనంత మాత్రాన ఊరికి తెల్లారదా?



## నా కోడీ కుంపటి లేకపోతే ఎలా తెల్లవారుతుందన్నట్టు..

ఒక ఊళ్లో ఓ అవ్వ ఉండేదట. ఆ అవ్వకు ఒక కోడిపుంజు, కుంపటి ఉన్నాయి. రోజూ తెల్లవారుతూనే కోడి పుంజు 'కొక్కొరొకో' ని కూసేది. ఇది కూయడం వల్లే ఊరంతా నిద్ర లేస్తుందని ఆ అవ్వ భావిస్తుండేది. అలాగే, ఆమె పొద్దుటే ఇంట్లో కుంపటి రాజేసేది. ఊరి వాళ్లంతా తమ పొయ్యిలు రాజేసుకోవడానికి ఆ అవ్వ ఇంటికి వచ్చి నిప్పు తీసుకువెళ్లే వారు. తన వల్ల ఇంత ప్రయోజనం పొందుతున్నా ఊరి వాళ్లెవరూ తనను గౌరవించడం లేదని ఆ అవ్వ బాధపడేది. 'నా కోడి కూయడం వల్లే ఊరంతా నిద్ర లేస్తోంది. నా కుంపట్లోని నిప్పుతోనే ఉళ్లోని పొయ్యిలన్నీ వెలుగుతున్నాయి. నా వల్ల ఇంత ప్రయోజనం పొందుతున్నా ఊరి వాళ్లెవరూ నన్ను గౌరవించడం లేదు.. గుర్తించడం లేదు.. కాబట్టి వీళ్లకు బుద్ధి చెప్పాలి' అనుకుంది అవ్వ. ఒకరోజు రాత్రి చెప్పా పెట్టకుండా కోడిని తీసుకుని అవ్వ ఊళ్లోంచి వెళ్లిపోయింది. అయితే ఆమె వెళ్లిపోయినంత మాత్రాన, ఆమె కోడి కూయనంత మాత్రాన ఆ ఊరికి తెల్లారకుండా లేదు కదా! అలాగే ఆమె కుంపటి రాజేయకుండా ఉన్నంత మాత్రాన ఆ ఊళ్లో ఆ రోజు పొయ్యి వెలగకుండా ఉండలేదు కదా! అంతా నావల్లే జరుగుతోంది అనుకుని గర్వించే వారిని ఉద్దేశించి ఈ సామెతను వాడుతుంటారు.

## రోలు పోయి మద్దెలకు..

ఎవరికి వారే ఎదుటి వారి కంటే తమ కష్టాలే పెద్దవని అనుకుంటారు. కానీ, తరచి చూస్తే ఒకరి కష్టాలు మరొకరి కంటే ఎక్కువనో, తక్కువనో కానీ తెలియదు. అటువంటి సందర్భం నుంచి పుట్టిందే 'రోలు పోయి మద్దెలతో మొరపెట్టుకున్నట్టు.. ' అనే సామెత పుట్టింది.

ఒకసారి రోలు మద్దెల దగ్గరకు వెళ్లి తన ఒళ్లు హూనం చేస్తున్నారని మొరపెట్టుకుందట. అప్పుడు మద్దెల ఇలా బదులిచ్చిందట.. 'ఇంకా నయం. నిన్ను ఒకవైపే వాయిస్తున్నారు. నన్నయితే రెండువైపులా హూనం చేస్తున్నారు.అంటే కష్టాల్లో ఉన్న వారు, తమకొచ్చిందే పెద్ద కష్టమని భావించి, తమ కంటే ఎక్కువ కష్టాల్లో ఉన్న వారి వద్దకు వెళ్లి మొరపెట్టుకున్నప్పుడు ఈ సామెతను వాడుతుంటారు.

## జీవన క్రాంతి.. సంక్రాంతి

జనవరి 14, 15, 16 - 2022
సంక్రాంతి పర్వదినాలు



### ఉత్తరాయణ కాలం

సంక్రాంతి అంటే 'మారడం, చేరడం' అని అర్థం. కర్కాటకం నుంచి మకర సంక్రాంతి వరకు సూర్యుడు దక్షిణాభిముఖంగా సంచరించడం వల్ల ఈ కాలాన్ని 'దక్షిణాయనణం' అంటారు. మకర సంక్రాంతి నుంచి కర్కాటక సంక్రాంతి వరకు ఉత్తరాభి ముఖుడై సంచరించడం వల్ల ఈ కాలాన్ని 'ఉత్తరాయణం' అనీ అంటారు. దేవతలకు ఉత్తరాయణం ఉత్తమ కాలమనీ, దక్షిణాయణం పితృదేవతలకు ముఖ్య కాలమనీ భావిస్తారు. ఉత్తరాయణంలో మరణిస్తే మోక్షప్రాప్తి కలుగుతుందని అంటారు. అందుకే అంపశయ్యపై భీష్మాచార్యుడు ఉత్తరాయణ పుణ్యకాలం వచ్చే వరకు వేచి ఉన్నాడని మహా భారతం చెబుతోంది.

www.telugupatrika.net



మనిషి ప్రేమతో కాకుండా ద్వేషంతో ఉంటే అతను రోగితో సమానం.

CPA℠
America Counts on CPAs




# We will answer all of your Questions.. as they impact your Tax and Financial situations...!

Our primary goal is to assist our clients to realize their business and financial objectives, by providing the highest quality of Accounting, Tax and advisory services.

Reddy CPA the clients are assured that a dedicated experienced professional will manage their account. On behalf of our clients we are aggressive and diligent to find creative solutions to their accounting, tax and financial issues. We are deeply committed to superior client service, and believe in providing honest and considered advice to those who engage our services.

**Services**

- Tax Preparation and Planning
- Tax Advisory
- Business incorporation
- Payroll Service
- Business Accounting and Financial
- Statements
- Unlimited Consultations
- Books a Mess: No Problem!

Please contact us if you have any questions and we can assist you

reddy CPA

1255 Peachtree Pkwy,
Cumming, GA 30041, USA.

O:770 599 5111,
F:770999 0695

Email: info@reddycpa.com

www.reddycpa.com

www.telugupatrika.net

www.telugupatrika.net

# అమెరికా తెలుగు పత్రిక

తెలుగువారి మానస పుత్రిక

38 YEARS

www.telugupatrika.net









చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా... అన్నారు మన పెద్దలు. మన 'తెలుగు'కు మనమే వెలుగుబాట కావాలి. మన సంస్కృతీ సంప్రదాయాలకు మనమే ప్రతీకగా నిలవాలి. మన 'భాష'ను మనమే కాపాడుకోవాలి. ఈ ప్రయత్నంలో తెలుగు జిలుగులను నేల నలుచెరగులా విరజిమ్మాలనే తలంపుతో అక్షర శ్రీకారం చుట్టుకొంది 'తెలుగు పత్రిక'. ఇది మన పత్రిక... మన అచ్చతెనుగు పత్రిక. ఈ అక్షర మహాయజ్ఞంలో విదేశాల్లో ఉన్న తెలుగువారంతా భాగస్వాములు కావాలి. అందుకే...

**మీ మీ రచనలు పంపండి... మీ అభిప్రాయాలు తెలపండి.**
**మీ బంధువులకు, మిత్రులకు స్వచ్ఛమైన తెలుగులో**
**ఈ పత్రిక ద్వారా శుభాకాంక్షలు అందజేయండి.**

మీ వ్యాపార ప్రకటనలకు తెలుగుపత్రికను వారధిగా ఎంచుకోండి.
తెలుగు కీర్తికి ప్రతీకగా నిలిచే తెలుగు పత్రికను ఆశీర్వదించండి.
అక్కున చేర్చుకోండి. ఆదరించండి.

**For more details please contact:**
vidyagraphicsusa@gmail.com,
www.telugupatrika.net

## Our Address:

**Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041,
USA

CONNECTING THE COMMUNITY

# BRIDGE

INTERNATIONAL ENGLISH MONTHLY

**Beloved Readers,**

**We are very excited to announce the launch of our English "Bridge Magazine" in the month of January 2022 all over the United States!**

**"Bridge Magazine" is established to bridge the gap between our Indian and American cultures.**

**From the upcoming month, Telugu Patrika and "Bridge magazine" will be published in alternate months.**

**Below is the schedule**

| Bridge Magazine | Telugu Patrika |
|---|---|
| 2022 January | 2022 February |
| 2022 March | 2022 April |
| 2022 May | 2022 June |
| 2022 July | 2022 August |
| 2022 September | 2022 October |
| 2022 November | 2022 December |

**For more details please contact:** vidyagraphicsusa@gmail.com

**Our Address:** **Telugu Patrika,**
Vidya Graphics Pvt Ltd.
Plot No. 49, LIG, Dharmareddy Nagar, Phase-I, Kukatpally,
Hyderabad-500 085, India

**Telugu Patrika,**
Vidya Graphics Inc.,
2105 Matthews View,
Cumming GA 30041, USA













www.telugupatrika.net



మన తెలుగు నాట పిల్లల మనో వికాసానికి చిన్ననాటే బాట వేసేవి.. అందమైన ఆటపాటలే. మన పిల్లల ఆటపాటలన్నీ సరదాకీ, కాలక్షేపానికీ మాత్రమే కాదు.. వారిలో వికాసం కలిగించేందుకే.. అటువంటి తెలుగింటి ఆటపాటల పరిచయమే... ఈ శీర్షిక

www.telugupatrika.net

## జేజేలు

జన్మను ఇచ్చీ
చల్లగ పెంచే
తల్లిదండ్రులకు జేజేలు
విద్యను చెప్పీ
బుద్ధులు నేర్పే
గురువు గారికి జేజేలు
కష్టసుఖాలలో కాపాడేటి
భగవంతునికి జేజేలు



## చల్లనైన పిల్లలం

పిల్లలం పిల్లలం
చల్లనైన పిల్లలం
కల్లకపట మెరుగని
తెల్లనైన మల్లెలం

నేడు మేము పిల్లలం
రేపు భావి పౌరులం
దేశానికి అవుతాము
వెలుగునిచ్చే దివ్వెలం



## ఒకటి రెండు అందాము

ఒకటి- రెండు అదాము
ఒపికతో మనముందాము
మూడు- నాలుగు అందాము
ముద్దుల నొలుకుతు ఉందాము
ఐదు- ఆరు అందాము
ఐకమత్యముతో ఉందాము
ఏడు- ఎనిమిది అందాము
కీడు చేయక ఉందాము
తొమ్మిది- పది అందాము
అమ్మ మాటలను విందాము



## కలెక్టరునై పోతాను

చందమామ చందమామ
చల్లంగరావె
చక్కని నా కథ
పరదాగ వినవే
తరగతిలోనే ఫస్టుగ వస్తే
గురువు నాకు ప్రైజునిచ్చే
ప్రైజును నేను నాన్నకిస్తే
నాన్న నాకు డబ్బూనిచ్చె
డబ్బును నేను అమ్మాకిస్తే
అమ్మా నాకు లడ్డూనిచ్చె
లడ్డు నేను అన్నాకిస్తే
అన్న నాకు సేపూనిచ్చె
సేపు నేనూ అక్కాకిస్తే
అక్కా నాకు అటుకులనిచ్చె
అటుకులు నేను వదినేకిస్తే
వదిన నాకు వెన్నానిచ్చె
వెన్నా నేను కోమటికిస్తే
కోమటి నాకు కొబ్బరినిచ్చె
కొబ్బరి నేను దేవుడికిస్తే
దేవుడు నాకు తెలివినిచ్చె
తెలివితో నేను బాగా చదివి
కలెక్టరునై పోతాను
ప్రజలకు సేవా చేస్తాను

## జీవన క్రాంతి.. సంక్రాంతి

**జనవరి 14, 15, 16 - 2022**
**సంక్రాంతి పర్వదినాలు**

## భోగి.. ఇంద్రపూజ కథ

కొన్ని వ్రత గ్రంథాలను బట్టి చూస్తే భోగి ముగ్గురికి సంబంధించిన పర్వంగా ఉంది. మొదట ఈ పండుగ ఇంద్రుడి కోసం చేసేదిగా కనిపిస్తుంది. ఇంద్రుడు మేఘాధిపతి. వర్షాల కోసం ఇంద్రుడిని పూజించే ఆచారం ఏర్పడింది. ద్వాపర యుగంలో జనుల నుంచి ఈ పూజలందుకుంటూ ఇంద్రుడికి గర్వం పెరిగింది. అతనికి గర్వభంగం చేయడానికి కృష్ణుడు భోగి పండుగన ముహూర్తం పెట్టాడు. అతను గొల్లలతో- "మనం గోవులను మేపుకునే గొల్లలం. మనకు వర్షాలతో పనిలేదు. మన గోవులకు మేతనిచ్చేది గోవర్ధన పర్వతంపై గల పచ్చికబయలు. కాబట్టి గోవర్ధన పర్వతాన్ని పూజిద్దాం. ఇంద్రపూజ వద్దు" అన్నాడు. ఇది తెలిసి ఇంద్రుడు ధారపోతగా వర్షించాడు. గొల్లలంతా కృష్ణుడికి విషయం చెప్పారు. అప్పుడు కృష్ణుడు గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టుకుని గొల్లలకు దాని కింద ఆశ్రయం కల్పించాడు. ఇంద్రుడికి గర్వభంగమైంది. కృష్ణుని శరణుకోరాడు. దీంతో కృష్ణుడు మన్నించి భోగి పండుగ నాడు ఇంద్రుడు పూజలందుకునేలా ఆనతి ఇచ్చాడు. ఇది ఒక కథ.





పడిపోకుండా ఉండడంలో గొప్పతనం లేదు... పడిన ప్రతిసారీ లేచి నిలబడడంలో ఉంది.



# బాబా నీ రూపం అద్భుతం







అందరి అంతరాల్లో సర్వాంతర్యామిగా కొలువై ఉండే
బాబా లేనిచోట ఈ లోకంలో ఎక్కడుంది?
సరిగ్గా మధ్యాహ్న వేళకు షిర్డీ వీధుల్లో
ఇంటింటికి ఏదో రూపంలో భిక్షకు వెళ్తారు...
ఉదయం, సాయంత్రం వేళల్లో సేవకుడి రూపంలో
లెండీ వనంలోని మొక్కలకు నీళ్లు పోస్తారు.
ఎవరైనా భక్తుడు బాధతో అర్థిస్తే ఆర్తిగా అక్కున చేర్చుకుని స్వాంతన కలిగిస్తారు.
ఎవరైనా సహాయం కోరితే పరుగున వెళ్ళి చేయూతనిస్తారు.
అలసిసొలసిన భక్తులకు ఆపన్నహస్తం అందించి సేద దీరుస్తారు.
ఒకటా, రెండా.. ఒకే సమయంలో వేనవేల రూపాల్లో
భక్తజన బాంధవుడై పిలిస్తే పలుకుతారు.
భక్తులంతా ఆయన బంధుగణమే.. జగమంతా ఆయన స్వస్వర్ఝాలీళ..
పరేశ్వర స్వరూపమై అవతరించి ఈ నేలను పావనమొనర్చిన
బాబా గురించి చెప్పడానికి అక్షరాలేం సరిపోతాయి?
ఆయన అవతార ప్రాశస్త్యాన్ని దర్శించడానికి వేయి కనులైనా చాలవు కదా!
అయినా.. ఒక చిన్న ప్రయత్నం చేసింది 'సాయివిద్య ఫౌండేషన్'.
శ్రీసాయి సచ్చరిత్రలోని అద్భుత ఘట్టాలకు అద్దం పట్టే
బాబా చిత్రాలను ఏర్చికూర్చి అద్భుతమైన ఆల్బమ్‌ను రూపొందించింది.
వీటిని చూడటంతోనే సచ్చరిత్రలోని సన్నివేశాలు కళ్లకు కడతాయి.
బాబా చిన్ముద్ర రూపం చిరకాలం మదిలో పదిలంగా ఉండిపోతుంది.
అంతర్జాతీయ నాణ్యత ముద్ర ప్రమాణాలతో బాబా ఆశీర్వాదంతో రూపుదిద్దుకున్న
ఈ ఆల్బమ్‌ను సొంతం చేసుకోవడం అంటే.. బాబాను మీ వాడిని చేసుకోవడమే



It's a Life Time Opportunity

Cost of the Album Now only **61 Dollars** +Postage Charges

## SHIRDI SAI LIFE SIZED ALBUM

Completely Multicoloured Album




వెంటనే మీ కాపీని బుక్ చేసుకోండి

**TELUGU PATRIKA**
Vidya Graphics Pvt. Ltd.
Plot No.49, LIG Dharmareddy Nagar, Phase-I
Kukatpally, Hyderabad - 500 085. INDIA.
Ph: 040 - 23445566, 23052633

**VIDYA GRAPHICS. INC**
2105 Matthews View,
Cumming GA 30041, USA
Ph: +1 678 640 7682
www.saividyafoundation.org


www.telugupatrika.net




# నమో నారాయణాయః

It's a Life Time Opportunity

Cost of the Album Now only **61 Dollars** +Postage Charges





ఈ కలియుగంలో భక్తులపాలిట కొంగు బంగారమై
వారు కోరిందే తడువుగా వారి కోర్కెలు తీర్చే
కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వరస్వామి
'వేం' అనగా సమస్త పాపాలను,
'కట' దహించునది అని అర్థం.
స్వామివారి నామం ఒక్కసారి స్మరిస్తే చాలు చేసిన పాపాలన్నీ
పటాపంచలవుతాయి.
ఆయన్ని కనులారా దర్శించుకున్న చాలు ముక్తి మార్గం లభిస్తుంది.
సాలగ్రామ శిలామూర్తిగా స్వయం వ్యక్తుడై సాక్షాత్కరించి,
దివ్య మంగళ విగ్రహ సౌందర్యంతో భక్తులకు దర్శనమిస్తూ
అఖిలాండకోటి బ్రహ్మాండాలను చల్లగా కాపాడే స్వామి
తిరుమల పుణ్యక్షేత్రంలో కొలువుదీరిన వెంకటేశ్వరుడు.
అంతర్జాతీయ నాణ్యత ముద్రణ ప్రమాణాలతో
వేంకటేశ్వరుని ఆశీర్వాదంతో రూపుదిద్దుకున్న ఈ అల్బమ్‌ను
సొంతం చేసుకోవడం అంటే.. వేంకటేశ్వరుని మీ వాడిని చేసుకోవడమే.

## BALAJI LIFE SIZED ALBUM

LIMITED EDITION




**TELUGU PATRIKA**
Vidya Graphics Pvt. Ltd.
Plot No.49, LIG Dharmareddy Nagar, Phase-I
Kukatpally, Hyderabad - 500 085. INDIA.
Ph: 040 - 23445566, 23052633

**VIDYA GRAPHICS. INC**
2105 Matthews View,
Cumming GA 30041, USA
Ph: +1 678 640 7682
www.saividyafoundation.org

వెంటనే మీ కాపీని బుక్ చేసుకోండి



# విత్తం కోరి వస్తే చిత్తం మారింది

ఒకసారి రామదాసి పంథాకు చెందిన మదరాసు భజన సమాజం కాశీయాత్రకు బయల్దేరింది. ఈ బృందంలో ఒక పురుషుడు, అతని భార్య, కుమార్తె వదిన ఉన్నారు. మార్గ మధ్యంలో వారు అహమదునగరు జిల్లా కోపర్‌గాం తాలూకాలోని షిర్డీలో సాయి అనే గొప్ప యోగీశ్వరుడు ఉన్నారని, వారు పరబ్రహ్మ స్వరూపులని, ప్రశాంతులని, ఉదార స్వభావులని, భక్తులకు ప్రతిరోజూ ద్రవ్యం పంచిపెడతారని, విద్యావంతుల కళాకుశలతను బట్టి యథోచితంగా సత్కరిస్తారని విన్నారు. దీంతో ఆశపుట్టి వారు షిర్డీలో దిగి బాబాను దర్శించుకున్నారు. బాబా పెద్ద మొత్తంలో ధనం ఇస్తారని ఆశించి.. మదరాసు భజన బృందం చక్కని భజన చేసింది. బృందంలోని వారు మంచి పాటలు పాడారు. బృందం యజమాని మాత్రం లోలోన బాబా తమకు ఎంత ద్రవ్యం ఇస్తారా? అనే అంచనాలు వేసుకోసాగాడు. బృందం యజమానితో పాటు ఆ బృందంలోని మరో ముగ్గురు పేరాశ గలవారు. బృందం యజమాని భార్య మాత్రం బాబాపై ప్రేమ, గౌరవం కలది.

ఒకనాడు మధ్యాహ్న హారతి జరుగుతుండగా, బాబా భజన బృందంలోని యజమాని భార్య యొక్క భక్తి విశ్వాసాలకు ప్రీతి చెందారు. ఆ సమయంలో ఆమెకు బాబా శ్రీరామచంద్రునిలా దర్శనమిచ్చారు. కానీ, ఆమె భర్త, ఇతరులకు మాత్రం మామూలు సాయినాథుని వలే కనిపించారు. బాబాలో తన ఇష్టదైవాన్ని దర్శించిన యజమాని భార్యకు మనసు కరిగింది. కళ్ల నుంచి ఆనందబాష్పాలు కారుతుండగా ఆమె



ఆనందంతో చేతులు జోడించింది. ఆమె ఆనంద వైఖరికి తక్కిన వారు ఆశ్చర్యపడ్డారు. కానీ, అందుకు కారణం ఏమిటో మాత్రం తెలుసుకొనలేకపోయారు.

బాబా దర్శన ప్రభావం, తన విషయంలో కలిగిన అనుభవం గురించి ఆమె ఆనాటి సాయంకాలం తన భర్తతో చెప్పింది. ఆమె సాయిబాబాలో శ్రీరాముడిని దర్శించానని ఆనందంతో తెలిపింది. తన భార్య అమాయక భక్తురాలని, బాబాలో శ్రీరాముడి రూపాన్ని చూడటం ఆమె పడిన భ్రమ అని భర్త అనుకున్నాడు. అందరూ సాయిబాబాలో సాయిబాబానే

## జీవన క్రాంతి.. సంక్రాంతి

**జనవరి 14, 15, 16 - 2022**
**సంక్రాంతి పర్వదినాలు**



## సంక్రాంతి స్నాన వ్రతం

రుషితుల్యులైన ద్రోణాచార్యులు, కృపి దంపతులు. ఒకనాడు ద్రోణుడు బయటకు వెళ్లాడు. ఆశ్రమంలో కృపి ఒక్కతే ఉన్న సమయంలో దూర్వాస ముని సమిధల కోసం అన్వేషిస్తూ వచ్చాడు. ఆయనను పూజించిన కృపి.. తన పేదరికం గురించి చెప్పుకుంది. ఒక ముసలి ఆవు తప్ప లోకంలో తమకు ఏ ఆస్తీ లేదని, పిల్లలూ లేరని చెప్పింది. తమకు భాగ్యప్రదమైన సాధనమేదైనా చూపాలని ప్రార్థించడంతో దుర్వాసుడు ఆమెకు సంక్రాంతి వ్రతం బోధించాడు.



సంక్రాంతి నాడు గంగానదిలో స్నానం చేసి బ్రాహ్మణుడికి పెరుగు దానం చేయాలి. నందుని భార్య యశోద ఇలాగే బ్రాహ్మణుడికి పెరుగు దానం చేసింది. ఫలితంగా ఆమెకు శ్రీకృష్ణుడు కొడుకుగా లభించాడు. ఆ కొడుకు వారి పేదతనాన్ని పోగొట్టి తన తండ్రి నందుని గొల్లకులానికి రాజుని చేశాడు. ఇదంతా కృపికి చెప్పిన దుర్వాసుడు ఆనాడే మకర సంక్రాంతి అనే విషయాన్ని గుర్తుచేశాడు. నదికి వెళ్లి శరీరానికి నువ్వుల పిండి రాసుకుని స్నానం చేసి వచ్చి తనకు పెరుగు దానం చెయ్యమన్నాడు. కృపి అలాగే చేసింది. కాలక్రమంలో ఆమెకు చక్కని కొడుకు పుట్టాడు. అతడే అశ్వత్థామ.

www.telugupatrika.net



సృష్టిలో ఏ తప్పూ లేదు..... ఉన్నతప్పంతా మన 'దృష్టి'లోనే ఉంది.



చూడగా, ఆమె శ్రీరాముడిని దర్శించడం అసంభవమని అన్నాడు. ఆమె తన భర్త ఆక్షేపణకు కోపగించలేదు. మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు, దురాశలు లేనప్పుడు ఆమెకు అప్పుడప్పుడు శ్రీరాముని దర్శనం లభించడం అనుభవమే. కాబట్టి తాను శ్రీరామ భక్తురాలిని కావడంతో తన మనసు గ్రహించి బాబా తన ఇష్టదైవమైన రాముడి రూపంలో దర్శనమిచ్చారని ఆమె విశ్వసించింది. ఇదిలా ఉండగా, ఒకనాటి రాత్రి ఆమె భర్తకు స్వప్నంలో ఒక దృశ్యం ఇలా కనబడింది. అతను పెద్ద పట్టణంలో ఉన్నాడు. అక్కడి పోలీసులు అతనిని బంధించారు. తాడుతో చేతులు కట్టి, ఒక పంజరంలో బంధించారు. పోలీసు వారు తాడు ముడి మరింత బిగిస్తుండగా, సాయిబాబా అతను బందీ అయిన పంజరం వద్దనే నిలబడి ఉన్నారు. భజన బృందం యజమాని సాయిబాబాను చూసి విచారంగా ఇలా అన్నారు.

'నీ కీర్తి విని నీ పాదాల వద్దకు వచ్చాను. నువ్వు స్వయంగా ఇక్కడ నిలిచి ఉండగా ఈ ఆపద నాపై ఎందుకు పడింది?'

'నువ్వు చేసిన కర్మ ఫలితాన్ని నువ్వే అనుభవించాలి' అన్నారు బాబా.

'ఈ జన్మలో నేనేమీ పాపం చేయలేదు బాబా!'

'గత జన్మలో ఏమైనా చేసి ఉండవచ్చునేమో కదా!'

'గత జన్మలో చేసి ఉంటే, నీ సుముఖాన నిప్పు ముందర ఎండుగడ్డిలా ఎందుకు దహించవేయరాదు?'



'నేను అలా చేయగలనని నీవు విశ్వసిస్తున్నావా?'

'విశ్వసిస్తున్నాను బాబా!'.

అప్పుడు బాబా అతడిని కళ్లు మూసుకోవాలని చెప్పారు. అతడు కళ్లు మూసి తెరిచేంతలో ఏదో కిందపడిన చప్పుడయ్యింది. పోలీసు వారు రక్తం కక్కుకుంటూ కిందపడిపోయి ఉన్నారు. భజన బృందం యజమాని బంధ విముక్తుడై ఉన్నాడు. అతడు మిక్కిలి భయపడి బాబా వైపు చూశాడు.

'ఇప్పుడు నువ్వు మరొక నేరం చేశావు. ఆఫీసర్లు వచ్చి నిన్ను బంధిస్తారు' అన్నారు బాబా.

'నువ్వు తప్ప నన్ను రక్షించే వారెవరూ లేరు. నన్ను కాపాడు'

## జీవన క్రాంతి.. సంక్రాంతి

**జనవరి 14, 15, 16 - 2022**
**సంక్రాంతి పర్వదినాలు**



### భోగి పండుగ

మూడు పర్వదినాల సంక్రాంతి పర్వంలో మొదట వచ్చే పండుగ– భోగి. ఈనాడు అభ్యంగన స్నానం చేస్తారు. ఆనాటి మధ్యాహ్నం భోగిపళ్లు వదులుతారు. ఈ భోగిపళ్లు పోయడం అనేది దృష్టి పరిహారార్థం చేసే కర్మగా కనిపిస్తుంది. భోగినాడు ఈ పర్వం సన్నద్ధం కోసం చంటి పిల్లలకు కొత్త దుస్తులు తొడుగుతారు. కుర్చీలో కూర్చోబెట్టి రేగుపళ్లు, పైసలు, చెరుకు ముక్కలు, బంతిపూలు కలిపి తల మీద నుంచి కిందికి పోస్తారు. దీనిని బోడికలు పోయడం అని కొన్ని ప్రాంతాల్లో అంటారు. ఇలా చేయడం పిల్లలకు ఆయుర్వృద్ధికరమని స్త్రీల నమ్మిక. దీంతో భోగి పీడ వదులుతుందని ప్రతీతి. అప్పటి నుంచి పిల్లలకు కొత్త జీవితం ప్రారంభం అవుతుందని భావిస్తారు. వరికంకుల తోరణాలతో, సిరి కుంకుమ పారాణులతో ఇళ్లను అలంకరిస్తారు. తాము పండించి తెచ్చిన తండులాలతో, వివిధ కూరగాయల్ని కలిపి పాలుపోసి, పొంగలి తయారు చేస్తారు. అలాగే, ఉదయాన్నే భోగి మంటలు వేసి గోమయంతో చేసిన పిడకలను మంటల్లో వేస్తారు. ఈ పిడకలను భోగికి నెల ముందు నుంచే సిద్ధం చేసుకుంటారు.

www.telugupatrika.net



అని భజన బృందం యజమాని బాబాను ప్రార్థించాడు. మళ్లీ అతడిని బాబా కళ్లు మూసుకొమ్మన్నారు. అతడలా చేసి కనులు తెరిచేంతలో, పంజరం నుంచి విడుదలైనట్టు, బాబా పక్కన ఉన్నట్టు కనిపించింది. అతడు బాబా పాదాలపై పడ్డాడు.

'ఈ నమస్కారాలకు, ఇంతకు ముందటి నమస్కారాలకు భేదం ఉందా?. బాగా ఆలోచించు చెప్పు' అన్నారు బాబా.

'కావలసినంత భేదం ఉంది. ముందటి నమస్కారాలు నీ వద్ద పైకం తీసుకోవడం కోసం చేసినవి. ఈ నమస్కారం నిన్ను మనస్ఫూర్తిగా దేవునిగా భావించి చేసినది. నీ గురించి నేను కోపంతో ఉన్నప్పుడు నీవు మహమ్మదీయుడవై ఉండి హిందువులను పాడు చేస్తున్నావని అనుకునే వాడిని' అని అతడు చెప్పాడు. 'నువ్వు మహమ్మదీయ దేవతలను నమ్మవా?' అని బాబా ప్రశ్నించారు.

'లేదు. నమ్మను' అని అతడు చెప్పాడు.

'నీ ఇంటిలో పంజా లేదా? నువ్వు మొహరం పండుగకు పూజ చేయడం లేదా? మీ ఇంటిలో మహమ్మదీయ దేవత అయిన కాడ్బీబీ లేదా? పెళ్లి, ఇతర శుభ సందర్భాలలో ఆమెను మీరు శాంతింప చేయడం లేదా?' అని అడిగారు.

బాబా ఇవన్నీ ఎలా గ్రహించారా? అని అతడు ఆశ్చర్యచకితుడయ్యాడు. బాబా చెప్పిన అన్ని విషయాలతో ఏకీభవించాడు.

అప్పుడు బాబా అతడితో– 'నీకింకా ఏమి కావాలి?' అని అడిగారు. అతడు తన గురువైన రామదాసును దర్శించాలని కోరికగా ఉందని చెప్పాడు.

బాబా అతడిని వెనుకకు తిరిగి చూడాలని చెప్పారు. అతడు వెనుకకు తిరగగానే అతనికి ఆశ్చర్యం కలిగేలా రామదాసస్వామి, తన ముందర నిలుచుని ఉన్నారు. ఆయన పాదాలపై పడగానే రామదాసు అదృశ్య దయ్యారు.

జిజ్ఞాస గలవాడై అతను బాబాతో ఇలా అన్నాడు–

'మీరు వృద్ధులుగా కనబడుతున్నారు. మీ వయసు మీకు తెలుసా?'.

'నేను ముసలివాడినా? నాతో పరుగెత్తి చూడు' అంటూ బాబా పరుగందుకున్నారు. భజనం బృందం యజమాని బాబా వెంట పరుగెత్తసాగాడు. ఆ ధూళిలో బాబా అదృశ్యుడయ్యారు.

## ✵ జీవన క్రాంతి.. సంక్రాంతి ✵

**జనవరి 14, 15, 16 - 2022**
**సంక్రాంతి పర్వదినాలు**



### తమిళనాట 'మండైవెలి'

భోగి పండుగ జరిగే తీరు తమిళనాడు ప్రాంతంలో విభిన్నంగా ఉంటుంది. ఆనాడు తమిళనాట విందు భోజనాలు విరివిగా సాగుతాయి. ఆనాడు సాధారణంగా అందరూ పులగం వండుకుంటారు. అందరూ ఆట పాటల్లో పాల్గొంటారు. తమిళనాడులో గ్రామ ఉమ్మడి స్థలాన్ని 'మండైవెలి' అంటారు. ఆనాడు గ్రామస్తులంతా అక్కడ చేరతారు. అందరూ 'పల్లెటిపట్టు' అనే ఆట ఆడతారు. సాయంకాలం వరకు 'ఆనందం గోవిందం'గా కాలక్షేపం చేస్తారు. భోగినాడు తెల్లవారుజామునే తెలుగునాట వీధి కూడళ్లలో మంటలు వేస్తారు కదా!. వీటికే భోగి మంటలని పేరు. భోగి మంటలలో ఈ ధనుర్మాసం నెల రోజుల్లో ఆడపిల్లలు ఆవు పేడతో తయారు చేసిన గొబ్బి పిడకలు వేస్తారు. తమిళనాడులో అయితే, భోగినాడు బాలబాలికలకు చిన్న డప్పులు ఇస్తారు. వీటితో చప్పుళ్లు చేస్తూ మంటలు వేస్తారు. దీనిని 'నాదబ్రహ్మ తాండవం'గా వ్యవహరిస్తారు. ఈ బాజాలు స్వర్గాధిపతి ఇంద్రుడి గౌరవార్థం మోగిస్తారని, వాటి శబ్దాలు విని ఇంద్రుడు సంతోషిస్తాడని చెబుతారు. ఈ డప్పుల ఆచారం మన తెలుగునాట లేదు.

భజన బృందం యజమాని కల పూర్తయ్యింది. నిద్ర నుంచి మేల్కొన్నాడు. బాబా నుంచి ధనం పొందాలని వచ్చిన అతడిలో మార్పు కలిగింది. సంశయ వైఖరి, పేరాశ పూర్తిగా తొలగిపోయాయి. బాబా పాదాలపై అసలైన భక్తి కలిగింది. అనంతరం బాబా అతడికి రెండు రూపాయల విలువ కలిగిన మిఠాయిని, రెండు రూపాయల నగదు ఇచ్చి ఆశీర్వదించారు. అతడిని మరికొన్ని రోజులు షిర్డీలోనే ఉండాలని చెప్పారు. ఆపై అతడిని ఇలా ఆశీర్వదించారు.–

'అల్లా నీకు కావలసినంత డబ్బు ఇస్తాడు. నీకు మేలు కలిగిస్తాడు'.

www.telugupatrika.net



మనకు నోరు మూసుకునే అవకాశం ఎప్పుడు వచ్చినా... జారవిడచుకోకూడదు.

# అంతర్జాతీయ విద్యార్థులకు స్వాగతం

# I-20 Issue (F-1 Student)

## International Students Accepted

SEVIS Certified (F-1 Student)
Georgia State Education Commission Approved

**www.atlantauniv.org**
**Phone (678) 731-7141**
**Text (678) 477-5275**

www.telugupatrika.net

***Degree Program***

***Bachelor of Business Administration***
***Master of Acupuncture and Oriental Medicine***
***Certificate in Massage Therapy***

***Fall 2021 Class Begins on Sep 1, 2021***



**Atlanta University of Health Science**

**302 Satellite Blvd, NE, Suite 109, Suwanee, GA 30024**
**(678) 731-7141, (678) 477-5275 admission@atlantauniv.org**



# సరదాకి అంటే..

పూర్వం ఒక నగరంలో ఇద్దరు స్నేహితులు ఉండేవారు. ఒకసారి ఇద్దరూ వ్యాపారం నిమిత్తం ఒక ఊరు నుంచి మరొక ఊరుకు ప్రయాణం సాగిస్తున్నారు. దారిలో ఒక గ్రామం తారసపడింది. అప్పటికి చాలా ఆకలి వేయడంతో సత్రం ఎక్కడ ఉందో కనుక్కుని అక్కడకు వెళ్లారు. అక్కడ శాంతమ్మ అనే వంట ఆవిడ సమయం కాని సమయంలో వచ్చిన వారిని చూసి విసుక్కోకుండా, వేడి వేడి అన్నం వండి పెట్టింది. బాగా ఆకలితో ఉండటంతో వారిద్దరూ కడుపారా తృప్తిగా తిన్నారు. 'నీ రుణం తీర్చుకోలేం. ఈ డబ్బులు ఉంచు' అని స్నేహితులిద్దరూ శాంతమ్మకు డబ్బులు ఇవ్వబోయారు.



'అయ్యో! డబ్బులు వద్దు నాయనలారా! ఆకలి వేసిన వారికి ఇంత అన్నం పెడితే పుణ్యం వస్తుంది. అయినా ఇది ఉచిత సత్రం. ఒక దాత ఆధ్వర్యంలో ఈ సత్రం నడుస్తుంది' అని చెప్పింది శాంతవ్వ అవ్వ.

తరువాత మాటల సందర్భంలో ఆమె తనకు నడుం నొప్పి ఉందని, ఎన్ని మందులు వాడినా ప్రయోజనం లేదని, ఏదైనా చిట్కా ఉంటే చెప్పాలని అడిగింది.

ఆ స్నేహితులిద్దరిలో సోము అనేవాడు అందరితో వేళాకోళాలు ఆడుతుంటాడు. తోటి స్నేహితుడు రాము వారిస్తున్నా వినకుండా సోము.. 'అవ్వా! నడుముకు తాడు కట్టుకుని నీ పెరట్లో ఉన్న ఏదైనా చెట్టు కొమ్మకు వేలాడి పదిసార్లు అటూఇటూ ఊగు. అప్పటికీ నీ నడుము నొప్పి తగ్గకుంటే మా ఊరు రా' అని చెప్పి తన పేరు, ఊరి చిరునామా చెప్పాడు.

'పాపం! ఎందుకలా చెప్పావు? అమాయకురాలైన ఆ అవ్వను ఆటపట్టించడం సరికాదు' అని రాము సోమును చీవాట్లు పెట్టాడు.

'ఏదో తమాషాకు అలా చెప్పాను. ఆమెకు మాత్రం తెలియదా? నేను చెప్పినంత మాత్రాన ముసలామె తాడు కట్టుకుని చెట్టుకు వేలాడుతుందా? ఒకవేళ ఎవరి సాయమైనా కోరి ఆమె ఆ పని చేయబోతే అసలు నిజం వారే చెబుతారు' అన్నాడు సోము.

కొంతకాలానికి ఈ సంఘటన గురించి స్నేహితులిద్దరూ మరిచిపోయారు. ఇంకొంత కాలం గడిచిపోయింది. ఒకరోజు కొందరు వ్యక్తులు సోమును వెతుక్కుంటూ వచ్చారు.

'నేను సోమును. విషయం ఏమిటో చెప్పండి' అని వారిని అడిగాడు సోము.

'అయ్యా! శాంతమ్మ అనే ధనవంతురాలు పంపగా వచ్చాం. మీరేదో చిట్కా చెప్పారట కదా! అది బాగా పనిచేసిందని చెప్పమంది. అంతేకాదు. చింతచెట్టు కొమ్మ విరగడంతో అక్కడ ఆమె పూర్వీకులు దాచిన బంగారు కాసులు బయటపడ్డాయని, ఎప్పుడైనా అటువైపు వస్తే తప్పక తనను కలుసుకోవాలని చెప్పింది' అన్నారు వారు.

వచ్చిన వ్యక్తులు చెప్పింది నిజమేనని నమ్మిన సోము.. ఎలాగైనా ఊరికి వెళ్లి శాంతమ్మను కలుసుకుని, ఎంతోకొంత ధనం పొందాలని అత్యాశకు పోయాడు. ముందు వెనుక ఆలోచించకుండా వెంటనే శాంతమ్మ ఊరికి బయల్దేరాడు. ఆ గ్రామ ప్రజలు అతడి రాక కోసమే కాచుకుని కూర్చుని, అతడు రాగానే పట్టుకుని చితకబాది వదిలారు. చావుతప్పి కన్నులొట్టపోయిన సోము.. బతుకుజీవుడా అంటూ సొంతూరికి బయల్దేరాడు. అసలు ఏం జరిగిందంటే, సోము చెప్పినట్టే చేసిన శాంతమ్మ.. పాపం నడుం విరగ్గొట్టుకుంది. దీంతో సత్రం మూతపడింది. అది తెలుసుకున్న ఊరి ప్రజలు తెలివిగా సోమును ఊరికి రప్పించి తగిన బుద్ధి చెప్పి పంపించారన్న మాట.

## జీవన క్రాంతి.. సంక్రాంతి

**జనవరి 14, 15, 16 - 2022**
**సంక్రాంతి పర్వదినాలు**



### పుష్యంలో పూసగుచ్చ..

హేమంత రుతువులో పుష్యం రెండో మాసం. ఈ మాసంలో పగటి సమయం తక్కువ. రాత్రి సమయం ఎక్కువ. అందువల్లే 'పుష్యమాసంలో పూసగుచ్చ పొద్దుండదు' అనే నానుడి ఏర్పడింది. కొద్దిసేపైనా ఎండ తీక్షణత ఉండదు. సూర్యరశ్మి శరీరానికి తగినంత అందదు. అందువల్ల తైల గ్రంథులు వాటి విధిని సక్రమంగా నిర్వహించక మందగిస్తాయి. ఫలితంగా చర్మం పొడిబారుతుంది. పగుళ్లు ఏర్పడతాయి. దీనికి నివారణ తైల (తైలం=తిలలు, నువ్వుల నుంచి తీసినది) అభ్యంగనం. శరీర ఆరోగ్యాన్ని నిలకడగా ఉంచేది ఉష్ణోగ్రత. ఇది శరీరంలోని ధాతువుల్లో ఉండే కొవ్వు పదార్థాలపై ఆధారపడి ఉంటుంది. ఈ మాసంలో అవి మందగించడం వల్ల తైల శాతం తగ్గుతుంది. దాని భర్తీకి సరైన మార్గం నువ్వులు, బెల్లం కలిపి తినడం. బెల్లం ఆయుర్వేదపరంగా ఆరోగ్యప్రదమైన పదార్థం. దీనివల్ల రక్తవృద్ధి జరుగుతుంది. ధాతుపుష్టి కలిగి నాడీ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. అందువల్లనే సంక్రాంతి మొదలు తదాధి పండుగలన్నింటిలోనూ తైలాభ్యంగనం తప్పనిసరి అంటారు. ఇప్పటికీ కొందరు పెద్దలు తైలాభ్యంగన స్నానాలు ఆచరిస్తుంటారు.

www.telugupatrika.net


జీవితంలో అవరోధాలు ఎక్కువవుతున్నాయంటే... 'గమ్యానికి' దగ్గరవుతున్నామని.



# మినుము.. బలిమి

**సంక్రాంతి అనేక పిండివంటలు వండుతారు. అయితే ఆరోగ్యపరంగా మాత్రం మినుములతో చేసే సున్నుండలు, నువ్వులు బలవర్ధకమైనవి. వీటిని సంక్రాంతి నాడు ప్రత్యేకంగా వాడతారు. వాటి వినియోగం వెనుక విశేషాలివీ..**

## జీవన క్రాంతి.. సంక్రాంతి

**జనవరి 14, 15, 16 - 2022**
**సంక్రాంతి పర్వదినాలు**

### రేగిపండ్లలో ఔషధగుణం

భోగి నాడు భోగి (రేగు) పండ్లు పోయడం అనే సంప్రదాయం వెనుక ఆరోగ్య రహస్యం ఉంది. వీటిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. చలికాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలు ఎక్కువవుతాయి. జీర్ణ వ్యవస్థ సరిగా పనిచేయడానికి రేగి పండ్లలో ఉండే జిగట పదార్థం తోడ్పడుతుంది. కనుక సంక్రాంతి సమయంలో వీటిని తగినన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్య ఫలితాలు పొందవచ్చు. ఆధ్యాత్మిక కోణంలో రేగు పండ్లు యోగిత్వానికి ప్రతీకగా పేర్కొన్నారు. చలి కాలంలో పీచు పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. చలి కాలంలో మనకు లభించేవన్నీ పీచు పదార్థాలే. వాటిలో తేగలు ఒకటి. అలాగే, పిండి పదార్థాలను ఈ కాలంలో ఎక్కువగా వాడతారు.



**కొత్త బియ్యం:**



సంక్రాంతి నాడు కొత్త బియ్యంతో పిండివంటలు తయారుచేస్తారు. దీనివెనుక అర్థం, పరమార్థం రెండూ ఉన్నాయి. సంక్రాంతి నాటికి పొలాల నుంచి వచ్చిన ధాన్యంతో గాదెలతో పాటు రైతుల మనసులూ నిండుగా ఉంటాయి. నిజానికి కొత్త బియ్యంతో ఎవరూ అన్నం వండరు. ఎందుకంటే, కొత్త బియ్యం అజీర్తి చేస్తాయి. అందుకని వాటిని బెల్లంతో జోడించి పరమాన్నంగానో, అరిసెలుగానో చేసుకుంటారు. ఇలా చేయడం వల్ల అటు పిండివంటా చేసుకున్నట్టు అవుతుంది, ఇటు జీర్ణ సమస్యలూ తలెత్తవు. తమిళనాడులో అయితే, సంక్రాంతి నాడు ఇలా పొంగలి చేసుకోవడమే ముఖ్యమైన కృత్యంగా ఉంటుంది. అందుకే అక్కడ ఈ పండుగను 'పొంగల్' అంటారు. మరోవైపు- కొత్త బియ్యంతో వండిన పిండివంటలను నైవేద్యంగా అర్పించడం అంటే- పంట చేతికందినందుకు ఆ భగవంతునికి కృతజ్ఞత తెలపడం.

**నువ్వులు:**

సంక్రాంతికి తయారుచేసే పిండివంటల్లో నువ్వులను ధారాళంగా వాడతారు. అరిసెలకూ, సకినాలకూ నువ్వులు దట్టిస్తారు. బిహార్, గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో అయితే కేవలం నువ్వులతో పిండి పదార్థాలను తయారు చేసి పరస్పరం పంచుకుంటారు. సంక్రాంతికి నువ్వులను వాడటం వెనుక ఒక ఆరోగ్య రహస్యం ఉంది. నువ్వులు శక్తివంతమైన ఆహారం. అందుకే నువ్వుల నుంచి నూనె తీసిన తరువాత ఆ తెలగ పిండిని సైతం పారేయకుండా పశువులకు పెడతారు. నువ్వులలో ఉండే అధిక పోషకాలు ఒంటికి బాగా వేడి కలిగిస్తాయి. అందుకనే మన ఆహారంలో మిగతా రోజుల్లో నువ్వులను పెద్దగా వాడరు. కానీ, సంక్రాంతి సమయంలో సూర్యుని దిశ మారి ఉష్ణోగ్రతలు పెరుగుతాయి. ఆ సమయంలో నువ్వులను తినడం వల్ల, మారుతున్న వాతావరణానికి అనుగుణంగా శరీరం అలవాటు పడుతుంది. ఈ కారణంగానే సంక్రాంతి పర్వదినాల వేళలో నువ్వులు ఎక్కువగా వాడతారు.

**మినుములు:**

కనుమ నాడు తప్పక వండే పిండివంటల్లో గారెలు ఒకటి. 'కనుమ నాడు మినుములు తినాలి' అని సామెత. ఇది వట్టి సామెత మాత్రమే కాదు, ఆచారం, సంప్రదాయం కూడా. గతించిన పెద్దలకు మొదట గారెలను నివేదించాలి. ఈ సమయంలో గారెలను తినడం వెనుక ఆరోగ్య సూత్రం ఉంది. మినుములు ఒంట్లో ఉష్ణాన్ని కలిగిస్తాయి. చలికాలం తారస్థాయిలో ఉన్న సంక్రాంతి సమయంలో మినుములు తినడం వల్ల శరీరం చలిని తట్టుకోగలుగు తుంది. మినుములతో సున్నుండలు కూడా చేస్తారు. వీటిని కొత్త అల్లుళ్ల ప్రీత్యర్థం నెయ్యి దట్టించి తయారు చేస్తారు. ఇవి శరీరానికి బలిమిని, వీర్యపుష్టిని కలిగిస్తాయని ఆయుర్వేదం చెబుతోంది. మినుములను వివిధ ఆహార పదార్థాల రూపంలో ఈ కాలంలో తగినంతగా తీసుకోవడం ద్వారా.. రాబోయే మాఘ మాసంలో జరగబోయే శుభకార్యాలకు చక్కని దేహదారుఢ్యాలతో కళకళలాడుతూ ఉంటారని అంటారు.

www.telugupatrika.net



# బకాసురుడు

మహా భారతంలోని ఓ పాత్ర పేరు బకాసురుడు. పన్నెండేళ్ల అరణ్యవాసానికి బయల్దేరిన పాండవులు ఏకచక్రాపురం అనే అగ్రహారం చేరుకున్నారు. అక్కడ ఒక బ్రాహ్మణుని ఇంట్లో ఆశ్రయం పొందుతారు. పాండవులు అక్కడ ఉంటూ వైదిక వృత్తి చేసుకుంటూ గడిపేవారు. ఒకనాడు కుంతి, భీముడు మాత్రమే ఇంట్లో ఉన్నారు. మిగతా వారు భిక్షాటనకి వెళ్లారు. అంతలో తాముండే ఇంటి వారు గొల్లుమంటూ రోదిస్తున్నారు. తమకు ఆశ్రయమిచ్చిన ఆ మంచి మనుషులకు ఏ కష్టం వచ్చిందోనని కుంతీదేవి తల్లడిల్లుతుంది. వాళ్లకు వచ్చిన కష్టమేమిటో తెలుసుకుని వాళ్లను ఆదుకోవాలని భీముడికి చెబుతుంది. అలాగేనన్న భీముడు, వాళ్ల వద్దకు వెళ్లి విషయం ఏమిటో కనుక్కోవాలని కుంతికి చెబుతాడు. అప్పుడు ఆ ఇంటి వారు కుంతికి ఇలా చెబుతారు.

"యమునా నది ఒడ్డునున్న గట్టు మీద భకుడనే (బకాసురుడు) రాక్షసుడు ఉన్నాడు. వాడు ఊరి మీద పడి ప్రజలను పుల్లలు నమిలినట్టు నమిలేసేవాడు. దీంతో ఊరి పెద్దలంతా ఒక కట్టడి పెట్టుకున్నారు. రాక్షసుడు ఊరి మీదకు రాకూడదు. అక్కడే ఉండాలి. ప్రతి వారం ఒక ఇంటి వరుస ప్రకారం ఆ ఇంటి నుంచి ఒక మనిషి, రెండు దున్నపోతులకు కట్టిన బండి నిండా అన్నం పంపిస్తామని రాక్షసుడితో ఒప్పందం కుదుర్చుకున్నారు. అప్పుడా రాక్షసుడు బండెడు అన్నం, రెండు దున్నలు, మనిషిని ఆహారంగా తినేస్తాడు. ఆ క్రమంలో ఈ రోజు మా ఇంటి వంతు వచ్చింది. ఎవరు ఆహారంగా వెళ్లాలనేది మాలో మేం చర్చించుకుంటూ రోదిస్తున్నాం".

వాళ్లు అదే చివరి రోజు అన్నట్టు ఒకరినొకరు కౌగిలించుకుని విలపిస్తున్నారు. వాళ్లను చూసి గుండె కరిగిన కుంతీదేవి, 'మీరెవరూ కాదు. నా కొడుకైన భీముడికి ఈ రోజు వంతుగా పంపిస్తాను' అని వారికి మాట ఇచ్చింది.

తిరిగి వచ్చి భీముడికి విషయం చెబుతుంది.

తల్లి ఆనతి మీదట భీముడు రాక్షసుడి వద్దకు వెళ్లడానికి అంగీకరిస్తాడు. రెండు దున్నలతో కూడిన బండి నిండా అన్నం పెట్టుకుని, ఆ బండిని తోలుకుంటూ భీముడు రాక్షసుడు ఉండే యమునా నదీ తీరపు గట్టుకు చేరుకుంటాడు. అలా వెళ్తూ భీముడు బండిలోని అన్నం మొత్తం తినేస్తాడు.



ఖాళీ బండి రావడంతో బకాసురుడు ఆహారం తీసుకురాకుండా వచ్చావా? అయితే మొదట నిన్నే తినేస్తాను అంటూ భీముడి మీదకు ఉరుకుతాడు. ఇద్దరి మధ్య భీకర యుద్ధం జరుగుతుంది. చివరికి భీముడి చేతిలో బకాసురుడు మరణిస్తాడు.

**రాక్షసుడు మరణించాడనే ఆనందంతో ఏకచక్రాపురం వాసులు ఆనందోహాత్సాహాలతో దీపాలు వెలిగించి పండుగ చేసుకుంటారు. ఈ కథను దీపావళి నేపథ్య కథలలో ఒకటిగా**

## జీవన క్రాంతి.. సంక్రాంతి

**జనవరి 14, 15, 16 - 2022**
**సంక్రాంతి పర్వదినాలు**



### ముక్కనుమ

సంక్రాంతి పర్వదినాల వరుసలో మూడో పర్వం ముక్కనుమ. దీనినే కనుమ అనీ అంటారు. కనుమ పర్వం గురించి అథర్వణ వేదంలో 'అవదుత్సవం' పేరుతో కొంత వివరణ ఉంది. పంటలు పండి ధాన్యం ఇంటికి తెచ్చుకున్న పిమ్మట కర్షకులు చేసే విధాయ కృత్యమే అవదుత్సవం అని శ్రౌత సూత్రంలో రాశారు. అందుకు తగినట్టే కనుమ నాడు తెలుగునాట గో, పశుపూజ చేస్తారు. పశువులను, ఎడ్లబండ్లను ముస్తాబు చేసి మేళతాళాలతో ఊరేగిస్తారు. కొన్ని ప్రాంతాల్లో ఎద్దులను పరుగెత్తించడం, కోడెదూడలతో పందేలు వేసుకుంటారు. ఇంకా ఈనాడు కొన్ని ప్రాంతాల్లో అన్నానికి పసుపు, కుంకుమ కలిపి ఆకుల్లో పెట్టి బహిరంగ స్థలాల్లో ఉంచుతారు. కొత్తగా ప్రారంభమైన ఉత్తరాయణంలో గతించిన పెద్దల ప్రీత్యర్థం ఇలా చేస్తారు. ఈ పర్వం వివిధ రకాలుగా ప్రాచుర్యంలో ఉంది. గోదావరి జిల్లాలు, కోనసీమలో ఈనాడు ప్రభల తీర్థం పేరిట గొప్ప ఉత్సవం జరుగుతుంది. మకర సంక్రాంతి వెళ్లిన మర్నాడు కనుమనాడు గొల్లలు, రైతులు పశువుల పండుగ నిర్వహిస్తారు. కనుమకు సంబంధించి పలు నానుడిలు ప్రాచుర్యంలో ఉన్నాయి.

www.telugupatrika.net


సమస్యలు ఎదుర్కోగలిగిన వారే.... సాహసవంతులు.

# Home Decorators of America

*Decorate Your Home Like a Palace with Furniture You Have Never Seen Before!*





- One of a Kind Designer Furniture
- Custom Indian Furniture
- Chandeliers - Free Installation
- Custom Draperies
- Indian all Wool & Cashmere Silk Rugs

*12 Months Same as Cash!*

www.telugupatrika.net

- Free Delivery
- Anywhere in the U.S.
- No Installation Fees
- No Designer Fees - Free Quotes
- Room by Room Layouts









**Call Shyam Garg 478-361-5558 or Lynn Gunter 770-584-9094**

(Inside Global Mall) 5675 Jimmy Carter Blvd., Ste 102 & 103, Norcross, GA 30071
Show Room Hours: Open 7 Days - 12:00 pm to 8:00 pm • Tel: 770-209-8999 • Tollfree: 1800-567-5686
e-mail: shyamgarg@sonalimports.com • www.thesonalfurniture.com • www.sonalimports.com

# కోనసీమ తిరుపతి..
# వాడపల్లి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా ఆత్రేయపురం మండలంలో ఉంది వాడపల్లి గ్రామం. ఇది రాజమండ్రికి 25 కిలోమీటర్ల దూరంలోనూ, మండల కేంద్రమైన ఆత్రేయపురానికి ఐదు కిలోమీటర్ల దూరంలోని ఉంది. ఆత్రేయపురం పూతరేకులు ఎంత ప్రసిద్ధో వాడపల్లిలో తయారయ్యే పూతరేకులకూ అంతే పేరుంది. ఇక్కడ ప్రఖ్యాత వేంకటేశ్వర స్వామి ఆలయం ఉంది. ఇక్కడ వేంకటేశ్వరుడు శిలా రూపంలో కాకుండా ఒక చెక్క రూపంలో స్వయంభువుడిగా కొలువయ్యాడు. కానీ, ఈ చెక్క విగ్రహం చూడ్డానికి శిలా విగ్రహం మాదిరిగానే కనిపిస్తుంది. వాడపల్లి వేంకటేశ్వర క్షేత్రానికి 'కోనసీమ తిరుపతి' అని పేరు. స్వయంగా నారద మహర్షి ఇక్కడ వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించారని, ఆయనే స్వామికి వేంకటేశ్వరుడనే పేరు పెట్టారని ఆలయ స్థల చరిత్రను బట్టి తెలుస్తోంది.



శ్రీకృష్ణుడు తన అవతారాన్ని చాలించి వైకుంఠానికి చేరుకుంటాడు. దీంతో ద్వాపర యుగం అంతమమవుతుంది. కలియుగం ప్రారంభమవుతుంది. కలియుగంలో మనుషులు దైవచింతన, ధర్మం, నీతి, నైతికత వంటివి మరిచిపోయి విచక్షణారహితంగా ప్రవర్తిస్తుంటారు. దైవాన్ని మరిచిపోయి ధన సంపాదన వ్యామోహంలో పడతారు. దీంతో భూమిపై పాప భారం పెరిగిపోతుంది. దీంతో మహర్షులు కలత చెందుతారు. పరిస్థితిని ఎలా చక్కదిద్దాలా అని మదనపడతారు. చివరకు నారద మహర్షి ఆధ్వర్యంలో అందరూ కలిసి వైకుంఠానికి వెళ్తారు. భూలోకంలో జరుగుతున్న విషయాలను చెప్పి ప్రజలను ధర్మం వైపు మళ్లించాలని వేడుకుంటారు. త్వరలోనే కలియుగ అవతారమెత్తి జనులను దారిలో పెడతానని విష్ణువు వారికి అభయమిస్తాడు. తద్వారా ప్రజల్లో భక్తిభావం పెరుగుతుందని అంటాడు. కొన్నాళ్లకు గౌతమీ తీరంలో ఓ చందన పెట్ట కనిపిస్తుంది. కానీ, శుచిగా, నియమంగా ఉన్న వారికే అది తెరుచుకుంటుందని అశరీరవాణి వినిపిస్తుంది. గ్రామస్తులు శుచిగా మారి పెట్టె తెరుస్తారు. అందులో శంఖ, చక్ర, గద, లక్ష్మీ సమేతుడై విష్ణువు కనిపిస్తాడు. అంతలో నారదుడు అక్కడకు వచ్చి ప్రజలకు విష్ణు మహిమ గురించి చెబుతారు. ఆ స్వామి పేరు వేంకటేశుడని అంటాడు. (వేం అంటే పాపాలు, కట అంటే పోగొట్టేవాడు). అలా వాడపల్లిలో కొలువైన స్వామికి వేంకటేశ్వరుడనే పేరు స్థిరపడింది. పెనుబోతుల గజేంద్రుడనే గ్రామ పెద్ద ఇక్కడ ఆలయ నిర్మాణానికి పూనుకుంటాడు. ఈ మేరకు స్థానికంగా లభించిన శాసనాల్లో వివరాలున్నాయి.

**వాడపల్లి పూర్వ నామం నౌకాపురం. ఇక్కడి సముద్ర తీరంలో గతంలో ఎన్నో ఓడలు లంగరు వేసుకుని తీరాన ఉండేవట. అలా కాల క్రమంలో ఈ ఊరిపేరు ఓడపల్లిగానూ, వాడపల్లిగానూ మారింది.**

## జీవన క్రాంతి.. సంక్రాంతి

**జనవరి 14, 15, 16 - 2022**
**సంక్రాంతి పర్వదినాలు**

### సూర్యగమనం



సూర్య గమనం భూమధ్యరేఖకు ఉత్తరంగా ఆరు నెలలు, దక్షిణంగా ఆరు నెలలు అక్షాంశాలను బట్టి మారుతూ ఉంటుంది. కర్కాటక రేఖ మన దేశంలోని వింధ్య పర్వతాల మీదుగా వెళుతుంది. కర్కాటక సంక్రమణంతో దక్షిణాయన కాలం ప్రారంభమవుతుంది. ఈ కాలం పితృ దేవతలకు ప్రీతికరమైనది. సూర్యుడు భూమధ్యరేఖకు ఉత్తర అక్షాంశంలో సంచరించే ఆరు నెలలు ఉత్తరాయణం. ఇది దేవతలకు అత్యంత ఇష్టమైన కాలమని అంటారు. ఆధ్యాత్మికంగా, జ్యోతిషశాస్త్ర రీత్యా ఇది అద్భుతమైన రోజు. అందుకే స్వచ్ఛంద మరణాన్ని వరంగా పొందిన భీష్ముడు మహాభారత యుద్ధంలో క్షతగాత్రుడై ఉత్తరాయణ పుణ్యకాలం కోసం అంపశయ్యపై ఎదురు చూస్తూ మాఘ శుద్ధ అష్టమి నాడు తనువు చాలించాడు.

www.telugupatrika.net



మంచి మనిషి ఆలోచన ఎప్పుడూ వృథా కాదు...



# బంతి..చేమంతి..సంక్రాంతి



తెలుగు సాహిత్యంలో సంక్రాంతి గురించి వర్ణనలు చదవాలంటే.. **తుమ్మల సీతారామమూర్తి** గారి 'పరిగ పంట' చదవాల్సిందే. తనను 'తెలుగు లెంక' అని పిలిపించుకోవడమంటే ఇష్టమనే ఆయన అచ్చమైన తెలుగురైతుగా, తెలుగు కవిగా కవితా మాధుర్యాన్ని చవిచూపించారు.

ఇప్పుడంటే పండుగలు యాంత్రికంగా మారిపోయాయి కానీ, ఆనాడు పండుగలు ఎంతందంగా సాగేవో ఆయన రచనలు చదివే తెలుసుకోవాలి. పెళ్లిళ్లు, పేరంటాలు, నోములు – వ్రతాలు, పండుగలు అన్నీ వచ్చాయా, వెళ్లాయా అన్నట్టు యాంత్రికంగా సాగుతున్నాయి ఈ కాలంలో. నిజానికి మనసు ఆనంద వశమై మధురమైన ఊహలతో జీవ చైతన్యాన్ని పొందాలంటే తుమ్మల వారి సాహిత్యాన్ని ఆస్వాదించాల్సిందే. పచ్చని పల్లెసీమల్లో విహరించిన ఆయన తన కనుల నుంచి సంక్రాంతి లక్ష్మిని ఎలా దర్శించారంటే..

**కొసరి మారిన పచ్చని పసుపు బూతమొగాన**
**గుమ్మడి పూదుమారమ్మునద్ది**
**కదలివచ్చెను భాగ్యాల కడలిబోలె**
**మకర సంక్రాంతి లక్ష్మి హేమంతవీథి!**

పచ్చగా పసుపు రాసుకున్న ముఖానికి గుమ్మడిపూల పుప్పొడి లేపనంగా అద్దుకుని, మిరపపండు బొట్టు పెట్టుకుందట సంక్రాంతి లక్ష్మి. పొగమంచు వలె చీర కట్టుకుని బంతులు, చేమంతులు కలిపికట్టిన దండను సిగలో తురుముకుందట. అలాంటి మాల ధరించిన ఆమె కొప్పు ఎంత గొప్పదో మరి!.

పంట కల్లాలు జయజయధ్వానాలు చేస్తుండగా తెల్లమబ్బు గొడుగు నీడన బయల్దేరిన సంక్రాంతి లక్ష్మి సంపదలు తెచ్చింది. రైతులకు పంట ఇంటికి చేరేది సంక్రాంతికే కదా!.

ఈ సంక్రాంతి సంబరాలు ఇంటింటా ఎలా ఉంటాయో తుమ్మల సీతారామమూర్తి (తెలుగు లెంక) ఇందులో అందంగా వర్ణిస్తారు. అసలే చలికాలం. ఆపై మకర సంక్రాంతి. మకర ధ్వజుని లీలా విలాసం చదవండి మరి..

**నెలదప్పినట్టి కోడలి చేత నొకయత్త**
**భోగిపొంగలి పూజ పూర్తి చేసి**
**పుట్టినింటికి వచ్చినట్టి కూతురు గులాబి**
**చొక్కిళ్లనొకతల్లి చెనకి పుణికె**
**మారు వడ్డించెడి మరదలి కెంగేలు**
**పిసికి వల్దనెనొక్క పెంకి బావ**
**వంగి ముగ్గులదిద్దు వధువుపై నీర్చల్లె**
**గదివీడి చనునొక్క గడుసు మగడు**
**అపుడె వచ్చిన ప్రియుని సోయగము గనుచు**
**దలుపుచాటున నొక్కపైదలి చమర్చె**
**మధురమధురానురాగ సామ్రాజ్య పీఠి**
**జగముకొలువుండె మకరధ్వజంబునెత్తి**

వంశాభివృద్ధి జరగాలని నెలతప్పిన కోడలి చేత భోగి పొంగలి వండించి, పూజ చేయించిందట ఓ అత్త.

పెరట్లో సూర్యుడికి ఎదురుగా పిడకల దాలి పేర్చి, కొత్తకుండలో పెసరపప్పు, బియ్యం, కొత్త బెల్లం వేసి పొంగలి వండించి నైవేద్యం పెడతారు. గరిటెకు బదులు చెరకు కాడతో పొంగలి కలియబెడతారు.

తొలి పండుగకని పుట్టినింటికి వచ్చిన కూతురిని 'ఏమైనా విశేషమా?' అని అడిగి, సిగ్గుతో ఆమె బుగ్గలు గులాబీలు పూయగా చెక్కిలి నిమిరిందట ఓ తల్లి.

బావా మరదళ్లనగానే ఒకరినొకరు అల్లరి చేసి ఏడిపించే హక్కు, అధికారం ఉంటుంది. అందుకే చెయ్యి నొక్కి మరీ మారు వద్దని చెప్పాడట ఓ కొంటె బావ.

ఉదయాన్నే ముగ్గులు పెడుతూ కూర్చున్న కొత్త పెళ్లాం మీద చల్లని నీళ్లు చల్లాడట ఓ గడుసు మగడు.

పండుగ సమయానికి వచ్చిన వరుడిని తలుపు చాటు నుంచి చూసి పరవశించిందట ఓ కొత్త పెండ్లికూతురు.

ఎంత మధురిమ నిండిన వాతావరణమది? ఆ జీవన మాధుర్యాన్ని మనం ఎంత కోల్పోతున్నామో కదా!.

**కొసరి నూటిన పచ్చి పసుపు బూత మొగాన**
**గుమ్మడి పూదుమారమ్మునద్ది**
**రండ రేగడ నారబండి కన్నుండువై**
**పొలుచు మిర్యపుబండు బొట్టువెట్టి**
**వలిపమ్మునకు నొక్క వాసి హెచ్చైనటి**
**నునుమంచు దెర చీరనూలు కొల్పి**
**బంతిపువ్వులను జేమంత నెయ్యము గూర్చి**
**కబరీభరమ్ము చక్కన గుదిర్చి**
**పంటకళ్లాలు మునుబరాబరులు సేయ**
**గూడుకట్టిన తెలిమబ్బు గొడుగునీడ**

అప్పుడప్పుడే అలుముకుంటున్న నారింజ వెలుగులు చెంపల మీద కెంపులుగా మారుతుంటే, ముఖం మీదికి జారుతున్న ముంగురులను అలవోకగా మోచేత్తో వెనక్కి తోసుకుంటూ, నడుంచుట్టూ గట్టిగా తిప్పి పరికిణీలోకి దోపిన ఓణీకొంగును సవరించుకుంటూ, తన సృజనాత్మకతనూ నైపుణ్యాన్ని చేతివేళ్ల కొసల నుంచి, ముగ్గు రూపంలో జారవిడుస్తూ సంక్రాంతి 'నెలపట్టి' ఇంటి ముంగిట రంగవల్లులను తీర్చిదిద్దే తెలుగింటి ఆడపడచులు ధనుర్మాసానికే శోభను తీసుకువస్తారు. సంక్రాంతి శోభ సస్యరమణి శోభ! ఈ నిసర్గ సౌందర్యాన్ని హృద్యంగా వర్ణించారు తుమ్మల సీతారామమూర్తి.



www.telugupatrika.net

CardioVascular Group



## Your Heart is Our Specialty

Cardiovascular Group is dedicated to keeping you healthy and conquering heart disease. Our experienced team of doctors will walk you through every step of learning about heart care and treating heart problems and conditions.

**NINE CONVENIENT LOCATIONS**

Lawrenceville | Snellville | Duluth | Johns Creek | Buford
Suwanee | Gainesville | Dacula | Loganville

**WE WOULD LOVE TO HEAR FROM YOU**

Our business hours are Monday - Friday, 9:00 am - 5:00 pm.

**(770) 962–0399** or visit us online at **www.cvgcares.com**



**Sreeni R. Gangasani, M.D.**

Dr. Gangasani specializes in clinical cardiology, cardiac catheterization, pacemaker implantation, echocardiography and heart failure.

Dr. Gangasani cares for patients at our Suwanee, Lawrenceville, Buford, Duluth and Hamilton Mill offices.



**Salil J. Patel, M.D.**

Dr. Patel specializes in preventive cardiology and management of advanced cardiac disease.

Dr. Patel cares for patients at our Lawrenceville and Johns Creek offices.

www.telugupatrika.net




www.telugupatrika.net

amsglobalmall.com

5675 Jimmy Carter Blvd. • Norcross GA 30071 • Phone. 770 416 1111

Global MALL

# The funeral home of choice for Hindu Services



**At Wages & Sons, we understand that the individual soul has no beginning and no end and may pass into another incarnation after death.**

We adhere to the traditional Hindu funeral – a cremation followed by the ashes being returned to a sacred river or another holy place. The cremation process releases the soul from the body, allowing it to move on to another incarnation.

Providing superior care and unparalled attention to detail, Wages & Sons will help you arrange a beautiful, natural and pure service – all while treating your loved one with dignity and honor every step of the way.

## Our Services

Funeral Services
Cremation Services
Keepsake Jewelry
On-Site Cremation Services
Immediate Services



Wages & Sons

FUNERAL HOMES & CREMATORIES

Lawrenceville
(678) 500-8007

Honoring Life. *No Regrets.*

WagesAndSons.com

Stone Mountain
(678) 500-8717

Find us on Facebook  Facebook.com/WagesAndSons

©Wages & Sons


www.telugupatrika.net




www.telugupatrika.net

# DESI BROTHERS
## FARMERS MARKET

PHONE : (470) 740-2555
FAX : (470) 246-5720
EVERYDAY : 10AM-09PM

## Vipul's Kitchen

PHONE : (470) 740-2555
TUE-SUN : 11AM-08PM

2255 PLEASANT HILL RD #450, DULUTH, GA 30096 | 470-740-2555

DESI BROTHERS FARMER MARKET | Memphis - Austin - Sugarland - Duluth | Open Everyday 10-09

www.telugupatrika.net




